TELUGU

Volume Six

# THE Voice of Truth

# సత్యవాణి

# INTERNATIONAL


శ్రేష్ఠమైన వాగ్దానములు
పేజీ-14

మానవుని ఆకలి
పేజీ-16

విశ్వాస మూలికలు
పేజీ-25

ఒడలో యుంటేనే గాని...
పేజీ - 36

పరలోక రాజ్యపౌరులు
పేజీ-39

అన్నింటికంటే భయపడవలసిన ఘడియ
పేజీ - 50

ఆత్మీయముగా పెరుగుట
పేజీ - 90





వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ. ఆం.ప్ర. 533 001

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD . . .

When God gave Christains the privilege as well as the responsibility of sharing His Gospel with the rest of the world, He knew that He would also be providing His children with the tool through which they could learn much concerning His own nature and feelings.

When our hearts reach out in deep love for a person who is lost - a person we are trying to teach - we glow with a small part of the joy and happiness of God when he/she is obedient; or if the response is nagative, we feel the hurt Jesus felt when the rich young ruler turned away (Mark 10:21).

We learn how it feels to long in agony for the welfare of someone who has done nothing to merit our concern; we experience deep grief when that person follows wrong thinking and won't be guided by God's council. And we, ourselves, grow with every joy and pain...

The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation. U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

*Telugu Edition*

***Managing Editor : Joshua Gootam***

**P.O. Box-80, Kakinada.**

**A.P. - 533 001, India.**

Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.

## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editors :*** Betty Burton Choate
Barbara A. Oliver
***Art Consultant :*** Steven B. Choate
***Computer Consultant :*** Bradley S. Choate
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Don Hinds

## WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson

THE CHURCHES OF CHRIST SALUTE YOU. (ROMANS 16:16)

# విషయ సూచిక

**దేవుడు**


దేవుని నేనెందుకు నమ్ముదును? ................ 6
దేవుడు నిద్రపోవునా? ................ 8
విశ్వం యొక్క క్రమం ................ 9
దేవుడు పాపిని ఎట్లు ఆకర్షించును? ................ 21
సువార్తతో వెళ్ళు ................ 24
దేవుని కనుగొనాలి ................ 56


**ఋజువులు**


సువార్త ................ 10
దాని నుండి తొలగకూడదు ................ 11
క్రొత్త నిబంధన లేఖకులు ................ 12
శ్రేష్టమైన వాగ్దానములు ................ 14
మానవుని ఆకలి ................ 16
వీరు ఓడలో యుంటేనే గాని ................ 36
క్రీస్తు యొక్క రెండవ రాకడ ................ 48


**దేవుని వాక్యము**


పరలోక రాజ్య పౌరులు ................ 39
భోజనము చేయునపుడెల్లా ................ 43
ఎవరు గమనించుచున్నారు? ................ 45
దేవుని వాక్యం ................ 76
సమతుల్య ఆహారం ................ 84


**క్రైస్తవ జీవితం**


నీవు క్రైస్తవునిగా ఎందుకు వుండాలి? ................ 17
పరలోకాశీర్వాదము ................ 19
ఒక కుటుంబ నిశ్చయత ................ 23
జీవించుట కవసరమైన సిద్ధాంతం ................ 77

ప్రభువు నామమును బట్టి ప్రార్థన ................ 81
దేవునికి విధేయత చూపుట ................ 88
ఆత్మీయముగా పెరుగుట ................ 90

**క్రియలో క్రైస్తవ్యము**

అపొస్తలులు ఎందుకు కనిపెట్టిరి? ................ 28
పవిత్రమైన చేతులెత్తి ప్రార్థించుట ................ 41
అన్నింటికంటే భయపడవలసిన ఘడియ ................ 50
క్రీస్తు సువార్త ................ 79
మారు మనస్సు యొక్క ప్రాముఖ్యత ................ 102

**ప్రసంగ మాలిక**


విశ్వాస మూలికలు ................ 25
అది నీ యిష్టం ................ 34

**సంఘము**

స్థానిక సంఘమునకై దేవుని నమూనా ................ 30
క్రొత్త నిబంధన సంఘ ఆరాధన ................ 32
నిజ సంఘము ఏది? ................ 33
సంఘము ఘనత ఎట్లు పొందును? ................ 92
ఆదిమ సంఘ పెరుగుదల ................ 95
రక్షింపబడుటకు సంఘము అవసరమా? ................ 98

## *Poems & Features*

Thank You, Father ........................ 5
God's Abundance ........................ 18
Will Our Children Go to Heaven? ........................ 27
Who made Satan? ........................ 35
Children of the King ........................ 78
You Can Believe it ........................ 94



# DON'T EVER SURRENDER

J.C.CHOATE

EDITOR -IN- CHIEF

The world is full of wickedness (1 John 5:19). Darkness is everywhere. All have sinned and come short of the glory of God. Man is therefore lost and without hope. Satan is the prince of this world,and controls the masses.

All of the corruption and evil in the heart of man originated with Satan - the devil, the evil one - who is described as a liar and a deceiver (John 8:44). With the majority giving themselves to various sins and wickedness, and reaping the consequences of the same, is it any wonder that there is so much war, crime, hurt, and sorrow in the world?

Even in America, the place which once was called 'a Christian nation', the evils of sin reign supreme. Half of the marriages end in divorce. One-third of the babies conceived die by choice. One fourth of all births are illegitimate. Violence and abuse have become common factors in these broken homes. Through the disintegration of the home and of family values, the very fabric of the nation is rotted and will surely disintegrate unless change comes quickely.

But America is not the only nation with critical problems. Throughout the world, sin reigns within man, in social life, in the family, in religion, in politics, and in business affairs. Man is power-hungry. Bribery and corruption are accepted as necessary. Wars erupt within nations and among nations, resulting in oppression of the weak by the strong. This often brings starvation, death, destruction, and the yearning for peace that is seldom found.

Even the religious world is corrupt. There are many false religions, with

numerous false teachers (Matthew 24:24). Most obey the doctrines and commandments of men, and their worship of God is in vain. The vast majority are on the broad way that leads to eternal destruction.

With all that is wrong in this world, it would be easy to become disillusioned, confused, and ready to surrender to Satan and his massive army. There might be the feeling, "What's the use? The forces against us are too great. Eventually, finally, after all the struggle, we will lose."

*But there is still hope.*


The God of heaven is greater than the god of this world. Although humanity was lost and undeserving, the eternal Creator had mercy and sent His Son into this world to die on the corss in the place of sinful man, in order that the obedient might be saved. Through Christ we can know the forgiveness of our sins, and He will add us to His family, which is also described as an army that fights a spiritual warfare with the prince of darkness and all of his forces.

Although the Christian life is depicted by some as being a difficult life, it offers far more than Satan offers. We may be in the minority but we have the Lord's promise that He will always be with us (Matthew 28:20). We have a Father to call upon for help. We have our brethren, fellow soldiers, to join with us in our opposition to the world. We have the Word of God to guide us, and all spiritual blessings in Christ to sustain us. Above all, we have the hope of eternal life in that new world where we shall ever be with the Lord.

My plea, then, to all of us would be that we never give up, that we never quit, or become unfaithful, or surrender to the Wicked One. We must remember: We have the Lord's promise that in the end we will be victorious. No matter how much suffering or pain we experience in this life, and regardless of the challenges we must face and the battles we must fight, still, the Christian is assured of victory. We must never forget that.

Therefore, we must keep ourselves pure, remain godly, continue to stand for God and the truth, preach His gospel to the world, worship Him faithfully, and serve Him always. He will bless us and help us, even in the day-to-day challenges of this physical life, and in the world to come He has promised an eternal home with Him. (Revelation 2:10). The apostle Paul said, "For I reckon that the sufferings of this present time are not worthy to be compared with the glory which shall be revealed to us" (Romans 8:18).

With that, we say in the name of Christ: Amen and amen.



# I'M GLAD THAT JESUS WAS TEMPTED

*Byron Nichols*
*Managing Editor*

Have you ever felt glad that Jesus was tempted to sin while He lived here on the earth? I am very glad that He experienced temptation as a human being. Please do not misunderstand. I am not at all saying that Jesus sinned. I remember that the Hebrews writer stated that Jesus did not sin (Hebrews 4:15), and that Peter said that Jesus " did no sin, neither was guile found in his mouth" (1 Peter 2:22). I understand that temptation is not sin - it is what causes a person to want to sin.

Matthew, Mark, and Luke all recorded the fact that Jesus, after His baptism by John, was subjected to three temptations by Satan. We perhaps have the idea at times that this series of trials constituted all of the temptations that Jesus was ever subjected to. However, Luke says that after these three temptations the devil "departed from Him for a season" (Luke 4:13). Satan left Him, but only for a while. That was not the end of all of the temptations of Jesus. Hebrews 4:15 tells us that our Lord was "in all points tempted like as we are..." Hebrews 2:18 states, "For in that He Himself has suffered, being tempted, He is able to aid those who are tempted." These verses declare to us that Jesus Christ, though being the very Son of God, endured temptations just like we do today.

The Bible is telling us that sin was at times attractive and appealing even to jesus! If this were not true, then there would have been not temptation involved, would there? To realize and acknowledge that Jesus also found it difficult to not engage in sin ought not to cause our faith in Him to waver, not at all. Rather, it ought to increase out faith in Him! We have a Savior who was sinless in spite of sin's enticement and allurement. He was not without sin because He could not be tempted - He was without sin because He overcame the desire to partcipate in sin! He wanted to please His Father much more than He wanted to please Himself. That was the key.

Whoever says that it is easy to live as a Christian must be living in a different world from the one in which I am living. Just as Satan was actively trying to get Jesus to give in to temptation, so is he constantly attempting to mislead us into thinking that we don't really need to try to please God all of the time. Surely we can all identify with the concern expressed by the spiritually-minded Paul in Romans 7:18 and 19. There the apostle says, "For I know that in me (that is, in my flesh) nothing good dwells for to will is present with me, but how to perform what is good I do not find. For the good that I will to do, I do not do, but the evil I will not to do, that I practice." Although Paul certainly struggled with temptation and sin, he was reassured by the knowledge that even though God does allow us to be tempted, He never allows us to be tempted beyond our ability to overcome the temptation (1 Corinthians 10:13).

When Jesus was tempted, His knowledge of God's Word was a great help. He relied upon the Scriptures for strength in times of weakness. We are reminded of the notable words of David in Psalm 119:11, "Thy word have I hid in mine heart, that I might not sin against thee." Jesus had hidden God's Word in His heart; then when Satan attacked Him, Jesus had the weapons of the Scriptures with which to battle the enemy. He not only knew what the Word said, He had complete trust in that Word. Jesus was also a Man of prayer. We should gain confidence in prayer from the words of Hebrews 4:16, "Let us therefore come boldly to the throne of grace,

that we may obtain mercy and find grace to help in time of need."

Yes, I'm glad that Jesus was not immune to the appeal of sin. The Bibel tells us in Hebrews 7:25 that Jesus ever lives to make intercession for those who draw near unto God through Him. What a tremendous blessing this is! Just think, as we pray to God through Christ, that same Christ who knows just that it is to be tempted is pleading to the Father in our behalf, remembering that Satan has the ability to make sin very attractive to man. How could we ask for more?

But wait - There is more. Such verses as 2 Timothy 4:1 and 8, Matthew 16:27, Acts 10:42, 2 Corinthians 5:10, and Matthew 25:31-34 reveal that this same Jesus who was tempted and who now intercedes for us is going to be the judge who will hear our case and declare our eternal destiny. As our judge, Jesus will offer to us the consolation that He has been in our shoes, He has experienced human life with its problems and trials. Because He will be my judge, I am very glad that Jesus was tempted.

## Thank you, Father

**For these inadequacies**
**In me**
**That give You room to work.**


**When things come easy**
**And I can meet the challenge,**
**I feel secure within myself.**

**Inadequacies are**
**Your answers to my prayers,**
**"Make me humble...**
**Help me to grow...**
**Show me what to do**
**and how to do it..."**

**Inadequacies are**
**Your working space.**

**You have blessed me**
**With so many.**
**I feel very special**
**to You...**

**- Betty Burton Choate**



# దేవుని నేనెందుకు నమ్ముదును?

## Why I Believe in God?)

Roy Palmer

వాస్తవానికి అనేకులు దేవునియందు నమ్ముదురు. వారు బ్రదికి యుండుట ఎంత వాస్తవమో దేవుడున్నాడనుట కూడ వారికి అంత వాస్తవం. "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని బైబిలు చెప్పుచున్నది – (కీర్తన 53:1). అయితే దేవుని యందు నమ్ముటకు బలమైన కారణాలున్నాయా? దేవుడు లేడనుకొనుటకు కూడ వాస్తవములు లేవా?

మొదటిగా, దేవుని గూర్చి మాట్లాడుకొనునప్పుడు మన అభిప్రాయేమిటి? "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని బైబిలు చెప్పుచున్నది (ఆది. కా. 1:1). అందువలన దేవుడు మన సృష్టికర్త. "యుగయుగములు నీవే దేవుడవు" అని కీర్తనాకారుడు వ్రాసాడు (కీర్తన 90:2). ఆయన నీతి యుగయుగములు నిలుచును. ఆయన మన తీర్పరి, మనకు ధర్మశాస్త్రము నిచ్చినవాడు కూడా. "యెహోవా అనంత జ్ఞాని యగు దేవుడు. ఆయనే క్రియలను పరీక్షించువాడు" (1 సమూ 2:3)

"యెహోవా మనకున్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మన రాజు. ఆయన మనలను రక్షించును" (యెషయా 33:22). "దేవుడు ఆత్మయై యున్నాడు" (యోహాను 4:24). "దేవుడు వెలుగై యున్నాడు" (1 యోహాను 1:5). "దేవుడు ప్రేమయైయున్నాడు" (1యోహాను 4:16).

అయితే సర్వశక్తియు, సృష్టికర్తయు, నీతిమంతుడును, నిత్యము వుండు దేవుని యందు నమ్ముటకు గల కారణములేమిటి? ఈ విశ్వము, భూమి, మానవుని ఉనికి మొదలగునవియే వాటి సృష్టికర్తను తెలియ జేయుచున్నవి. గనుక ఆద్యంతములు లేని ఎవరో ఒకరు ఎల్లవేళలా యున్నారు. ఏలయనగా ఏదీలేని ఒకానొక కాలమున్నది. అటు తరువాతనే సృష్టి అంతయు కలిగింది. ఏమీ లేకుండా యేదీ రాదు. అట్లనుట సమంజసం. అందువలన కారణ సంభూతుని ఉనికి అత్యవసరం. ఆయనే దేవుడు.

రెండో కారణం యేమంటే, ఈ విశ్వంలోను, ఈ లోకంలోనుయున్న క్రమ పద్ధతియే. క్రమ పద్ధతి యొక్క ఉనికిని ఎవరు కాదనలేరు. ఈ విశ్వంలో సూర్యుడు, చంద్రుడు, భూమి నక్షత్రములు, కోటానుకోట్ల అట్టి గ్రహములు, వాటి క్రమ ప్రకారమైన చలనం ఆశ్చర్యం. సమయ ప్రకారమైన వాటి

చలనంతో ఏ గడియారము సరిపోదు. ఒక గడియారములో వివిధ భాగములన్నియు వాటంతట అవే కలిగి అవి ఖచ్చితంగా సమయాన్ని సూచించే యంత్రము వలె ఏర్పడెననుట ఎంత అసమంజసమో అట్లే ఈ విశ్వము, దానిలోని సంగతులన్నీ సృష్టికర్త లేకుండా కలిగెననుట కూడా.

మానవుని నైతిక జ్ఞానమే దేవుని యందు విశ్వాసముంచుటకు మరొక కారణం. తప్పుఒప్పుల పరిజ్ఞానం పశువులకు లేదు. మానసిక వికాసం సంస్కృతుల ప్రభావం ఇందులో యున్నను. అది సార్వజనికం.

ఈ బ్రహ్మాండమైన భౌతిక ప్రపంచాన్ని కలిగించ గల శక్తి, లేక వ్యక్తి ఎవరో ఒకరు ఉండి యుండాలి. పరిజ్ఞానం వున్నది గనుక దాన్ని యిచ్చిన సర్వజ్ఞాని ఒకరు ఉండి యుండాలి. క్రమము, పద్ధతి, జ్ఞానము, అంతరాత్మ మొదలగునవి వున్నాయి గనుక వాటిని కలుగజేసిన వారెవరోయున్నారు. ఆయనే దేవుడు. ఇందు విషయమై బైబిలు యిచ్చు జవాబు ఖచ్చితం!

– రోయ్ పామర్.



# దేవుడు నిద్రపోవునా?

## (Does God Sleep?)


*Shan Jackson*

బైబిలులో అలంకార రీతిగ చెప్పబడిన అనేక సంగతులున్నాయి. కొన్ని సంగతులు నొక్కి చెప్పడానికి, కొన్నింటితో పోల్చడానికి, కొన్ని సంబంధాలు తెలియజేయడానికి అలంకార భాష వాడబడింది. యేసు ప్రభువు ఇట్టి భాషను శక్తి వంతముగా వినియోగించారు. ప్రకటన గ్రంథంలో చదువరికి ఇట్టి భాష ఒక సవాలుగా యుంటాది. పాత నిబంధనలో ప్రవక్తలు, కీర్తనాకారుడు ఈ అలంకార భాషను విరివిగా ఉపయోగించారు.

దేవుడు నిద్రపోవునా? అను ప్రశ్న కూడ ఈ కోవకు చెందినదే. "నిద్రపోడు" అని ఖచ్చితంగా మనం జవాబీయవచ్చును. గాని కీర్తనకారుని వర్ణనను గమనించుము: "మేలు కొనినవాడు తాను కన్న కల మరచిపోవునట్లు ప్రభువా, నీవు మేలుకొని వారి బ్రతుకు తృణీకరింతువు" (కీర్తన 73:20). మనం నిద్ర మేలుకొని ఆయా పనులకు వెంటనే ఎట్లు ఉపకరిస్తామో అట్లే దేవుడు తమ దుష్టత్వాన్ని బట్టి అభివృద్ధి జెందిన వారిని శిక్షించుట కుపకరిస్తాడని కీర్తనకారుని భావం. దేవుని దీర్ఘశాంతం అంతమొందేనరికి భక్తి హీనులు నిశ్చయముగా కాలుజారు చోటుననే యుందురు (కీర్త 73:18). క్షణ మాత్రములోనే వీరు పాడైపోవుదురు. కడముట్ట నశించుదురు (19వ).

ఇట్టి భక్తిహీనులు నిజానికి దేవుని దీర్ఘ శాంతమును బట్టియే జీవించగల్గుదురు. వారి విషయంలో దేవుడు నిద్రించు చున్నట్లగు పడును. అయితే నిద్రించుచున్నవాడు మేల్కొన గానే కల ఎట్లు కరిగిపోవునో, అట్లే దుష్టుల దుష్టత్వముపై దేవుని తీర్పు వచ్చును. దేవుడు న్యాయము తీర్చుటకు మేల్కొనినప్పుడు ఆయనను అపహసించువారు అపహసించ బడుదురు. అరుణోదయం కలుగగానే, భక్తిహీనులు కలవలె కరగిపోవుదురు. రాత్రి స్వప్నము దాటి పోవునట్లు వారు తరిమివేయ బడుదురు. వారిని చూచిన కన్ను ఇకను వారిని చూడదు (యోబు 20:8-9)

– షాన్ జేక్సన్



# విశ్వం యొక్క క్రమం

## (The Orderliness of the universe)

- G.F. Raines

ఆశ్చర్యకరంగాయున్న విశ్వంలోయున్న క్రమం మనకు గొప్ప ఆసక్తిని కలిగిస్తాది. "ఈ విశ్వం ఒక గొప్ప యంత్రంకంటే గొప్ప మేధావికి దగ్గరగా యున్నదని" సర్ జేమ్స్ జీన్ అనునాయన చెప్పాడు.

భూమి చుట్టు చంద్రుని యొక్క చలనాన్ని బట్టి ఉద్భవించే కెరటాల సమయం ఎంత ఖచ్చితమంటే, సముద్రతీరాన్ని జీవించే ప్రజల దైనందిన జీవితాన్ని అవి చలింప జేస్తాయి.

సూర్యునికి భూమికి మధ్యనున్న దూరాన్ని బట్టి యున్న ఉష్ణోగ్రత ఎంత ఖచ్చితం అంటే, అదే భూమిపై జీవనాధార మయ్యింది. ఆ ఉష్ణోగ్రత 80 డిగ్రీలు తక్కువైనా, ఎక్కువైనా ఈ భూమిపై సకల జీవరాశులు తుడుచుకు పోతాయి.

ఆయా జంతు జాలము యొక్క వర్ణం, శరీరాకృతి ఈ విశ్వం యొక్క ఆశ్చర్యక్రమాన్ని సూచిస్తున్నాయి. కొన్ని జలచరములు సముద్రపు వర్ణం కలిగి శత్రువులకు కనబడకుండా నీటిలోనే చలిస్తాయి.

అడవి బాతులు గాలిలో ఎగురునప్పుడు త్రిభుజాకారంలో ఎగురుతాయి. వాటి నాయకుడు ఆ త్రికోణాకారంలో ముందుంటాడు. మిగతా పక్షులు వానిననుసరిస్తాయి.

మనం ఆయా వృక్షములను, పుష్పములను గమనిస్తే, మానవ జ్ఞానమున కతీతమైన సర్వజ్ఞానిని గుర్తు చేసుకొంటూ, "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని చెబుతాం (కీర్తన 14:1). యేసు ఇట్లు చెప్పారు; "ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు; మీరు వాటి కంటే బహుశ్రేష్టులు కారా?... అడవిపువ్వులు ఏలాగు ఎదుగు చున్నవో ఆలోచించండి. అవి కష్టపడవు, ఒడకవు, అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదాని వలెనైనను అలంకరింపబడ లేదు" (మత్తయి 6:26-29).

ఈ విశ్వంలోయున్న ఆశ్చర్యమైన క్రమమంతా ఒక సర్వజ్ఞునిచే నడిపింప బడుచున్నదని గ్రాహనామగుచున్నది. అది ఆశ్చర్యరీతిగా దేవుని మహిమను ఆయన చేతి పనిని ప్రచార పరచుచున్నది. ఆయనయందే మనము బ్రతుకుచున్నాము, చలించు చున్నాము, ఉనికిని కలిగియున్నాము.

– జి. యఫ్. రెయిన్స్

# సువార్త

## (The Gospel)

*- Dalton Key*

సువార్త దైవావేశము వలన కలిగినది. జీవనాధారమైన శుభవార్త మానవుని యోచన వలన గాక యేసుక్రీస్తు బయలు పరచుట వలన కలిగినది (గలతీ 1:11,12). దీన్ని గూర్చి పౌలు తిమోతికి ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని చెప్పాడు (2 తిమో 3:16). 1 కొరింథీ 2:13 ప్రకారము, సువార్తలోని ప్రతిమాట ఆత్మయొక్క మాటయై యున్నది.

సువార్త దేవుని శక్తియై యున్నది. మానవులు అణువులో కనుగొనిన శక్తి కాదది, లేదా ఆధునిక మానవుడు కనుగొనిన ఎలక్ట్రానిక్ శక్తి కూడ కాదది. సువార్త దేవుని యొక్క శక్తియైయున్నది. అంధకారములో యున్న వానిని వెలుగులోనికి నడిపించే శక్తి సువార్తలో యున్నది (రోమా 1:16).

సువార్త వలన దేవుని కుమారులు జనింపజేయబడుదురు. విత్తు వాని ఉపమానము యొక్క భావాన్ని చెబుతు విత్తువాడు దేవుని వాక్యాన్ని విత్తునని, విత్తనము దేవుని వాక్యమని వివరించారు (మార్కు 4:14; లూకా 8:11). పౌలు కొరింథీయులకు వ్రాస్తూ, "క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని"యని చెప్పాడు (1 కొరింథీ 4:15).

సువార్త నిత్యసువార్తయై యున్నది. "ఆకాశమును, భూమియు గతించును గాని నా మాటలు ఏమాత్రము గతింపవు" అని క్రీస్తు చెప్పారు (మత్తయి 24:35). శతాబ్ధముల తరబడి క్రీస్తు యొక్క సువార్తను కోట్లాది ప్రజలు అంగీకరించుచునే యున్నారు.

తన దాసుడైన పేతురు ద్వారా దేవుడిట్లనుచున్నారు. "సర్వశరీరులు గడ్డిని పోలిన వారు, వారి అందమంతయు గడ్డిపువ్వు వలె యున్నది; గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (1 పేతురు 1:25)

**- డాల్టన్ కీ**



# దాని నుండి తొలగకూడదు

## ("Turn not from it")

*- Andrew S. Banjarnar*

దేవుని యొక్క వాక్యము సర్వసత్యము. మన జీవిత మార్గానికి దోషరహితమైన మార్గదర్శి అదొక్కటే. ఈ లోకంలో జీవిత విధానాన్ని మనకు నేర్పుటకే గాక పరలోక మార్గమును చూపుటకును దేవుడు తన గ్రంథాన్ని మనకు యిచ్చారు. ఆయన వాగ్దానం చేసిన పరలోకానికి, నిత్య జీవితానికి మనలను చేర్చేది ఆయన వాక్యమే.

మోషే తరువాత దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయుల నాయకత్వాన్ని స్వీకరించిన యెహోషువాకు, దేవుడు తన శాసనములను నెరవేర్చు బాధ్యతను అతనికి ఇట్లు గుర్తు చేసారు. "నీవు నిబ్బరము కలిగి, జాగ్రత్త పడి బహుధైర్యముగా నుండి నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దాని నుండి కుడికి గాని యెడమకు గాని తొలగకూడదు. ఈ ధర్మ శాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పి పోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్త పడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు" (యెహోషువ 1:7,8).

వాగ్దాన దేశమునకు ఇశ్రాయేలీయులను నడిపించుటలో యెహోషువ కృత కృత్యుడయ్యేను. అతని విజయ రహస్యం? దేవుని గ్రంథాన్ని అతడు పాటించాడు! దానినుండి కుడికి గాని యెడమకు గాని అతడు తొలగిపోలేదు. శ్రమ కాలమందు ఇశ్రాయేలీయులు సజీవుడైన దేవుని నుండి తొలగిపోగా, యెహోషువ యెహోవా దేవుని యందు విశ్వాసాన్ని, తన యొక్కయు, తన కుటుంబము యొక్కయు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించాడు; "మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటి వారును యెహోవాను సేవించెదము" అని అతడు చెప్పాడు (యెహోషు 24:15).

మనం బైబిలు చేయు సత్య బోధనుండి తొలగక యుంటే, బలమైన క్రైస్తవులుగా యుంటాము. హెబ్రీ పత్రిక లేఖకుడిట్లను చున్నాడు. "జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయము మీలో ఎవని యందైనను ఒక వేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి... నేడు అనబడు సమయముండగానే ప్రతి దినము ఒకని కొకడు బుద్ధి చెప్పుకొనుడి" (హెబ్రీ 3: 13-15).

సహోదరులారా, ఈ హెచ్చరికను గమనించుదాం. సత్యము నుండి తొలగిపోక దేవుని మార్గమందే చలించుదాం.

- ఏండ్రూ బంజార్నర్

# క్రొత్త నిబంధన లేఖకులు
## (New Testament Writers)
*- Don Hatch*

క్రొత్త నిబంధన లేఖకులు గొప్ప చరిత్రాత్మక లేఖకులు. తమ రక్షకుని నామము నిమిత్తమైన వారి హింసలు, బాధలు, మొదలగునవి గొప్ప స్మారకములుగా నిలిచిపోయాయి. దైవావేశము వలన ఈ మనుష్యులు వ్రాసిన వ్రాతలు మానవ చరిత్రలో ఎవడు ఎన్నడు వ్రాయనటువంటి గ్రంథంగా మారాయి. తమ వ్రాతల ద్వారా తర తరాలకు దుష్టత్వముపై మేలు చేయుచు జయించే విధానాన్ని వారు బోధించారు (రోమా 12:21). దిగువ క్రొత్త నిబంధన లేఖకుల సంక్షిప్త సంగ్రహమున్నది;

**యూదా:** ఇతన్ని గూర్చి బహుస్వల్పమే మనకు తెలుసు. అతడు యేసుక్రీస్తు యొక్క భక్తి పూర్వక శిష్యుడు. ఆయనను వెంబడించిన వాడు. అతడు ప్రభువు యొక్క సొంత సహోదరులలో ఒకడయ్యి వుండవచ్చును (మత్తయి 12:55). అతని లేఖనా విధానం సూక్ష్మం; ఏకైకం.

**మార్కు:** బర్నబా యొక్క బంధువుడు. పలు జనాంగములకు సువార్తను బోధించుటలో పౌలు యొక్క అనుసరుడు. అతనికి యోహాను అనే మారుపేరు కూడ కలదు (అపొ. కా. 12:12). అతడు వ్రాసిన సువార్తలో యేసుక్రీస్తును అన్యజనులకు గొప్ప మాదిరిగా చిత్రీకరించాడు.

**లూకా:** అపొ. పౌలు యొక్క మంచి మిత్రుడు, జతపనివాడు. అతడొక వైద్యుడు. అతడు లూకా సువార్తలో క్రీస్తు యొక్క జీవిత చరిత్రను, అపొస్తలుల కార్యముల గ్రంథములో ఆదిమ సంఘము యొక్క అభివృద్ధిని గూర్చి వ్రాసాడు. ఈ రెండు గ్రంథములలో కూడ అతడు కాలక్రమాన్ని బట్టి జరిగిన చరిత్రను వ్రాసాడు.

**మత్తయి:** రోమా ప్రభుత్వమునకు పన్ను వసూలు చేసే సుంకరి. యూదులకు ఇట్టి వృత్తి చేసే వారంటే పరమ అసహ్యం. అతడు ముఖ్యంగా యూదులనుద్దేశించి తన గ్రంథాన్ని వ్రాసాడు. వారి బోధలనాధారంగా క్రీస్తు చరిత్రను వ్రాసాడు. క్రీస్తు నామము కొరకు అతడు ఐతియొపేయలో ఖడ్గధారను పడ్డాడు. హతసాక్షి అయ్యాడు. క్రొత్త నిబంధనలో మొదటి పుస్తకాన్ని అతడు వ్రాసాడు.

**యోహాను:** అతడు హతసాక్షి అయిన యాకోబు సోదరుడు (అపొ. కా. 12:11-20). క్రీస్తుకు బహు సన్నిహితుడని భావింపబడ్డాడు. అతడు బాప్తిస్మమిచ్చు

యోహాను కాదు. (బాప్తిస్మమిచ్చు యోహాను క్రొత్త నిబంధనలో ఏ గ్రంథము వ్రాయలేదు). ఈ యోహాను ప్రకటన గ్రంథాన్ని కూడ వ్రాసాడు. అపొస్తలులందరిలో కడవరిగా చనిపోయాడు.

**పేతురు:** ఇతడు కేఫాయని, సీమోనని కూడా పిలువబడేవాడు. అతడు 1 పేతురు, 2 పేతురు పత్రికలను వ్రాసాడు. పేతురు తన సోదరుడైన అంద్రెయతో కలిసి మత్స్య వ్యాపారం చేసేవాడు. పేతురు యొక్క జీవన సందర్భాలు అపొస్తలుల కార్యములలోను, గలతీయులకు వ్రాయబడిన పత్రికలోను కనబడ్తాయి. అతడు తల క్రిందులుగా సిలువ వేయబడి మృతి జెందెను.

**యాకోబు:** యాకోబు అను పేరు గల ముగ్గురు శిష్యులుండిరి (మార్కు 1:19; గలతీ 1:19; మత్తయి 10:3). ఈ యాకోబు మాత్రం యేసు యొక్క సహోదరుడు. యాకోబు వ్రాసిన పత్రిక అనుసరింపదగిన మంచి పుస్తకం. చరిత్రలో రిఫార్మేషన్ కాలంలో మత శాఖల వారు ఈ పుస్తకాన్ని ద్వేషించేవారు.

**పౌలు:** క్రొత్త నిబంధనలో ఎక్కువ భాగాన్ని యితడే వ్రాసాడు. దానిలో మూడోవంతు భాగాన్ని వ్రాయుటకు పరిశుద్ధాత్ముడు పౌలు యొక్క కలాన్ని వినియోగించారు. ఆదిలో అతడు పౌలు అని పిలువబడ్డాడు. క్రీస్తు సువార్త నిమిత్తం అతడు రోములో శిరచ్ఛేదనం చేయబడ్డాడు. కాలం అంతటిలోను గొప్ప మిషనరీ పనిని పౌలు చేసాడు.


- డాన్ హేచ్.



# శ్రేష్ఠమైన వాగ్దానములు

## (Better Promises)

- *John Thiesen*




యేసుక్రీస్తు పరిచర్యలో కొందరు పాత నిబంధన వైపు మరలేవారు. వారు నేడుమన మధ్య కూడా వున్నారు. మోషే యూదులకు చెప్పినట్లు నేడు మనం కూడా శనివారం ఆరాధనకు కూడుకోవాలని వారు చెబుతారు. మరల పాత నిబంధనలో నిషేధించబడిన కొన్ని మాంసాహారములను మనం తినరాదని వారంటారు.

దేవుడు తన ప్రజలకిచ్చిన రెండు నిబంధనల వ్యత్యాసాన్ని తెలిసికొనుటలో విఫలమైనందున సంఘములలో గొప్ప గందర గోళం వున్నది. అయితే పాత క్రొత్త నిబంధనలలో యున్న వాగ్దానముల, తారతమ్యాన్ని తెలుపుట ద్వారా బహుశా అట్టి వారిని క్రొత్త నిబంధన యొక్క క్రీస్తు దగ్గరకు తీసికొని రాగలము.

**జాతీయ, అంతర్జాతీయ భేదములు:** పాత నిబంధన, మోషే ధర్మ శాస్త్రమని పిలువ


బడినను అది యూదులతో మాత్రమే చేయ బడెను గాని మరెవరితోను కాదు. మోషే యూదులకు ఇట్లు చెప్పాడు. "యెహోవా మన పితరులతో కాదు, నేడు ఇక్కడ సజీవులమై యున్న మనతోనే యీ నిబంధన చేసెను" (ద్వితీ 5:3). గాని సువార్త అందరికీ, యూదులకు అన్యజనులకు వర్తించును. "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి"యని యేసు తన శిష్యులతో చెప్పెను (మార్కు 16:15).

**భౌతికం, ఆత్మీయం:** మొదటి నిబంధన శారీరకం, భౌతికం. ఈ భూమి మీద ఇశ్రాయేలీయులకు ఒకదేశం, కానాను దేశం వాగ్దానం చేయబడింది. వారు భూమి మీద బ్రతుకు దినములన్నిటను దానిని స్వాధీన పరచుకొందురు (ద్వితీ 12:1). గాని సువార్త ఆశీర్వాదములైతే ఆత్మీయములు, నిత్యములు. క్రైస్తవుని స్వాస్థ్యమైతే అక్షయమైనది, వాడబారనిది (1 పేతురు 1:4).

**తాత్కాలికం, నిత్యం:** ఇశ్రాయేలీయులు దేవుని నిబంధనను నెరవేర్చిన యెడల వారికి ఆరోగ్యము, సంతానము, ఫలవంతమైన భూములు, పశువులు వాగ్దానము చేయబడినను, దానిలో నిత్యజీవమును గూర్చి యేమీ చెప్పబడలేదు (ద్వితీ 7:13-15). క్రైస్తవునికి పునరుత్థానములో మహిమ శరీరమును, పరలోక స్వాస్థ్యము వాగ్దానము చేయబడినది (2 కొరింథీ 5:1; 2 పేతురు 3:12). అందువలననే క్రొత్త నిబంధనలో శ్రేష్ఠమైన వాగ్దానములున్నవని అందుకే హెబ్రీ పత్రిక లేఖకుడు బదులిచ్చాడు (హెబ్రీ 8:6).

నేటి ప్రజలు తమ విశ్వాసానికీ, ఆచరణకు మోషే ధర్మశాస్త్రము వైపు మరలుటలో ప్రయోజనమేమీలేదు. ఆ నిబంధన అన్య జనులకు గాక ఇశ్రాయేలీయులకు చేయబడినది గనుక దానిలో ఎవడైనను ప్రవేశించాలని చూస్తే అతనికి తావే లేదు. అయినను యేసు నందలి నిత్య జీవమును, పరలోకమును, పునరుత్థానమును వీడి కొద్ది రోజులు ఇశ్రాయేలు దేశములో యుండుటకు ఎందుకు కోరుకోవాలి?

– జాన్ థీసన్



# మానవుని ఆకలి
## (The Human Hunger)
*Avon Malone*

అనేకులు ఖాళీ కడుపుతో రాత్రి గడుపుదురనుట విచారం, గాని వాస్తవమే. అలాగే ఆత్మీయాకలి దప్పులు గలిగి వాక్యోప దేశం కొరకు ఎదురు చూచుచున్నవారు కోట్ల కొలది యున్నారనుట వాస్తవమే. వారి ఆత్మీయం ఆకలి దప్పికలను వారు గ్రహించుకొన లేదు.

### జీవాహారము


మన ఆకలి తీర్చగల ఒకే ఒకాయన, "జీవాహారమును నేనే"యని చెప్పారు (యోహాను 6:35). అందుకే పౌలు, "మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు మమ్మును గూర్చి - మేము మీ పరిచారకులమనియు ప్రకటించు చున్నాము" అని అన్నాడు (2 కొరి 4:5). ఆత్మల సంపాదనకై గొప్ప కృషి చేసిన యతడు, "నేను యేసుక్రీస్తును, అనగా సిలువ వేయబడిన యేసు క్రీస్తును తప్ప మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించు కొంటినని" చెప్పాడు (1 కొరి 2:2).

### ప్రకటించు వర్తమానము

ఈ వర్తమానము నందించుటలో క్రైస్తవులందరు పాలు పంచుకోవాలి. ఆత్మీయాకలి గల వారి దగ్గర నుండి జీవాహారమును మనము తొలగించరాదు.

క్రీస్తును, ఆయన సిలువయు ఆత్మలను రక్షించు శక్తియై యున్నవి (1 కొరి1:18; 2:2; 15:3,4; రోమా 1:16). రక్షించు క్రీస్తు సువార్తను ప్రతివాడు తన పరిధిలో యున్న వారితో పంచుకోవాలి. నిన్ను గౌరవించేవారు కొందరుండ వచ్చును. నీవు తప్ప మరొకరు బోధించలేని కొందరు వ్యక్తులుండవచ్చును. గనుక అట్టి ఆత్మలు రక్షించబడు నిమిత్తము నీ తరుణములను సద్వినియోగం చేసికొనుము!

- ఏవన్ మలోన్



# నీవు క్రైస్తవునిగా ఎందుకు వుండాలి?
## (Why should you be a chirstian?)

-Jack Harriman

**ఆత్మీయాశీర్వాదముల వలన:** ప్రార్ధించే ఆశీర్వాదము (1 పేతురు 3:12), రక్షింప బడితిననే సంతోషము, సమాధానము (2 తిమో 2:10), దేవుడు తన జీవితంలోయుండి నడిపించుచున్నాడనే గ్రహింపు (రోమా 8:28) మరియు నిజ క్రైస్తవులు అనుభవించు ఆత్మీయ ఆశీర్వాదముల కొరకు నీవు క్రైస్తవునిగా యుండాలి.

**అది సరియైన నిశ్చయత గనుక:** ఇక్కడ సమృద్ధి జీవమును, (యోహాను 10:10), తదనంతరము నిత్య జీవితమును ( మత్తయి 25:46) కలిగియుంటుటకు చేయ నిశ్చయత సరియైనది. సర్వశక్తిమంతుడైన దేవునిలో తండ్రి కుమారుల సంబంధము కలిగియుండే తరుణం గొప్పది. అందుకై నీవు క్రైస్తవుడవు కావాలి.

**క్రీస్తు జీవితానికి ప్రయోజనం చేకూర్చుతారు:** ప్రయోజనం లేని మానవుడుమరణించిన వానితో సమానము. క్రైస్తవుడు బ్రదుకుటకు సరియైన కారణం గలవాడు. అతడు దేవుని మహిమ పర్చుటకు జీవిస్తాడు (మత్తయి 5:16). మరియు ఇతరులకు క్రీస్తును గూర్చి బోధిస్తాడు (మార్కు 16: 15).

**క్రైస్తవుడగుట నీ విధి:** మొదటిగా దానికి నీకు నీవే బాకీ పడ్డావు. రెండవది, నీ కుటుంబానికి నీవు క్రైస్తవునిగా యుండుట అవసరం. మూడవదిగా, నీ పొరుగు వాని కొరకు నీ దేశము కొరకు నీవు క్రైస్తవుడుగా యుండుట అవసరం.

**దేవునికి నీ పరిచర్య అవసరం:** ప్రకటింప బడుటకు సువార్త మానవుల కీయబడింది. (2 కొరింధీ 4:7). దేవుని ద్రాక్షతోటలో పనిచేయువారు కొద్ది మందియే (మత్త 9:37). నీవు దేవునికి కావాలి.

**దేవుని ప్రేమ వలన:** దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు (యోహాను 3:16). క్రీస్తు నిన్ను ప్రేమించుచున్నాడు (రోమా 5:8). అందువలన క్రైస్తవునిగా నీవుండాలి. వేరే మార్గము లేదు (2 కొరి 5:14)

**పరలోకమనే బహుమానము కొరకు:** మాటలతో వర్ణింపనలవికాని శ్రేష్టమైన ప్రదేశం పరలోకం! దాన్ని నీవు పోగొట్టు కొన

కూడదు. దాన్ని కోల్పోతే సమస్తము కోల్పోయినట్లే!

**నరక భీతి గొప్పది:** నరకం యొక్క ఘోరస్థితిని కూడ మాటలలో వర్ణించలేము. అది కటిక చీకటి గల అగాధము, దానిలో అగ్ని ఆరదు, పురుగు చావదు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండునని యేసు చెప్పారు. నేనక్కడికి వెళ్ళదలచు కోలేదు. నీవు కూడా వెళ్ళకూడదు.

అవును క్రైస్తవునిగా యుండుటకు అనేక మంచి కారణాలున్నాయి. ఈ జీవితం అస్థిరం; దేవుడు ఈరోజే నీకు రక్షణను వాగ్దానం చేసారు ( 2 కొరి 6:1,2), దేవుని సేవించుటకు నీకున్న సమయం సంకుచితమే గనుక నీవు క్రైస్తవునిగా యుండాలి.

- జేక్ హేరిమన్



# GOD'S ABUNDANCE

Aren't wild flowers amazing little things? They grow everywhere even under the most adverse conditions, with no one to weed and water them, seeming not to realize that anything beautiful should also be scarce.

There they stretch across a hill or a valley, painting it purple or red or yellow or a general mixture of all colors. They are so plentiful it is easy to see them as a mass and never to stop to appreciate the individual bloom.

But when I hold such miniature perfection between the tips of my fingers, studying closely the design and detail of that tiny, tiny bit of life, and then look across the covered field to realize that God has scattered His perfection in wild and glorious profusion, I am reminded of the difference between God and us: If human hands had made just one such perfect specimen, that person would be acclaimed as an out- standing artist.

But God repeats His perfection in such abundance that we count it as nothing - just wild flowers.

- Betty Burton Choate

# పరలోకాశీర్వాదము

## (The Blessing of Heaven)

**- Wayne Jackson**

మనం ప్రస్తుతమున్న ప్రదేశము నుండి పరలోక రహస్యములను గ్రహించుకొన లేకపోయినను, పరలోకాశీర్వాదములను గూర్చి బైబిలు చెప్పు దానిని తప్పక గ్రహించు కొనవచ్చును.

**1. ఇహలోక సంబందమైన సమస్య లను వీడి పరలోకము ఒక విశ్రాంతి పొందు ప్రదేశము.** "ఇప్పటి నుండి ప్రభువు నొందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని; నిజమే వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రక 14:13). "కాబట్టి మనలో ఎవడు పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము" (హెబ్రీ 4:11).

**2. పరలోకము కోతకోయు ప్రదేశము:** మనము విధేయత చూపుచు జీవించు ప్రదేశము భూమి. ఇక్కడ కృషి చేస్తే పరలోకంలో ధనం కూర్చుకోవాలి. అక్కడ అనుభవించాలి (మత్తయి 6:19). మనం పరలోక జనాభాను అభివృద్ధి చేయుటలో కృషి చేస్తే అక్కడ గొప్ప సంతోషము కలుగును (1 కొరంధీ 3:14)

**3. పరలోకము ఆనందమయ ప్రదేశము:** క్రీస్తుకు నమ్మకముగా యున్న వారిని ప్రభువు చూచి, "భళా, నమ్మకమైన మంచి దాసుడా నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని" చెప్పును (మత్త 25:21). పరలోకములో ప్రవేశించు వారందరు దుష్ట శక్తులపై తాము సాధించిన విజయం నిమిత్తం గొప్పగా సంతోషించెదరు (ప్రక 12:12; 19:7).

**4. పరలోకం నీతి గల ప్రదేశము:** "గొర్రె పిల్లయొక్క జీవ గ్రంధమందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురు గాని, నిషిద్ధమేదైనను, అసహ్యమైన దానిని అబద్ధమైన దానిని జరిగించువాడై నను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు" (ప్రక 21:27). "కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును, విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపల యుండును" (ప్రక 22:15).

**5. పరలోకం బాధ్యత గల ప్రదేశము:**

యేమి చేయకుండా చేతులు ముడుచుకొని కూర్చునే ప్రదేశం పరలోకం కాదు. అక్కడ "ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖ దర్శనము చేయుచుందురు" (ప్రక 22:4). యేసు చెప్పిన ఒక ఉపమాన ములో యజమానుడొకడు తన పది మంది దాసులను పిలిచి వారికి పది నాణాలనిచ్చి నేను వచ్చు వరకు వ్యాపారము చేయుడని చెప్పెను. ఆ యజమానుడు తిరిగి వచ్చి, వారి యొద్ద లెక్కచూచుకొని, వారు సంపాదించిన నిష్పత్తిలో మరికొంత బాధ్యతను వారి కప్పగించెను (లూకా 19:17-19).

**6. పరలోకం ఒండొరులను గుర్తించి తిరిగి కలసికొనే ప్రదేశము:** గోత్రకర్తలు మరణించినప్పుడు వారు "తమ పితరుల యొద్దకు చేర్చబడిరి" (ఆది.కా. 25:8; 35:29). యాకోబు, దావీదులు తాము చనిపోయినప్పుడు తమ ప్రియులతో కలసి కొందుమని తలంచారు (ఆది. కా. 37:35) 2 సమూ 12:23). "అనేకులు తూర్పు నుండియు, పడమట నుండియు వచ్చి అబ్రాహాముతో కూడాను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను పరలోక రాజ్యమందు కూర్చుందురని" యేసు ప్రభువు చెప్పెను (మత్త 8:11). పరలోక ప్రయాణములో ముందుకు సాగుటకు తాను ప్రోత్సహించిన వారిని పరలోకంలో కలసి కొనుట ఆనందమును అతిశయమునని పౌలు చెప్పాడు (1 థెస్స 2:19-20). దీనిని బట్టి పరలోకంలో ఒకరినొకరు గుర్తు పట్టగలము అని గ్రహింపగుచున్నది.

ఇన్ని గొప్ప ఆశీర్వాదములు మన యెదుట ఉన్నవి గనుక, ఆ ఘనమైన గమ్యమును చేరుటకు మనం మరింత ఆసక్తి కలిగి కృషి చేయాలి.

– వేయిన్ జేక్సన్



# దేవుడు పాపిని ఎట్లు ఆకర్షించును?

## (How does God draw the sinner?)

*- Grady Miller*

దేవుడు తన ఏకైక కుమారుడైన క్రీస్తు ద్వారా మనకు రక్షణ ననుగ్రహించెనని మనందరము ఎరుగుదుము. మనం ఆయన యందు పరిపూర్ణ విశ్వాసముంచితే ఆయన సంపూర్ణ రక్షణను మనకు ఉచితంగా అనుగ్రహించును. తండ్రియైన దేవుడు మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము కలిగి యుండాలని కోరుచున్నారు ( 1 తిమో 2:4). అందు వలన ఆయన మానవులను రక్షణ నిమిత్తం తన యొద్దకు ఆకర్షించును. అయితే దేవుడు పాపిని తనయొద్దకు ఎట్లు ఆకర్షించుకొనును?

మత ప్రపంచములో ఈ ప్రశ్నను గూర్చి భిన్నాభిప్రాయములున్నాయి. నిజానికి రెండు రకాల భావాలున్నాయి. పరిశుద్ధాత్ముడు పాపి హృదయంపై నేరుగా పనిచేసి, పాపమును గూర్చి ఒప్పింపజేసి, రక్షించునని కొందరు తలస్తారు. మరికొందరు దేవుడు, పరిశుద్ధాత్ముడు నేరుగా గాక ఒక మాధ్యము ద్వారా పని చేయునని తలస్తారు. అయితే లేఖనము లేమి చెప్పుచున్నవి?

యోహాను 6:44 లో యేసు చెప్పిన మాటలను గమనించు: "నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నా యొద్దకు రాలేడు; అంత్యదినమున నేను వానిని లేపుదును". అయితే తరువాత వచనంలో మనకు జవాబు దొరుకుచున్నది: "వారందరును దేవుని చేత బోధింపబడుదురు అని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడి యున్నది. గనుక తండ్రి వలన విని నేర్చుకొనిన ప్రతివాడును నా యొద్దకు వచ్చును" (యోహాను 6:45). క్రీస్తు ద్వారా తండ్రి యొద్దకు మానవులు ఆకర్షింపబడు విధానం యిది. వారు సాక్ష్యమును వింటారు. తండ్రియైన దేవుని గూర్చి నేర్చుకొంటారు, యేసు రక్షకుడని ప్రభువని విశ్వసిస్తారు. దేవుడు పాపిని సాక్ష్యము ద్వారా అనగా వాక్యము ద్వారా తన యొద్దకు ఆకర్షించు కొనును.

ఈ సత్యాన్ని రోమా 10:13, 14 లలో మరి కొంత విపులముగా తెలిసికొనగలము. "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?

ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?" ఇక్కడ రక్షణ యొక్క క్రమ పద్ధతిని పౌలు వివరించాడు:

1. సువార్తికుడు దేవుని కృపను, రక్షణ వర్తమానాన్ని, యేసు క్రీస్తును ప్రకటిస్తాడు.

2. పాపి సువార్త సాక్ష్యాన్ని వింటాడు, తన పాపమునుగూర్చి ఒప్పింప జేయబడ్తాడు.

3. ప్రకటింపబడిన సువార్తను బట్టి అతడు యేసునందు విశ్వాసముంచుతాడు.

4. రక్షణ నిమిత్తము విశ్వాసముతో కూడిన విధేయత చూపుతాడు. రక్షింపబడ్తాడు.

అయితే సువార్త, దేవుని వాక్యము లేకుండా అతడు రక్షంపబడలేడు. 17వ వచనములో పౌలు ఇట్లు చెప్పాడు. "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును". దేవుని వాక్యాన్ని వినుట వలన కలిగే ఫలితం విశ్వాసం. దేవుని వాక్యాన్ని తీసివేస్తే విశ్వాసము కలిగే విధానం నిర్మూలించబడాలి.

గనుక రక్షించే విశ్వాసము, అద్భుత రీతిగా నేరుగా కలిగే వరం కాదు. అది దేవుని వాక్యము వలన, వాక్యము ద్వారా కలుగును. పరిశుద్ధాత్ముడు నేరుగా పాపిని మార్చడు గాని ఆయన వాక్యము ద్వారా పనిచేయును. అందు వలననే, "సువార్తను గూర్చి నేను సిగ్గు పడు వాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతి వానిని రక్షించుటకు అది దేవుని శక్తియై యున్నదని " పౌలు చెప్పాడు (రోమా 1:16). అందుచేత, "లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తి గల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి"యని యాకోబు చెప్పాడు (యాకోబు 1:21).

పరిశుద్ధాత్ముడు అద్భుత రీతిగా నీకు దర్శనమిచ్చి రక్షణలోనికి నడిపిస్తాడని ఎదురు చూడవద్దు. అట్టిదేదో సంభవించినదని నిన్ను నీవే మోసపుచ్చుకొనవద్దు. కలలు, దర్శనములు, వింత స్వరములు మొదలగు వాటిపై ఆధారపడవద్దు. అట్లుగాక దేవుని వాక్యమూలముగా అక్షయ బీజము నుండి తిరిగి జనింపబడుటకు ప్రయత్నించు (1 పేతురు 1:23)

- గ్రేడీ మిల్లర్



# ఒక కుటుంబ నిశ్చయత
## (A Family's Determination)

Danny Cline

నిశ్చయత! అది కుటుంబములో ఎంతో అవసరం. అది విజయానికి సోపానం.

మోషే తండ్రి, లేవీయుడైనను, తనవంటి యాజక కటుంబము లోనున్న స్త్రీనే వివాహమాడెను (నిర్గమ 6:16-20). వారిద్దరు పరస్పర ఆదర్శాల నిమిత్తం జీవించుటకు నిశ్చయించుకొన్నారు. ఒక క్రైస్తవ స్త్రీని/పురుషుని పెండ్లాడాలంటే గొప్ప నిశ్చయత అవసరం.

ఆమె గర్భవతియై యొక కుమారుని కనెను (నిర్గమ 2). యిది సంహజంగానే యున్నది. ఈ రోజులలో అనేకులు గర్భవిచ్ఛిత్తికి పాల్పడుచుండుట విచారకరం. పిల్లలను కనుటకు నిశ్చయత అవుసరం.

ఫరో రాజు హెబ్రీ మగ శిశువులను చంపించుచున్నందున మోషే యొక్క తల్లి తన కుమారుడు బ్రతకాలని నిశ్చయించుకొన్నది. అందువలన జాగ్రత్తగా ఆ శిశువును దాచ గలిగింది. అయితే నేడు అనేక కుటుంబాలు ముక్కలై పోతుంటే, నీ కుటుంబం సక్రమంగా యుండాలంటే నిశ్చయత అవుసరం.

ఆ మగశిశువును ఫరో కుమార్తె కనుగొనగానే, మోషే యొక్క అక్క అతని తల్లినే దాదిగా ఏర్పాటు చేయబడే లాగున నిశ్చయించుకొన్నది. ఈ రీతిగా వారంతా తమ కుటుంబము విజయం సాధించాలనే నిశ్చయించుకొన్నారు.

మోషే బాల్య దశలోనికి వచ్చాడు. అతని కంటే గొప్ప నిశ్చయత గల వాడొకడు కనబడడు. అతని విశ్వాసము రాజభవనం నుండి అరణ్యమునకు నడిపించింది. గాని అతడు తట్టుకొన్నాడు. "అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు స్థిర బుద్ధి గలవాడై" యుండెను (హెబ్రీ 11:29).

గృహంలో నేర్చుకొనిన స్థిర బుద్ధి వలన ఒక జనాంగము సంరక్షించబడెను. దాని నుండి దేవుని కుమారుడు ఉద్భవించెను, మనకు రక్షణ లభించెను!!

– దేనీ క్లైయిన్



# సువార్తతో వెళ్ళు
## (Go with the Gospel)

*- Max Patterson*

ఈ లోకం దేవుని పొలము. అందు వలన ప్రతిచోట సువార్త బోధింపబడాలి. బైబిలులో స్వదేశ పని, విదేశ పని అనేది యేమీ లేదు.

గొప్ప మిషనరీలగా కనబడుచున్న యిద్దరు వ్యక్తులు వివిధ రీతులుగా పని చేసారు. యేసు ప్రభువు తన స్వదేశములోనే యుండి పనిచేసారు. ఆయన 140 మైళ్ళు పొడవు 40 మైళ్ళ వెడల్పు యున్న విస్తీర్ణంలోనే పనిచేసారు. అపొ. పౌలు టర్కీ, గ్రీసు దేశములలోను, అనేక దేశములలోను పయనించి సువార్త చాటాడు. మొదటి శతాబ్ధములో పనిచేసిన పౌలు, యితరులు కూడ సువార్త ప్రకటించుటకు మంచి ఉద్దేశ్యమును కలిగియుండిరి (రోమా 1:14-16). సువార్త బోధించాలనే ఆసక్తి బోధకులకే కాదు, సంఘమంతటికి యుండాలి.

సువార్త బోధించాలనే నిశ్చయత, ఆసక్తి లేకపోవడం వలన దేవుని పని ప్రతిచోట కుంటుబడుచున్నది. ప్రజలకు కావలసినంత ఉత్సాహము లేకున్నది. ప్రపంచములో యున్న అతి శ్రేష్టమైన పనికి సామాన్య సభ్యుడు తన ఆదాయంలో మూడవ వంతు మాత్రమే దేవునికి సమర్పించుచున్నాడు.

ఆది కాండము నుండి ప్రకటన గ్రంథము వరకు బైబిలు ఒక మిషనరీ గ్రంథముగా యున్నది. పాత క్రొత్త నిబంధనలలో మనకు కనబడుచున్న గొప్ప వ్యక్తులు బోధకులే, దేవుని పనివారే. సువార్తికుడు లేకుండా ప్రజలు వాక్యమును వినలేరు గనుక సువార్తకుని పని చాల ప్రాముఖ్యము.

ఆసక్తి స్థావరం బైబిలు. ఈ లోక చరిత్ర అంతా మానవులు తమ పాపముల నుండి మారు మనస్సు పొంది దేవుని వైపు తిరిగే చరిత్రయై యున్నది.

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించండి"యని యేసు ఆజ్ఞాపించినందున మనం సువార్త ప్రకటించాలి (మార్కు 16:15). అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవు చున్నందునను, పాపము వలన వచ్చు జీతము మరణమైనందువలనను ప్రతి వానికి సువార్త అవసరం (రోమా 3:23; 6:23). నిత్య నాశనము నుండి మనుష్యులను రక్షించునది సువార్త మాత్రమే (రోమా 1:16; 2 థెస్స 1:7-9)

**- మేక్స్ పేటర్సన్**

# విశ్వాస మూలికలు

## (Elements of Faith)

- Jerry L Davidson

### పరిచయం

1. బైబిలులో విశ్వాసము అను మాట సంగ్రహమైనది.

2. సాధారణంగా అది, మానవజాతి కందించబడిన సర్వసత్యాన్ని సూచిస్తాది. మరియు దేవుని రక్షణ షరతుల కొరకు ఒక వ్యక్తి యొక్క స్పందనను సూచిస్తాది (యోహాను 3:16; 8:24; హెబ్రీ 11:16)

3. వ్యక్తిగత విశ్వాసంలో పలు ప్రాముఖ్య మూలికలుంటాయి.

### 1. విశ్వాసమూర్తి

ఎ. విశ్వాసము గ్రుడ్డిది కాదు. అదొక మూర్తిని వీక్షిస్తాది.

బి. బైబిలు విశ్వాసం వుంటే యేసును వీక్షిస్తాము (యోహాను 8:27-30).

సి. "మన విశ్వాసమునకు కర్తయు, దాని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు..." (హెబ్రీ 12:12)

డి. "ఆయన దూతల కంటె కొంచెము తక్కువ వాడుగా చేయబడిన వానిగా ఆయనను చూచుచున్నాము" (హెబ్రీ 2:9)

### 2. విశ్వాసంలో నిజ స్వరూపం:

ఎ. "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునైయున్నది" (హెబ్రీ 11:3).

బి. విశ్వాసం నిర్ధారణనిస్తుంది.

సి. మనం భౌతిక నేత్రాలతో చూడలేని నిజ స్వరూపాన్ని విశ్వాసం మనకు గోచరింప జేస్తుంది. దేవుడు, క్రీస్తు పరిశుద్ధాత్ముడు, పరలోకం మొ॥నవి.

డి. అందువలననే, "మనం వెలిచూపు వలన గాక విశ్వాసము వలన" నడుచు చున్నామని పౌలు చెప్పాడు (2 కొరి 5:7)

### 3. విశ్వాసంలో నమ్మికయున్నది:

ఎ. అబ్రహాము యొక్క విశ్వాసము పరీక్షింప బడినప్పుడు అతడు తన దేవుని యందు నమ్మిక యుంచాడు (హెబ్రీ 11:17-19).

బి. "అతడు విశ్వాసము వలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక దేవుని మహిమ పరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు

సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను" (రోమా 4:20-21).

సి. అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు, "నిప్పును కట్టెలును ఉన్నవి గాని, దహన బలికి గొర్రెపిల్ల ఏదని అడుగగా" (ఆది కా 22:7)

డి. అబ్రహాము విశ్వాసము వలన "దేవుడే దహన బలికి గొర్రె పిల్లను చూచుకొనునని" చెప్పెను (ఆది. కా. 22:8).

## 4. విశ్వాసములో ఒప్పుకోలు ఒక మూలికయై యున్నది

ఎ. ఒప్పుకోలు లేకపోతే విశ్వాసము వ్యర్థము

బి. "అయినను అధికారులలో కూడ అనేకులు ఆయన యందు విశ్వాస ముంచిరి గాని సమాజములో నుండి వెలి వేయబడుదుమేమోయని పరిసయ్యు లకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42-43).

సి. సరియైన విశ్వాసం వుంటే యేసును ఒప్పుకొంటాము (మత్త 10:32-33).

## 5. విధేయతలో విశ్వాసం ప్రదర్శింపబడ్తాది

ఎ. సువార్త ద్వారా విశ్వాసమునకు విధేయత కనబడును (రోమా 16:26)

బి. క్రియల వలననే గాక, విధేయత చూపు విశ్వాసము వలన రక్షింపబడ్తాము. ( రోమా 3:28).

సి. సిలోయమను కోనేరు దగ్గర గ్రుడ్డివాడు ఎప్పుడు చూపు పొందాడు? ప్రభువు మాటలకు లోబడక ముందా? దాని తరువాతనా? (యోహా 9:1-7)

డి. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని" యేసు చెప్పెను (మార్కు 16:16).

యి. క్రియలు లేని విశ్వాసము మృతము. (యాకోబు 2:14-24)

## 6. విశ్వాసము పట్టుదల కలిగి యుండును:

ఎ. విశ్వాసములో పట్టుదల కలిగి యుండాలి (2 పేతురు 1:5-8).

బి. పట్టుదల కలిగిన విశ్వాసము పరలోక బహుమానమునకు నడిపించును (1 పేతురు 1:3-9).

## 7. విశ్వాసములో ప్రేమయున్నది

ఎ. విశ్వాసము, ప్రేమ రెండు కలిసేయుంటాయి. "క్రీస్తు యేసు నందుంచ వలసిన విశ్వాసప్రేమలు కలిగినవాడవై నీవు నా వలన వినిన హిత వాక్య ప్రమాణమును గైకొనుము" (ఇతిమో 1:13)

బి. "ఎవడైనను - నేను దేవుని ప్రేమించు చున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధకు డగును. తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరుని ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొందియు న్నాము" ( 1.యోహాను 4:20-21)

**ముగింపు:**

1. నిజవిశ్వాసమునకొక మూర్తి యున్నాడు. దానికి నిజ స్వరూపమున్నది.
2. యేసు క్రీస్తును ఒప్పుకొంటూ, ఆయనకు విధేయత చూపుచూ అది కొనసాగును.
3. అది పట్టుదల కలిగి, దేవుని యెడల, ఇరుగుపొరుగు వారి యెడల నిస్వార్ధ ప్రేమ కలిగి యుండును.

*- జెర్రీ డేవిడ్సన్*

# *Will Our Children Go to Heaven?*

*"Train up a child in the way he should go: and when he is old. he will not depart from it (Proverbs 22:6).*

*A Survery Showed :*

*(1) When both parents were active in the work of the church. 93% of the children remained faithful.*

*(2) When one parent was active, 73% of the children remained faithful.*

*(3) When both parents were marginally active, their children remained faithful 53% of the time.*

*(4) When both parents attended infrequently, only 6% of their children continued in the faith.*

***WHICH OF THE FOUR DESCRIBES YOUR HOUSEHOLD?***
***IT IS NOT TOO LATE TO CHANGE!***

# అపొస్తలులు ఎందుకు కనిపెట్టిరి?

## (Why the Apostles Waited?)

O.P. Baird

యేసు మృతులలో నుండి లేచిన తరువాత అపొస్తలులు చేయవలసిన పనిని గూర్చి వారికి గొప్ప ఆజ్ఞ యిచ్చెను. వారు తమ పనిని ప్రారంభించక ముందు పై నుండి శక్తి పొందే వరకు యెరూషలేములో కనిపెట్టాలని ఆయన వారికి చెప్పెను (లూకా 24:44-49).

యిందులో నాలుగు ప్రశ్నలుద్భవించు చున్నాయి. 1. వారి పని యేమిటి? 2. ఆ శక్తి యేమిటి? 3. వారు కనిపెట్టాలని ఎందుకు చెప్పబడింది? 4. వారు యెరూషలేములోనే ఎందుకు కనిపెట్టాలి?

### వారి పని

యేసు తన శిష్యులకిచ్చిన గొప్ప ఆజ్ఞను గూర్చిన వివరములు మత్తయి, మార్కు, లూకా సువార్తల ఆఖరి అధ్యాయాలలో మనకు కనబడ్తాయి. "అంతట ఆయన – మోషే ధర్మ శాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేర వలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి క్రీస్తు శ్రమ పడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను" (లూకా 24:44-49).

వారు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించాలనే పనిని యేసు వారికప్పగించెను.

### శక్తి

యేసు వాగ్దానము చేసిన శక్తి పరిశుద్ధాత్మయే. యేసు వారికి గొప్ప ఆజ్ఞ యిస్తూ, "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూ దిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపో. కా. 1:8).

యేసు సిలువ వేయబడక ముందు అపొస్తలులకు పరిశుద్ధాత్మ శక్తిని వాగ్దానము చేసెను. ఆదరణకర్త అనగా పరిశుద్ధాత్మ వచ్చి సమస్తమును వారికి బోధించి ఆయన చెప్పిన సంగతులను వారికి జ్ఞాపకము చేయునని వారికి జెప్పెను. (యోహాను 14:25, 26; 16:12-14). ఈ శక్తి కొరకే అపొస్తలులు యెరూషలేములో కనిపెట్టవలెనని చెప్పబడెను.

## వారు ఎందుకు కనిపెట్టిరి?


రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అందువలననే అపొస్తలులు కనిపెట్ట వలెనని యేసు చెప్పెను. పరిపూర్ణమైన వర్తమానము ప్రకటించుటకు పరిశుద్ధాత్మ శక్తిని వారు పొందేవరకు వారు కనిపెట్టవలసి యుండెను. వారా పరిపూర్ణ వర్తమానమును ప్రకటించిరి. లిఖించిరి. తద్వారా తరతరాల ప్రజలు రక్షించు దేవుని శక్తిని పరిపూర్ణముగా పొందే అవకాశాన్ని కల్పించిరి. ప్రజలు తమ స్వంత జ్ఞానాన్ని బట్టి గాక లేఖనములలో యున్నదానిని ఉన్నది ఉన్నట్లుగా బోధించాలనే హెచ్చరిక ఇందులో యున్నది. పరిశుద్ధాత్ముని ద్వారా దేవుడిచ్చిన వర్తమానం లేఖనములలోనే యున్నది.

## యెరూషలేము ఎందుకు?

యెరూషలేము నుండి దేవుని వాక్కు బయలు వెళ్ళునని పాత నిబంధనలో ప్రవచింపబడినది. "ఆ కాలమున సీయోనులో నుండి ధర్మ శాస్త్రము యెరూషలేము నుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళునని" యెషయా ప్రవచించాడు (యోషయా 2:3). సువార్త ప్రకటన యెరూషలేము నుండి ఆరంభమగునని యేసు చెప్పారు (లూకా 24:46-47).

వాగ్దానము చేయబడినట్లే పరిశుద్ధాత్మ శక్తిని అపొస్తలులు యెరూషలేములో పొందిరి. సువార్త మొట్టమొదటిగా యెరూషలేములో ప్రకటింపబడెను. పాపక్షమాపణ షరతులు మొదటిసారిగా యెరూషలేములో ప్రకటింపబడెను (అపో. కా. 2). యేసే క్రీస్తని, ప్రభువని ప్రజలు విశ్వసించాలని అక్కడ చెప్పబడింది. "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పబడినది (అపో. కా. 2:38). ఆ మొదటి దినమందు మూడు వేలమంది బాప్తిస్మము పొందిరి. వారి వలెనే నేడును ఒకడు విశ్వసించి, మారు మనస్సు పొంది, బాప్తిస్మము పొందిన యెడల, పాపక్షమాపణ పొంది రక్షింపబడును. ఒకే ఒక సువార్త యున్నది. అది ఎన్నడు మారదు.

- ఒ. పి. బెయిర్డ్



# స్థానిక సంఘమునకై దేవుని నమూనా
## (God's Pattern for a local church)

- Clarence Deloach. Jr.

అపో. పౌలు తాను చేసిన రెండవ సువార్త దండయాత్రలో థెస్సలోనికయలో క్రీస్తు సంఘమును స్థాపించెను (అపో. కా. 18). కొంతకాలమైన తరువాత వారెట్లున్నారో తెలిసికొనుటకు తిమోతిని వారియొద్దకు అతడు పంపెను. తిమోతి పౌలు దగ్గరకు తిరిగి వచ్చినప్పుడు వారి "విశ్వాసమును గూర్చియు ప్రేమను గూర్చియు సంతోషకర మైన సమాచారము" అతని యొద్దకు తెచ్చెను (1. థెస్స 3:6). తరువాత పౌలు వారికి దేవుని సంఘము యొక్క లక్షణాలను తెలియ జేస్తూ పత్రికలను వ్రాసెను.

### అది రక్షింపబడిన సంఘము

"దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా మీరు ఏర్పరచబడిన సంగతి" (1 థెస్స 1:4): వారు క్రీస్తు యేసునందున్న వారు (1:1). వారి మార్పు యదార్థం. వారు విగ్రహాలను విడిచిపెట్టి జీవము గలవాడును సత్యవంతుడునకు దేవునికి దాసులైరి (1:9). దేవుని వలన మార్పు చేయబడకపోతే, ఏ స్థానికి సంఘము దేవుని కొరకు ప్రజలను సంపాదించలేదు. స్థానిక సంఘము నిజంగా, యదార్థముగా మార్పు జెందాలి. అది దేవుని నమూనా.

### అది సమర్పించుకొనిన సంఘము

"మీరు మమ్మును, ప్రభువును పోలి నడుచు కొన్నారు" (1. థెస్స 1:6). పౌలును తన జత పనివారును క్రీస్తును వారి మధ్య మాదిరిగా కనబరచారు. మాదిరి శక్తివంత మైనది. వారు చూచిన దానిని అనుకరించారు. వ్యక్తిగత క్రైస్తవులు క్రీస్తుకు సమర్పించు కొంటే, వారు క్రీస్తు వలె ప్రవర్తిస్తారు. ఐక్యతకు అది ఆధారం. ప్రతివాడు క్రీస్తును వెంబడిస్తే ఒండొరులతో సరిగనే సహగమనం చేయ గలరు.

### అది ఆత్మల కొరకు ఆసక్తి గల సంఘము

ఆదిమ క్రైస్తవులు తమ మాదిరి కరమైన జీవితముల వలన ఒక ప్రాంతమునంతా మార్చగలిగే వారు. వారి సంతోషాన్ని ప్రవర్తనను గమనించిన ప్రజలు క్రీస్తు వైపు ఆకర్షితులయ్యే వారు. నిజ క్రైస్తవ జీవితం మాటలే కాదు, చేష్టలు కూడాను. మనం వున్న దాన్ని బట్టి సువార్త వ్యాపిస్తాది. సువార్త నోటి ద్వారాను క్రియ ద్వారాను వ్యాపిస్తాది.

### అది పరిచర్య చేయు సంఘము


వారు విగ్రహములను విడిచిపెట్టి

జీవము గలవాడును సత్యవంతుడునగు దేవుని వైపు తిరిగిరి (1. థెస్స 1:9). మనం కూర్చో డానికి కాదు, గాని పరిచర్య చేయడానికి రక్షింపబడ్డాము. మనం దాసులము! క్రీస్తు మన యజమాని. మన పరిచర్యకు మాదిరి యేది? యేసువైపు చూడు! మత్తయి మార్కు, లూకా, యోహానులను పఠించు! ఆయన నశించిన వారిని వెదకారు. చీకటిలో యున్న వారికి వెలుగును ప్రసాదించారు. వేదనలో యున్నవారికి నిరీక్షణ నిచ్చారు. ఆయన చిన్న పిల్లలను చేర్చుకొన్నారు. దుఃఖములోయున్న వారికి ఆదరణను, నిరాశలోయున్న వారికి నిరీక్షణను యిచ్చారు. ఆకలి గొన్న వారికి ఆహారము నిచ్చారు. లేఖనములను బోధించారు. "ఆయన మేలు చేయుచు సంచరించు చుండెనని" పేతురు చెప్పాడు (అపో. కా. 10:38). ఆయన జీవితం, పరిచర్య తన సంఘానికి గొప్ప మాదిరి.

## అది కనిపెట్టు సంఘము

వారు యేసు యొక్క రాకడ కొరకు కనిపెట్టుచుండిరి. (1:10). యేసు పర లోకము నుండి వచ్చునని యెదురు చూచు చుండిరి. అదే వారి పరిచర్యకు గల కారణం. యేసు యొక్క రాకడను మనం ఎన్నడు విస్మరించరాదు. ఆయన వచ్చు పర్యంతం ఆ రాజు యొక్క సేవలో ముందుకు సాగిపోవుదము గాక!

– క్లేరెన్స్ డిలోచ్



# క్రొత్త నిబంధన సంఘము దాని ఆరాధన

## (The New Testament Church and its Worship)

*- Dennis R. Smith*

మొదటి శతాబ్ధము నుండి కూడ యేసుక్రీస్తును ఆయన అపొస్తలులును సంఘమునకు ఉద్దేశించిన ఆరాధన క్రమము నుండి జనులు తొలగిపోయిరి. ప్రజలు దేవునికి తమ యిష్టము వచ్చిన సంగతులను అర్పించుచున్నారు. కొందరు నాటికలను, సంగీత కచేరీలను వాద్యములను, క్రిస్మస్, ఈస్టర్ అను పండుగలను దేవునికి సమర్పించుచున్నారు. అయితే ఇవన్నీ చేయుటకు బైబిలు ఎక్కడ అనుమతినిచ్చుచున్నది? యనే ప్రశ్నను మనం అడుగవచ్చు.

బైబిలులో సూక్ష్మమైన ఆరాధనను మొదటి శతాబ్ధములో ఆరంభమైన సంఘములో మనం చూడవచ్చు. వారి ఆరాధన అంతయు చాలా మట్టుకు గృహాలలో జరిగేది. (అపొ. కా. 2:46; 1. కొరింథీ 16:19). సంఘ చరిత్రను ప్రసిద్ధ ఆదిమ లేఖకులు సంఘారాధన సూక్ష్మమైనదనుటలో ఏకీభావము కలిగి యున్నారు. ఆరాధనలో వారు ప్రార్థన, పాటలు, వాక్యోప దేశము, ప్రభురాత్రి భోజనము, కానుకలు యిచ్చుట చేసే వారని చరిత్రకారులు చెప్పుచున్నారు. "బైబిలు మాట్లాడుచోట మేము మాట్లాడుదుము, బైబిలు మౌనియైన చోట మేము మౌనముగా యుందుము" అను విజ్ఞాపన అనేకులను ఆకర్షించుచున్నది. దేవుని వాక్యము "నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది" గనుక క్రీస్తు సంఘము బైబిలును మాత్రమే వినయోగించుటను బట్టి అనేకులు అభినందించుచున్నారు.

చాల కాలము నుండి ఆరాధనలో మానవ కల్పిత పద్ధతులు, సిద్ధాంతములు మిళితమై పోయాయి. గనుక దైవారాధనలోని సూక్ష్మయతను ప్రజలు గ్రహించుకొనలేక పోయారు. ఆరాధనలోనికి ఆచార కర్మలనేకములను మానవులు ప్రవేశపెట్టుటచే అనేకులు బైబిలును గ్రహించుకొనలేమనే నిర్ధారణకు వచ్చేసారు. గనుక దానిని చదివి పరీక్షించుకొనడం మరచిపోయారు.

బైబిలు యిట్లు చెప్పుచున్నది: " దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17). అందువలన ప్రతి విషయము లోను మనం లేఖనములు చెప్పుచున్నట్లే చేయాలి

– డెన్నిస్ స్మిత్

# నిజ సంఘము ఏది?

## (Which one is the Real Church?)

*- Jimmy Jividen*

రకరకాల సంఘాలు, విశ్వాస ప్రమాణాలు, బోధకులు ఉండుట వలన క్రైస్తవ లోకం గందరగోళంగా యున్నదనుటలో సందేహాలు లేదు. వారందరు ఒకే ప్రభువును వెంబడించుచున్నామని చెప్పుదురు. మానవుడేమి చేయగలడు?

తన ఊహ ప్రకారమున్న సంఘము కొరకు అతడు ప్రతి సంఘమును పరిశీలించ వలెనా? తన పితరుల యొక్క సంఘమును, ఆచారములను అతడు గ్రుడ్డిగా వెంబడించ వలెనా? అతడు పైనుండి కలిగే ఏదో భావోద్రేకమైన శక్తి కొరకు కనిపెట్టవలెనా? దానినే దేవుని బయల్పాటని అంగీకరించ వలెనా?

రకరకాల ఆరోపణల మధ్య అతడు నకిలీల నుండి అసలు ఎట్లు కనుగొనగలడు? ఒకే ఒక్క సంఘమున్నదని చెప్పుట లేఖనార్థ మైనదే, అమోద యోగ్యమైనదే. అట్లే ఒకే ఒక్క నిజ సంఘమున్నదని కూడ చెప్పుట లేఖనార్థమే (ఎఫెసీ 4:4-5).

అయితే, ఈ సంఘాన్ని ఎట్లు కనుగొనగలడు? క్రీస్తు సంఘము మానవులచే స్థాపించబడలేదు. అది సాంస్కృతిక పరిణామము వలన ఉద్భవించలేదు. సంఘము దైవికం, పరిశుద్ధం, మార్పు జెందనిది. అది దేవునిచే సంకల్పించబడి, యేసుక్రీస్తు రక్తము చే కొనబడినది. అది దేవుని మందిరము. పరిశుద్ధాత్మ ఆలయము. దేవుడు దానినెట్లుండాలని కోరుకొనుచున్నారో బైబిలులో వివరించబడినది. మనం బైబిలును తెరచి చూస్తే నకిలీ నుండి అసలైన దానిని కనుగొన గలము. దానిని గూర్చి ఆలోచిం చుము!

– జిమ్మీ జివిడెన్



# "అది నీ యిష్టం"

## (It is up to you)

*- Charles R. Rose*

**(ద్వితీ 30:11-20)**

**పరిచయము:**

**1.** పైనుదహరించిన లేఖన భాగంలో ఇశ్రాయేలీయులు దేవునిగాని, సాతానుని గాని ఎంచుకోవాలని మోషే హెచ్చరించాడు.

ఎ. ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము ఎక్కడో దూర ప్రాంతమున లేదు. వారు ప్రయాణము చేయలేనంత దూరములో లేదు. దానిని వారు చదివి గ్రహించుకొనగలరు.

బి. "నీవు దానిననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది" (14వ).

సి. దేవుడు జీవమును, మేలును మరణమును కీడును వారి యెదుట ఉంచియున్నాడు. (15వ)

డి. వారు దేనినెంచుకోవాలో, అది వారి యిష్టం!

యి. భూమ్యాకాశములు వారి నిశ్చయానికి సాక్షులు.

**2.** ప్రతి యుగంలోను దేవుడు మానవునికి ఆ రెండు నిశ్చయతల నిచ్చాడు: నేడు కూడ అది వేరుగా లేదు.

ఎ. యోహాను 12:48-50

బి. ద్వితీ 30:11-20 నేడు కూడ వర్తించును.

సి. దేవుని వాక్యం మనకు అంత్యదినమున తీర్పు తీర్చును. (యోహాను 12:48)

ఏది నిశ్చయించుకొంటావో అది నీ యిష్టం.

1. సరియైన జీవితం జీవిస్తావో లేదో?

ఎ. యాకోబు 1:22-25

బి. నీవు జీవమును మేలును ఎంచుకొంటే, క్రీస్తు వాక్యాన్ని విని దాని ప్రకారం చేయాలి.

1. మత్తయి 7:24-28

2. బుద్ధి గలవాడు జీవమును, మేలును ఎంచుకొన్నాడు. బుద్ధిహీనుడు మరణాన్ని, కీడును ఎంచుకొన్నాడు. వ్యత్యాసం? ఒకడు క్రీస్తు వాక్యాన్ని పాటించాడు. మరొకడు పాటించ లేదు.

**2. నీ జీవితం మేలో కీడో?**

ఎ. గలతీ 6:7-10; 1 యోహాను 2:15-17

బి. యోహాను 14:23

1. జీవితం బాగోవాలనుకొంటే, క్రీస్తు వాక్యము విని దాని చొప్పున చేయాలి. అప్పుడు మాత్రమే, దేవుడైన తండ్రి కుమారులు అతనితో బస చేస్తారు.

**3. నీవు దేవుని సేవిస్తావో, లేక సాతానునో?**

ఎ. "యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవరిని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే, వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింపకోరుకొనినను, నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువ 24:15).

బి. మీరు నశించాలనుకొనుచున్నా రక్షింపబడాలనుకున్నా అది మీ యిష్టం అని యెహోషువ అన్నాడు.

సి. యోహాను 8:24; లూకా 13:3,5; మత్తయి 10:32; మార్కు 16:16 లలో యేసు చెప్పిన మాటలను గమనించుము.

నీవాయన మాటలకు లోబడుటకు నిశ్చయించు కొందువా? అది నీ యిష్టం !!!

– చార్ల్స్ రోజ్

## WHO MADE SATAN?

If God did not create Satan, who made him? Is he an evil "god"? Has he existed eternally along side of God Himself?

What a puzzle this seems to be, and yet how simply it is solved!

No, God did not create anything evil, yet neither has Satan existed eternally as the evil side of God. In the Bible we are told, "And war broke out in heaven: Michael and his angels fought, but they did not prevail, not was a place found for them in heaven any longer. So the great dragon was cast out... the Devil and Satan... was cast to the earth, and his angels were cast out with him." (Revelation 12:7-9)


Satan -- an angel created by God -- was given the free will to choose whether or not he would obey God. He disobeyed, not that disobedience was evil. Satan made himself evil by choosing to do evil. In the same way, humans may choose to do right or wrong, and through their choices, evil flourishes. Thus, it was choice that caused Satan to be evil, not an act of creation.

# “వీరు ఓడలో యుంటేనే గాని మీరు తప్పించుకొనలేరు”

## ("Except these abide in the Ship ye can not be saved")

*- Gary Stanton*

కైసరు చక్రవర్తి యెదుట తన విజ్ఞాపనను విన్నవించుకొందునని పౌలు చెప్పినప్పుడతడు రోమాకు కొనిపోబడెను. వారు ఓడలో ప్రయాణము చేయుచుండగా రాబోవు ప్రమాదమును గూర్చి పౌలు తనను బంధించి యున్నవారికి హెచ్చరిక చేసెను (అపొ.కా. 27:10). తరువాత వారొక పెనుతుఫానును ఎదుర్కొన్నప్పుడు, “ఓడకే



గాని మీలో ఎవని ప్రాణమునకు హాని కలుగదు" అని అతడు వారికి ధైర్యము చెప్పెను (అపో. కా. 27:22). అయితే ఓడ బద్దలు కాక ముందు ఓడను దానిలోనున్న వారిని విడిచి పారిపోవలెనని నావికులు జూచిరి. "అందుకు పౌలు – వీరు ఓడలో ఉంటేనే గాని మీరు తప్పించు కొనలేరని శతాధిపతితోను సైనికుల తోను చెప్పెను" (అపో. కా. 27:31). నావికులు తప్పించుకొని పోకుండా సైనికులు వారిని ఆపిరి. ఆ మరునాడు ఓడ బద్దలాయెను. ఓడయును. అందున్న సామగ్రి అంతయును నాశన మాయెను గాని ఓడలోనున్న వారందరు మాత్రము రక్షింపబడిరి (తప్పించుకొనిరి).

జలప్రళయము నందున్న ప్రజలందరికీ సురక్షిత స్థలముగా నోవహు ఓడను నిర్మించెను. వారుఓడలోయుంటేనే గాని వారికి రక్షణ లేకపోయెను. మనకు కూడా అదే సంగతి వర్తించును. సురక్షిత స్థానములో యుంటేనే గాని నేడు మనకు కూడ రక్షణ లేదు.

నోవహు నిర్మించిన రక్షణ ఓడనొకసారి గమనించి దాని నుండి యేమి మనం నేర్చుకోగలమో గమనింతము. ఆ రక్షణ స్థావరమును మానవుడు కాదు గాని, దేవుడే సంకల్పించెను. ఓడను నిర్మించాలని నోవహు కాదు గాని దేవుడే తలంచాడు. ఓడ ఎందుకు? వేరొకటి నిర్మించబడవచ్చు కదా యని నోవహు తన అభిప్రాయాన్నేమీ వెళ్ళ బుచ్చలేదు. దేవుని నిశ్చయతను అతడు ప్రశ్నించలేదు, హేళన అంతకు ముందే చేయలేదు. అతడు దాని నంగీకరించాడు. దేవుని షరతులన్నిటికీ యావత్తు విధేయత చూపాడు (ఆది. కా. 6:22). నోవహుకు ఎందుకో తెలియలేదు, దేవుడు చెప్పాడని మాత్రం అతనికి తెలుసు. అదే అతనికి చాలును.

అయితే నోవహు బోధను లోకము వినలేదు. అతడంత కష్టపడి ప్రకటించినా, కేవలం ఎనిమిది మంది మాత్రమే రక్షించ బడిరి. ఎవరైతే రక్షణ స్థావరములో ప్రవేశిం చారో, వారినే దేవుడు రక్షించెను. ఈ విషయం లో ఆయన చిత్తము ఎన్నడు మార్పు జెంద కుండా దేవుడు సంకల్పించాడు.

ఓడ యొక్క తలుపును దేవుడే మూసే సాడు (ఆది. కా. 7:15-16). మీకు ఇష్టము న్నను. లేకపోయినను సరే, దేవుడు నీతి మంతులను దానిలో యుంచి తలుపులు మూసివేసినప్పుడు, అనీతిమంతులను, మారుమనస్సు లేని వారిని బయట బంధిం చేసాడు! ఆనాటి భక్తిహీనులు వారికి జరగుచున్నదేమిటో గ్రహించుకొనేసరికి వారికి ఆలస్యమై పోయింది. ఓడకు వెలపల యుండి భద్రత కొరకు ఎవరును దానికి వ్రేలాడలేక పోయారు. ఏలయనగా ఓడలో యున్నవారు

382 రోజుల తరువాత ఆరిన నేలపై అడుగు పెట్టగలిగారు (ఆది. కా. 7:11; 8:14).

ఓడలో యున్నవారు చివరివరకు దానిలోనే యుండాల్సి వచ్చినది. రక్షింపబడాలంటే ఎవరైనా ఓడలోనే యుండాలి, ఏలయనగా ఓడకు వెలుపల ఎవనికిని రక్షణలేదు. నేడు మనకు కూడ రక్షణ ఓడ యొకటి ఉన్నది (ఎఫెసీ 5:23; అపొ.కా. 2:47). క్రీస్తు సంఘములో యున్నవారు రక్షింపబడగల్గునట్లు సంఘము కొరకు క్రీస్తు చనిపోయెను. క్రీస్తు రక్తము మన విమోచన క్రయధనముగా సంఘము కొరకు అర్పింపబడెను(అపొ. కా. 20:28).

మానవుని రక్షించుటకు సంఘమును ఏర్పాటు చేసింది దేవుడే (మత్తయి 16:18; ఎఫెసీ 3:10-11). ఈ రక్షణ స్థావరము లోనికి ప్రవేశము దేవుని షరతులకు లోబడితేనే కలుగును. రక్షణ ఓడయగు సంఘము లోనికి బాప్తిస్మము మనలను ప్రవేశింప జేయును. అందువలన బాప్తిస్మము మనలను రక్షించును (1 పేతురు 3:21; రోమా 6:3-4, 22-23). ఈ రక్షణ ఓడలోనికి ప్రవేశింపజేసే షరతులను మనము మార్చకూడదు, మార్చజాలము. నోవహు ఓడ వలెనే భద్రతా స్థావరములో యున్న వారిని మాత్రమే దేవుడు రక్షించును. ఆ రక్షణ స్థావరమే క్రీస్తు సంఘము.

రక్షణ స్థావరమగు ఓడలో, సంఘములో నీవున్నావా? నీవు క్రీస్తులోనికి ఆయన సంఘములోనికి ప్రవేశించునట్లు లేఖనముల ప్రకారము బాప్తిస్మము నొందావా?

ముంచడము ద్వారా నీవు బాప్తిస్మము పొందకపోతే అది లేఖనముల ప్రకారమైనది కాదు. అది కాని ప్రయోజనమునకు పొందితే లేఖనముల ప్రకారమైనది కాదు. దాని ద్వారా నీవు మత శాఖలో ప్రవేశించితే అది సరియైన బాప్తిస్మము కాదు. దానిని పొందక ముందే రక్షింపబడితినని తలస్తు బాప్తిస్మము తీసికొంటే అది సరియైనది కాదు.

రక్షణ ఓడలోనికి ప్రవేశించిన తరువాత నీవు దానిలో నిలిచియుండాలి. (మత్తయి 10:22; లూకా 9:62, ప్రకటన 2:10). నోవహు ఓడలోనికి ప్రవేశించిన ఎనిమిది మందిలో ఎవ్వరైనా సమయం రాకముందే దానిని విడిచి బయటకు రావాలని ఎందుకు కోరుకోవాలి? అలాగే ఈ రోజు కూడ రక్షణ స్థావరమైన క్రీస్తు సంఘములో యున్న వారెవరైనను అంతము వరకు దానిలోనే యుండాలని ఎందుకు కాంక్షించరు?

– గేరీ స్టాంటన్

# పరలోక రాజ్య పౌరులు

## (Citizens of Heaven)

*- Joe Row*

మన ప్రభువు లోతైన పాఠములను బోధించుటకు చాలా సామాన్యమైన ఉదాహరణలను ఉపయోగించారు.

యేసు ఆయన రాజ్యమును గూర్చి చెప్పెను. ఆయన శిష్యులు పరలోక రాజ్యమును గూర్చి అవగాహనలేని వారు మరియు పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడో తెలుసుకొనవలెననెడి ఆతృత కలిగి యుండిరి. ఆయన ఒక చిన్న పిల్లవాని పిలిచి పరలోక రాజ్య పౌరులు కాగోరు వారు చిన్న పిల్లవాని గుణగణాలను కల్గియుండాలని జవాబిచ్చెను.

1. **వినయము (Humility):** చిన్న పిల్లవాడు వినయమునకు వారసుడు. పరలోక రాజ్యవారసులు కాగోరు వారి వలె అతని స్వభావము యావత్తు నమ్మిక, నమ్రత లేక వినయమే, ఆధారపడుటయై యున్నది. పరలోక రాజ్యములో ప్రవేశించ వలెనన్న మన పెద్దల స్వభావమైన గర్వపు స్వభావము నుండి మార్పు చెందాలని ఈ చిన్న ఉదాహరణ ద్వారా యేసు బోధించారు. మన యొక్క స్వంత చిత్తాన్ని ప్రక్కన పెట్టి ఆయన వాగ్దానముల ఎడల నమ్మిక యుంచాలి మరియు మనము చేయు పనులన్నిటి యందు ఆయనపై సంపూర్తిగా ఆధారపడాలి. ఆయన మన ప్రభువై యున్నాడు. ఆయన మనలను నడిపించుటకు గాను ఆయన ఎడల నమ్రత కలిగి యుండాలి.

2. **నమ్మిక కలిగి యుండాలి (Trust):** చిన్న పిల్లవాడు తన తల్లి లేక తండ్రి యొక్క చేతిని పట్టుకొని ఏ భయమును ఏ సంశయమును లేకుండా యుంటాడు. తన యొక్క కాపుదల కొరకు, సౌఖ్యము కొరకు, అతని నమ్మిక కొరకు మరియు నడిపింపు కొరకు వారివైపు చూస్తాడు. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువైన యేసుతో కూడా క్రీస్తు రాజ్యపౌరులు అట్టి సంబంధాన్ని కలిగియుండాలి.

3. **సాధారణత్వము (Simplicity):** పెద్దవారి వలె ఒక చిన్న పిల్లవాడు తన మేలే చూచు కొనవలెనను కోరిక కలవాడు కాదు. అతి ఖరీదైన ఆట వస్తువుకు బదులు చిన్న అట్టపెట్టెతో ఆనందంగా ఆడుకొన గలడు. అతి

సాధారణమైన విషయము లలో ఆనందాన్ని మరియు స్వయం సమృద్ధిని పొందగలడు. అవసరతలో నున్న వారికి సేవ చేయడం ద్వారా, మన తోటి సహోదరులు శారీరక, ఆత్మ సంబంధ మైన అవసరతలను తీర్చుట ద్వారా పరలోక రాజ్య సంబంధులు ఆనందాన్ని పొందవచ్చు. ఏ స్థితిలో ఉన్నప్పటికి ఎక్కడ యున్నప్పటికి స్వయం సమృద్ధిని కల్గియుండుటలో శాంతి కలదని అతడు తెలిసికొనవలెను.

4. **ఉపదేశమును అంగీకరించుట (Accepts Instructions):** చిన్న పిల్లవాడు అడుగుటయే కాక ఉపదేశమును అంగీకరించును. నేర్చు కొనుటకు ఆశ కల్గి యుంటాడు. కొన్నిసార్లు ఏదో ఒక విషయమై తన దృష్టిని కేంద్రీకరించి దానిలో ప్రావీణ్యాన్ని పొందువరకు ప్రయత్నం చేస్తాడు. ఎందుకనగా అతడు వేగముగా నేర్చుకొను గుణమును కల్గియుంటాడు. అందుచేత 3 సంవత్సరములలో అతడు తన తల్లిదండ్రులు మాట్లాడు భాషా పరిజ్ఞానమునంతటిని పెంపొందించు కుంటాడు. కాని పెద్దలు పరలోక రాజ్య మును గూర్చినటువంటి నిబంధనలను, జ్ఞానమును తమ జీవిత కాలమంతటిలో అభివృద్ధి పరచు కొనుటలోకృతార్థులు కాలేక పోవుచున్నారు. అందుచేత పరలోక పౌరులు చిన్న పిల్లవాని యొక్క గుణాలను తప్పనిసరిగా అభివృద్ధి పరచుకొనవలెను.

5. **ప్రేమ (Love):** చిన్నపిల్లవాడు ప్రేమించుటకు, ప్రేమించబడుటకు సంసిద్ధంగా యుంటాడు. ఇతరులను ప్రేమించుటకు వెనుకాడడు. కాని ఇతరులు ఎంత ప్రేమను పొంద గోరుదురో అంత ప్రేమను పంచి ఇచ్చుటకు సంసిద్ధముగా ఉంటారు. ప్రేమించుటకు ప్రేమించబడుటకు పెద్దలకు అవరోధముగాయున్న జాతి, కులము మొదలగు వానిని గూర్చి అతడు ఆలోచించడు. ఇవన్నియు పరలోక రాజ్యపౌరుల యొక్క గొప్ప గుణాలు.

యేసు ఈ విషయములన్నిటిని విషదీకరించలేదు గాని ఆయన శిష్యులకు బోధించుటకు వీనిని ఉపయోగించారు. యేసు ఒక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి వారి మధ్యను నిలువబెట్టి ఇట్లనెను "మీరు మార్పునొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను" (మత్తయి 18:2,3). వారు దానిని గ్రహించారు. మనము గ్రహించామా?

– జోరో

# పవిత్రమైన చేతులెత్తి ప్రార్థించుట

## (Lifting up Holy Hands)

Kevin Moor



అపొ. పౌలు ఇట్లు వ్రాసాడు: "కావున ప్రతి స్థలమందును పురుషులు కోపమును సంశయమును లేనివారై పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను" (1తిమోతి 2:8). "పవిత్రమైన చేతులెత్తుట" అంటే యేమిటి? మానవులు చేతులతో చేయు దానిని గూర్చి గాక, వారి హృదయము యొక్కయు జీవితముల యొక్కయు స్థితిని పౌలు ఇక్కడ చెప్పుచున్నాడు.

బైబిలులో వివిధ భంగిమలలో ప్రార్థన చేయడం వివరించబడినది. వాటిలో కొన్ని: నిలబడి ప్రార్థించుట (1 రాజులు 8:22), మోకాళ్ళూని ప్రార్థించుట (దానియేలు 6:10), కూర్చొని ప్రార్థించుట (లూకా 22:14,17), నేలమీద పడి ప్రార్థించుట (2 సమూ 12:16) చేతులెత్తి ప్రార్థించుట (నెహెమ్యా 8:6), తల వంచి ప్రార్థించుట (నిర్గమ 4:31), ఆకాశము వైపు కన్నులెత్తి ప్రార్థించుట (యోహాను 17:1) మొదలగునవి. వీటిని బట్టి మన ప్రార్థనలు ఆలకింపబడుటకు మనం ఏదైనా ఒక ప్రత్యేక భంగిమలో యుండాలనునది గ్రాహ్యము కాదు. అయితే శరీర భంగిమ కాదు గాని ఒకని హృదయ పరిస్థితి దేవునికి ప్రాముఖ్య మైనది (1పేతురు 3:11,12).

మానవుడు తన చేతులను పని చేయుటకు (1థెస్స 4:11), వ్రాయుటకు (కొలస్స 2:14), కట్టుటకు (మార్కు 14:58), కొట్టుటకు (కీర్తనన 144:1) మొదలైన వాటికి ఉపయోగించును గనుక, ఒకని చేతులు వాని చేష్టలకు సూచనగాయుండును (ఆది 16:2; మత్తయి 6:3; మార్కు 9:43). ఒకని చేష్టలు (క్రియలు) మంచివైనను సరే, చెడ్డవైనను సరే అవి అతని హృదయ స్థితిని బట్టి యుండును. (మత్తయి 12:34, 35; మార్కు 7:20-23). పాపపు అపరాధము గలవారు అపవిత్రమైన చేతులు గల వారుగా చిత్రీకరింపబడ్డారు (యెషయా 1:15; యెహెజ్కేలు 13:18-20); యాకోబు 4:8). ఒకని చేతులు కడుగుకొనుట వాని అపరాధము కడుగబడుటకు సూచనగా చెప్పబడింది (ద్వితీ 21:6-9; కీర్తన 26:2; యాకోబు 4:8). యేసును సిలువ వేయుటలో తాను నిరపరాధి నని చెప్పుటకు సూచనగా పిలాతు తన చేతులు కడుగుకొనెను (మత్తయి 27:24).

బైబిలులో ఒకడు చేతులెత్తి ప్రార్థించు నప్పుడు, తన జీవితం పవిత్రముగా దేవునికి అర్పించునట్లగుపడును. తత్ఫలితముగా అతని ప్రార్థనకు జవాబు లభించును. ఒకడు చేతులెత్తినను, చేతులెత్తక పోయినను, ఒకని చేతులు మురికిగాయున్నను, శుభ్రముగా యున్నను అతని ప్రార్థన దేవునికి వినబడునటలో సందేహము లేదు. ఒకని చేతుల యొక్క శుభ్రతను గాక దేవుడు హృదయము యొక్క శుభ్రతను కోరుచున్నాడు! హృదయములో పాపపు మురికి యుండుట వలన ఒకని ప్రార్థనలు వినబడవు (యెషయా 59:1,2; కీర్తనలు 66:18).

యెషయా ప్రవక్త ఇట్లు వ్రాసాడు: "మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును. మీరు బహుగా ప్రార్థన చేసినను నేను వినను. మీ చేతులు రక్తముతో నిండియున్నవి. మిమ్మును కడుగుకొనుడి. శుద్ధిచేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండా వాటిని తొలగింపుడి" (యెషయా 1:15,16).

పవిత్రమైన చేతులెత్తి ప్రార్థించుట అంటే ఒకడు తన శరీరమును, మనస్సును ఆత్మను పూర్ణముగా దేవునికి సమర్పించుట యని అర్థం, ఒకని చేతులు ఆత్మీయంగా పాపముతో మైలపడియుంటే, క్రీస్తు రక్తములో కడుగుకొనుట వలన అతడు పవిత్రుడగును (ప్రక 1:5).


మానవులు ప్రార్థించునపుడు వారి హృదయాలు, జీవితాలు పవిత్రముగా యుండాలని దేవుడు కోరుచున్నాడు (రోమా 12:1; ఎఫెసీ 1:4). ఒకనికి చేతులు లేకపోయినను వాని జీవితం పవిత్రముగా యుంటే దేవుడతని ప్రార్థనను ఆలకించును! (1పేతురు 3:12).

– కెవిన్ మూర్

# "భోజనము చేయునపుడెల్లా"

## (With Every Meal)

*Royce Frederick*



నీవు భోజనము చేయునపుడెల్లా దేవునికి ప్రార్థింతువా? గాలి, నీరు, ఆహారము మనలను ఈ లోకంలో జీవింపజేస్తాయి. మన ప్రాణం వాటి మీద ఆధారపడి యున్నది. వాటిని సృజించే శక్తి నీకు గాని నాకు గాని లేదు. ప్రాణము, దానిని కొనసాగించే మూలికలు దేవుని నుండి కలిగే ప్రశస్తమైన యీవులు (అపొ. కా. 14:17; 17:28). వీటిననుగ్రహించుచున్న దేవునికి మనం ఎల్లప్పుడు కృతజ్ఞత కలిగి యుండాలి. మన జీవనోపాధిని మనం సంపాదించుకోవచ్చును గాని జీవమును సంపాదించుకోలేము.

మన ప్రభువు 5000 మందికి ఆహారము పెట్టుటకు ముందు ప్రార్థన చేసారు. ఆయన "పచ్చిక మీద కూర్చుండుమని జనుల కాజ్ఞాపించి, ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి ఆ రొట్టెలు విరిచి శిష్యులకిచ్చెను; శిష్యులు జనులకు వడ్డించిరి" (మత్తయి 14:19). ఆయన 4000 మందికి ఆహారము పెట్టక మునుపు కూడా ప్రార్థించెను. "అప్పుడాయన నేలమీద కూర్చుండుమని జన సమూహమునకు ఆజ్ఞాపించి ఆ యేడు రొట్టెలను ఆ చేపలను పట్టుకొని కృతజ్ఞతా స్తుతుల చెల్లించి వాటిని విరిచి తన శిష్యుల కిచ్చెను, శిష్యులు జన సమూహమునకు వడ్డించిరి" (మత్తయి 15:35-36). ప్రభురాత్రి భోజన సమయంలో రెండు సార్లును (మత్తయి 28:26-28), ఆయన లేచిన తరువాత రొట్టె విరుచుటకు ముందును ఆయన ప్రార్థించెను (లూకా 24:30).

కృతజ్ఞతా పూర్వకమైన ఆయన మాదిరిని మనం అనుసరించాలి.

కొందరు దేవునిని సృష్టికర్తగా గౌరవించుట లేదని పౌలు చెప్పాడు: "వారు దేవుని నెరిగియు ఆయునను దేవునిగా మహిమ పరచలేదు. కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు" (రోమా 1:21). "ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచు కొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను" (రోమా 1:24). అంత్య దినములలో కృతజ్ఞత లేని వారుందురని అపో. పౌలు ప్రవచించెను (2 తిమో 3:2). అయితే భూమి మీదనున్న వారందరు అన్న పానములు పుచ్చుకొనుచు ఆయనకు కృతజ్ఞత చెల్లించాలని ఆయన కోచుచున్నాడు (కీర్తన 22:29).

పైకి భక్తి పరులముగా కనబడాలని మనం ప్రార్థించరాదు (మత్తయి 6:5). సరిగదా సిగ్గుపడుచు ప్రార్థించుట మానరాదు (ఫిలిప్పీ 2:15; తిమో 4:12; 2 తిమో 1:7-8,12). పౌలు తుఫానులో చిక్కుకొని, బ్రద్ధలైపోవుచున్న ఓడలో యున్నను "యొక రొట్టె పట్టుకొని అందరి యెదుట దేవునికి కృతజ్ఞతా స్తుతుల చెల్లించి దాని విరిచి తినసాగెను" (అపొ.కా. 27:35). మనము గట్టిగా ప్రార్థన చేయలేని పరిస్థితిలో యుంటే మనం మనస్సులోనే ప్రార్థించవచ్చును. దేవుడు మన మనస్సులోని తలంపులను మాటలను వినగలడు (నెహెమ్యా 2:4-5; 1 సమూ 1:8-18; 1 దినవృత్తా. 28:9; రోమా 8:26-27). మనం భోజనం చేయు నప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము ఆయన సృజించిన వాటిని భుజించుచున్నామని మరచిపోరాదు (1తిమో 4:3).

**-రోయస్ ఫ్రెడరిక్**



# ఎవరు గమనించుచున్నారు?

## (Who is Watching?)

*- Frances Parr*

కొన్ని సంవత్సరముల క్రితము మేము ఒక గ్రామ ప్రాంతములో ఇల్లు కట్టుకొను చున్నాము. ఒక రోజు పనివారంతా వారివారి పనులలో నిమగ్నమై యున్నపుడు మాకు కొంత దూరములో ఉన్న ఒక పొరుగింటాయన మా వద్దకు వచ్చాడు. "నేను ఇక్కడ ఏమి జరుగుతున్నదో చూచుటకు వచ్చాను. నా బైనాక్యులర్లు దీనిని చూచుటకు శక్తివంతముగా లేవు'' అని చిరునవ్వు నవ్వుతూ చెప్పెను.

నీవు ఎవరివైనను, లేక నీవు ఏమి చేయుచున్నను నిన్ను ఎవరో ఒకరు గమనించుచున్నారన్నది నిజమైయున్నది. ఆయన మంచి కార్యములు చేయుటకు ఇతరులను ప్రేరేపించుటకు మనలను ఏ విధముగా వాడుకొనవలెనో దేవుడు సూచించుచున్నాడు.

### అపవాది గమనించుచున్నాడు

మొట్టమొదటిగా సాతాను ఆదాము హవ్వలను ఏదేను వనములో వారిని శోధించుటకు సమయము కొరకు కనిపెట్టుచున్నపుడు జరిగినది. అప్పటి నుండి సాతాను దేవుని ఆజ్ఞలను అనుసరించి జీవించు ప్రజల కొరకు నిద్రపోకుండా యున్నాడు.

సాతాను అపోస్తలులను కనిపెట్టి చూచినాడు. యేసు పేతురును ఈ విధముగా హెచ్చరించి యున్నాడు: "సీమోను, సీమోను, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమల వలె జల్లించుటకు మిమ్మును కనిపెట్టుకొనెను" (లూకా 22:31). యూదా దేవుని కుమారుని ముప్పది వెండి రూకలకు శత్రువులకు అప్పగించుటకు సమర్థుడని సాతాను బాగుగా ఎరిగెను. ఇప్పుడు క్రీస్తు అనుచరులను సాతాను కనిపెట్టుట లేదు అనుటకు ఏమైనా కారణమున్నదా?

బైబిలు అంతటి యందు దేవుని ప్రజలు ఆయా సమయములందు గమనింపబడిరి అనుటకు అనేక ఉదాహరణలు గలవు. ఎస్తేరు గ్రంథములో మొర్దెకై యూదుడైనందున హామాను అతనిని గమనించి అతడు హామానుకు నమస్కరించనందువలన మొర్దెకైను అసహ్యించుకొని మొర్దెకైను చంపుటకు ప్రణాళికను వేసెను. ఆ ఉద్దేశము నెరవేరలేదు. కాని మొర్దెకై బదులు హామాను ఉరి తీయబడెను.

## ప్రజలు గమనించుచున్నారు.

దానియేలు మరియు అతని స్నేహితులు ప్రతిమకు నమస్కరించుమనే ఆజ్ఞకు లోబడుటకు బదులుగా వారు నిజ దేవునికి ప్రార్థించిరి. సింహముల గుహగాని, భయంకరమైన అగ్నిగుండము గాని వారికి హాని కలుగజేయలేదు. ప్రతీసారి హెబ్రీయులైన ఈ ప్రజలు దేవుని యందు నమ్మికయుంచుట వలన, ఆ రాజులు విశ్వాసులుగా మారిరి.

యేసు వెళ్ళిన ప్రతిచోట ప్రజలు ఆయనను గమనించుచుండిరి. కొందరు ఆయనను ఎలాగైనను పట్టుకొనవలెనని చాలామంది ఆయన ప్రతి కదలికను జాగ్రత్తగా గమనించుచుండిరి. చాలామంది జన సమూహము ఆయనను గూర్చి తెలిసి కొనవలెనని కోరిక కలిగియుండిరి. "నన్ను చూచిన వాడు నా తండ్రిని చూచియున్నాడని" యేసు చెప్పెను (యోహాను 14:9). యేసు శాంతము, దయ, ప్రేమ గలవాడు మరియు ప్రతీ ఒక్కరికొరకు జాగ్రత్త వహించినవాడు. ఆయనను అనుసరించువానికి ఈ లోక మందు మంచి జీవితము, పరలోక మందు నిత్యజీవమును అనుగ్రహిస్తానని వాగ్దానము చేసెను.

యేసు చనిపోయి, తిరిగిలేచి పర లోకమునకు ఆరోహణమయిన తరువాత అపోస్తులులు ఆయన మానవుల కొరకు చేసిన గొప్ప కార్యమును గూర్చి ప్రచురించుచుండిరి. వారి జీవితము, వారి బోధలు అనేక మంది రక్షణ పొందుటకు దోహద పడినవి.

## క్రైస్తవులు గమనించబడాలి

క్రైస్తవులు గమనించబడవలెనని యేసు కోరుచున్నాడు. ఆయన కొండమీద ప్రసంగములో (మత్తయి 5వ అధ్యా) ఈలాగు చెప్పుచున్నాడు: "మీరు లోకమునకు వెలుగై యున్నారు". క్రైస్తవుని వెలుగు యొక్క ఉద్దేశమే మనగా ప్రకాశింపబడుట మాత్రమే గాక పరీక్షింప బడవలెను. "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోక మందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి ఎదుట మీ వెలుగును ప్రకాశింపయుడి" అని ఆయన చెప్పెను.

అవిధేయులైన భర్తగల స్త్రీకి పేతురు ఈ విధముగా సలహా ఇచ్చుచున్నాడు. "స్త్రీలారా మీరు మీ స్వపురుషులకు లోబడి యుండుడి. అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ ప్రవర్తన చూచి వాక్యము లేకుండనే తమ భార్యల (1పేతు 3:21) నడవడి వలన రాబట్టబడ వచ్చును."

## మంచి మాదిరి అవసరము

ప్రస్తుతము మనము అనేక మాదిరికర మైన కార్యములను గూర్చి వినుచున్నాము. చాలా కాలము నుండి తల్లిదండ్రులు వారి

పిల్లలకు క్రమశిక్షకులుగా యుండుట కంటే వారితో స్నేహితులుగా ఉండుట మంచిదని నమ్ముచున్నాము. పిల్లలను మంచిగా పెంచుట అనునది ప్రశ్నార్థకమైయున్నది. తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి మాదిరిగా యుండవలసిన అవసరతను వారు గుర్తించాలి.

పౌలు తిమోతియొక్క మరియు అవ్వ యొక్క మాదిరిని పొగడుచున్నాడు. 2తిమోతి 1:5లో పౌలు ఈలాగు వ్రాయు చున్నాడు: "ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను, నీ తల్లియైన యూనీకేలోను వసించెను. అది నీయందు సహా వసించు చున్నది. దీనిని నేను రూఢిగా నమ్ము చున్నాను."

తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచుటలో పొరపాట్లు చేసినప్పటికి, వారు మరి శక్తివంతముగా వారిని ప్రభావితం చేయాలి. పాత నిబంధన గ్రంథములో దావీదు యొక్క పాపములు ఎన్నో అందరు గమనించగల్గునట్లు లిఖింపబడి యున్నది. కాని నిజానికి అతడు ఎల్లప్పుడు నిజదేవుని వెంబడించినవాడని మనము జ్ఞాపకము చేసికొనవలెను. అతని కుమారుడైన సొలోమోను, అతని వంశీకుడైన యెహోషాపాతు ఆయన మాదిరిని అనుసరించారు. గనుక వారు శ్లాఘించబడినారు. I రాజు 9:4 మరియు 2 దిన వృత్తా 17:3 ఈ సత్యాన్ని రూఢి పరచుచున్నది.


## నీ మాదిరి యెట్టిది?

క్రైస్తవులకు క్రీస్తు మాదిరియైనట్లయిన మనము ఇతరులచే ప్రేరేపించ బడుదుము. అదే సమయంలో మనము మాదిరిగా యుందుము. ఆత్మలను వెదుకుటలో మన మాదిరి వారిని ప్రేరేపించు చున్నదా? లేక నిరుత్సాహ పరచు చున్నాదా?

ఈ మధ్య నేను ఒక స్నేహితురాలికి ఒక సమాచారము పంపితిని. ఆమె యొక్క భక్తి, ప్రభువు పనికై ఆమె పడు ప్రయాస నన్ను ప్రేరేపించినది అని వ్రాసితిని. ఆమె చాలా ఆశ్చర్యపడినది. ఏ ఒక్కరికీ తాను ప్రేరణగా యున్నట్లుగా తాను గమనించలేదు.

"సహోదరులారా, మీరు ప్రేమయందు మరి ఎక్కువగా అభివృద్ధి చెందవలెననియు, సంఘమునకు వెలుపటి వారి యెడల మర్యాదగా నడుచుకొనుచు మీకేమియు కొదువ లేకుండునట్లు మేము మీకాజ్ఞాపించిన ప్రకారము పరుల జోలికి పోక, మీ సొంత కార్యములను జరుపుకొనుట యందును మీ చేతులతో పని చేయుట యందును ఆశ కలిగి యుండవలెననియు మిమ్మును హెచ్చరించు చున్నాము (1 థెస్స 4:11, 12).

-ఫ్రాన్సిస్ పార్



# క్రీస్తు యొక్క రెండవ రాకడ

## (The Second Coming of Christ)

-Joshua Gootam

క్రీస్తు సిలువపై చనిపోయెనని సమాధి చేయబడెనని బైబిలు విపులముగా బోధించు చున్నది. అయితే ఆయన సమాధి నుండి తిరిగి లేచెనని, పరమందున్న తండ్రియొద్దకు ఆరోహణుడైన రీతిగానే ఆయన తిరిగి వచ్చునని కూడా అది బోధించుచున్నది (1 కొరింథీ 15:1-4; అప.కా. 1:9-11). తాను సమాధి నుండి లేతునని, మరల వత్తునని క్రీస్తే బోధించెను కూడ (మత్తయి 20:17-19; యోహాను 14:1-3).

క్రీస్తు మరల వచ్చుటను గూర్చి అనేక సిద్ధాంతములున్నవి. అసలు ఆయన సిలువపై చనిపోలేదని కూడ కొందరు చెప్పేవారున్నారు. మరికొందరు ఆయన చనిపోయినప్పుడు చనిపోయాడు అంతే, అనిచెబుతారు. అది నిజమే అయితే సహజంగానే ఆయన తిరిగి రాడు.

కాని క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానములను శంకించుట, లేఖనములలో లిఖించబడిన దైవ రికార్డును శంకించుటయే యగును. అలాగ శంకించ వలసివస్తే ఒకని ముందున్న వాస్తవములను తిరస్కరించుటయే యగును. బైబిలు దేవుని ఆత్మావేశముచే లిఖించబడిన గ్రంథమని, అది ప్రభువు యొక్క మరణ సమాధి పునరుత్థాన ములను గూర్చిన సత్యాన్ని ప్రకటించుచున్న దనే భావముతో ఈ వ్యాసము వ్రాయబడుచున్నది. అంతే కాదు క్రీస్తు మరల వచ్చుచున్నాడని మనము నమ్ముచున్నట్లు అని కూడ దాని భావమై యున్నది.

అయితే క్రీస్తు మరల ఎప్పుడు వచ్చును? ఆయన సమాధినుండి తిరిగిలేచి ఇంచుమించు రెండు వేల సంవత్సరములై పోయింది గనుక ఆయన ఇక రాడని కొందరు తలస్తారు. అపొస్తలులు, మొదటి శతాబ్దపు క్రైస్తవులు కూడ వారి కాలమందే ఆయన వచ్చునేమోయని ఎదురు చూచారు. అయితే ఆయన వారి కాలమందు కూడ తిరిగి రాలేనందున వారి నిరీక్షణ వ్యర్థమాయెనా? కానేకాదు. ప్రభువునకు వెయ్యి సంవత్సరములు ఒక దినమువలెను, ఒక దినము వెయ్యి సంవత్సరములువలెను ఉండునని మనము జ్ఞాపకముంచు కోవాలి (2పేతురు 3:10). సరిగదా ఆయన ఇప్పుడు వచ్చినను, ఎప్పుడు వచ్చినను సరే నిత్యత్వముతో పోల్చితే అది బహు స్వల్పకాలమే. ఆయన త్వరలో వచ్చునని చెప్పుచున్నప్పుడు ఆయన ఇప్పుడైనా రావచ్చును లేదా కొన్ని సంవత్సరముల తరువాతైనా రావచ్చును. క్రీస్తురావడానికి ఒక లక్ష సంవత్సరములు పట్టినను మనం ఆయన త్వరలో వచ్చుచున్నాడని చెప్పవచ్చును. ఆయన ఎల్లప్పుడు ఉన్నవాడు, ఎల్లప్పుడు ఉండును. ఆయ1న రాకను గూర్చి మనం చెప్పునప్పుడు నిత్యసత్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెప్పాలి.

పేతురు తన కాలమందు ఇట్లు చెప్పాడు "అంత్య దినములలో అపహాసకులు అపహసించుచు వచ్చి, తమ స్వకీయదురాశల చొప్పున నడచుకొనుచు, ఆయన రాకడను గూర్చిన వాగ్ధానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమునయున్నట్లు నిలిచి యున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను. ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండె ననియు నీళ్ళలో నుండియు, నీళ్ళ వలనను సమకూర్చ బడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్ళ వలన అప్పుడున్న లోకము నీటి వరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తి హీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువ చేయబడి నవై అదే వాక్యము వలన భద్రము చేయబడి యున్నవి. ప్రియులారా, ఒక సంగతి మరచి పోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరములు వలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినము వలెను ఉన్నవి. కొందరు ఆలస్యమని యెంచుకొను నట్లు ప్రభువు తన వాగ్ధానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింప వలెనని యిచ్ఛయింపక, అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గల వాడై యున్నాడు" (2పేతురు 3:3-9).

ప్రభువు ఇంకా రాలేదు గనుక ఇక ఆయన రాడని ఊహించిన వారు ఆ రోజుల్లోనే లేకపోలేదు. జల ప్రళయమును గూర్చి పేతురు వారికి జ్ఞాపకం చేసాడు. జల ప్రళయం కలుగునని చెప్పిన వాక్యమే క్రీస్తు మరల వచ్చునని, ఈ భూమి అగ్నితో అంతమగునని చెప్పుచున్నది. నేడు హేళన చేయుచున్న భక్తిహీనులు ఈ హెచ్చరికను గమనించుకోవాలి.

ప్రభువు యొక్క రెండవ రాకడను గూర్చి మరింత విపరీతముగ చెప్పేవారు లేక పోలేదు. ప్రభువు మరుక్షణంలోనే విచ్చేయ నున్నట్లు వారు చెబుతారు. ఆయనను ముఖాముఖిగా చూచుటకు గొప్ప ఆసక్తి గల వారమని కూడ వారు చెబుతారు. అయితే అట్టివారు బైబిలులో కనబడని సంఘములలో యుందురు. మానవ కల్పిత నామములను ధరింతురు, అబద్ధ బోధలు చేయుదురు, మరియు బైబిలుకు వ్యతిరేకమైన సంగతులను ఆరాధనలో చేస్తారు. వారున్నస్థితిలోనే ప్రభువు వస్తే ఆయనను ఎదుర్కొనలేని వారు వీరే. ఆయనను ఎదుర్కొనడానికి మేము సిద్ధముగా యున్నామని వారు అనుకొంటారు గాని, నిజానికి వారు సిద్ధముగా లేరు. ప్రభువు వలన అంగీకరించబడడం అట్లుంచి, వారు తిరస్కరించ బడ్డారు.

ప్రభువు మన జీవితకాలంలో గాని, మనం వెడలిపోయిన తరువాత గాని రావచ్చును. గాని ఆయన వస్తే ఆయనను కలసికొనడానికి సిద్ధముగా యున్నామా? ఆ గొప్ప దినము కొరకును, దాని తరువాత జరుగు గొప్ప తీర్పు కొరకును సిద్ధపడవలసిన సమయం యిదే.

– జాషువా గూటం

# అన్నిటికంటె భయపడవలసిన ఘడియ

**("Of all Hours fear but one")**

*- Mac Layton*



ఫ్రాన్స్ దేశమందలి క్లూనీ నగరంలో సూర్యునిపై ఆధారపడి పనిచేసే ప్రాచీనమైన గడియారపు గోడపై జ్ఞాపకార్థమైన ఆ మాటలు వ్రాయబడినవి. అన్నిటికంటే భయపడవలసిన ఘడియ ఒకటి ఉన్నది. ప్రతి వ్యక్తి తాను జీవించిన జీవితాన్ని ముగింపజేసి తన గమ్యాన్ని చేరే ఆఖరి సమయం ఒకటున్నది. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును దేవుడు నిర్ణయించి యున్నాడు. (అ.కా. 17:31). ప్రతి పనిని తలంపును గూర్చి వ్రాయబడిన నీ జీవితమును గూర్చిన గ్రంథమొకటి దేవుని వద్ద యున్నది. "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే దేహముతో జరిగించి వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2కొరింథీ 5:10, ప్రక 20:11-15).

ఆఖరి తీర్పు దినమునకు మనం సిద్ధపడవలెనని బైబిలు విశదముగ తెలియ జేయుచున్నది. అది తప్పదు అది ఎవడును మార్పు చేయలేనిది. ఖచ్చితమైన దినమునై యున్నది. దాని నుండి ఎవరునూ తప్పించు కొనలేరు. తీర్పు నిమిత్తమై మనుష్య కుమారుని యొద్దకు జనములు పోగు చేయబడుదురు. (మత్తయి 25:32). పాపులు అవిశ్వాసులైన క్రైస్తవులు, క్రీస్తు వెలుపల వుండి నైతిక జీవితమును జీవించిన వారు, కొరాజీనా, బేత్సయిదా, యెరూషలేము. మాస్కో లేక వాషింగ్టన్ నగరాలు గాని ఎవరైనను ఆఖరి తీర్పు కొరకు అక్కడ ఉండవలెను. (రోమా 14:10). అది వ్యక్తి గతమైనది. గొప్ప తేజస్సు కల్గిన సింహాసనము ఎదుట నీవు ప్రత్యక్షం కావలసిన సమయం వచ్చినప్పుడు నీ జీవితాన్ని కనబరచునట్టి ఒక ప్రకాశమైన కాంతి నీ మీద ప్రసరింపబడుతుంది. (1 కొరింథీ 3:13). అప్పుడు నీకు నీవే క్రీస్తుకు

విధేయుడవగుటకు, ఆయన రాజ్యమును మొదట వెదుకుటకు నీవు విఫలుడవైన పక్షంలో ఆ నేరాన్ని సమాజం పై గాని, వేషధారులైన సంఘ సభ్యులపై గాని, వ్యతిరేకముగా నున్న పరిస్థితులపై గాని మోపడానికి నీకు అవకాశం లేదు.

## గ్రంధాలు విప్పబడును

లేఖనములు ఈలాగు బోధించు చున్నవి. రాబోవు తీర్పు సంపూర్ణమైనట్టిదై యున్నది. "గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునపుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును (ప్రసంగి 12:14). మనమెవనికి లెక్క చెప్పవలసి యున్నదో ఆయన కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా యున్నది (హెబ్రీ 4:13). పరలోక మందున్న దేవుని కంటికి కనబడకుండదాగ గలవడెవడైనను లేడు. (యిర్మి 23:23,24). మానవ సామర్థ్యము దేవుని దృష్టిలో వ్యర్థము. క్రీస్తు రుధిర తరంగములో నీ పాపములు కడుగబడినవా? దేవుని చిత్తమున కనుగుణ ముగ నీ జీవితము జీవించితివా యనునవే యిక్కడ ప్రధానాంశాలు. సంపూర్ణమైన స్థాయిలో తీర్పు జరగును. క్రీస్తు చనిపోయిన నాటి నుండి మానవులందరికి ఆయన సువార్త ప్రకారము తీర్పు జరుగును (రోమా 2:16). నీకు పాత నిబంధన ప్రకారము తీర్పు తీర్చబడదు. మానవుని చేత వ్రాయబడిన విశ్వాస ప్రమాణ పుస్తకముల ద్వారా గాని, చట్టం ద్వారా గాని మానవ సమావేశాల ద్వారా గాని తీర్పు జరుగదు. ఇక్కడ మనం చదువుచున్నట్లు ఆ దినాన క్రొత్త నిబంధన చదువబడును. మార్కు 16:15-16 అక్కడ ఉన్నది. యాకోబు 1:27 అక్కడ వున్నది. 1కొరింధీ 16:1-2 అక్కడ వున్నది. రోమా 12:1-2 అక్కడ ఉన్నది. యేసు చెప్పెను: "నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). ఓ తండ్రీ నీ చిత్తమును జరిగించి తినని ఆ దినాన నీవు చెప్పాలంటే ఈ దినముననే నీవు దేవుని చిత్తమునకు లోబడుట ఎంత వివేకము!

## ఆశ్చర్యాన్ని కలిగించేదినమది

తీర్పు దినము ఆశ్చర్యాన్ని కల్గించే దినమని యేసు సెలవిచ్చెను (మత్తయి 7:22-23). 1. ఆశ్చర్యం కల్గించే విషయమే మంటే ఆ దినాన క్షమాపణ లేదు. ఆనాడు మనం చెప్పే అవివేకమైన సాకులు దేవుని ఉగ్రతకు దారి తీస్తాయి. దీని విషయంలో రెండు మార్గములు లేవు. విధేయుడవై నిత్య రక్షణ పొందుట గాని లేక అవిధేయుడవై నిత్య శిక్ష పొందుట గాని ఈ రెండులో ఏదో ఒక్కటే సాధ్యము. 2. మానవ కల్పిత సంఘాలను దేవుడు అంగీకరింపడనునది ఆశ్చర్యకరమైన విషయం. మన ప్రభువు స్పష్టముగా చెప్పెను: "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి

మొక్కయు పెల్లగింపబడును" (మత్త 15:13). దేవుని వాక్యములో లేని సంఘాలలో వేల కొలది ప్రజలు తమ జీవితాలను గడుపుట ఎంత విషాదము! దేవుని చిత్తమునకు విధేయుడవై యుండాలి. "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అని ఆ దినాన ఆయన చెప్పును (మత్త 7:21-23). 3. యితరులు చేసిన కార్యములను బట్టి మనకు తీర్పు తీర్చబడదు. యిది మరొక ఆశ్చర్యకరమైన సంగతి. భార్య రక్షణ పొందితే భర్తకు, భర్త రక్షణ పొందితే భార్యకు ఇది వర్తించదు. తల్లిదండ్రులు పొందిన రక్షణను వారి పిల్లలు వారసత్వముగ పొందలేరు. ప్రతివానికి తాను జరిగించిన క్రియల చొప్పున తీర్పు తీర్చబడును (రోమా 14: 10-12). చాలా మంది క్రైస్తవులు ప్రభువు పనిలో నమ్మకముగ పాల్గొనకుండ సంఘ సభ్యత్వమే రక్షింప గలదని అభిప్రాయ పడుచున్నారు. నీవు దేవుని పనిలో విశ్వాసముతో పాలు పొందని యెడల తీర్పు తీర్చు న్యాయాధిపతి యెదుట నీవు వ్యర్ధుడవుగా కనబడుదువు. 4. మన నీతి క్రియలను బట్టి దేవుడు మనకు తీర్పు తీర్చుడనునది ఆశ్చర్యం కలిగించేది. ఫేలిక్సు వంటి వారు వారికి సమయమైనప్పుడు క్రైస్తవుడగుట కొరకు ఆలోచించుచున్నారు. (అ.కా. 24:25). సువార్తకు విధేయుడగుట కొరకు మంచి క్రైస్తవ జీవితము జీవించుటకు, మంచి సమయం కొరకు ఎదురు చూస్తు వాటిని కార్యరూపంలో పెట్టకపోయిన యెడల తీర్పు సమయంలో అది నీకు పెద్దప్రమాదము కాగలదు (యాకోబు 2:14-26).

## మూడు తీర్పులు

ఆఖరి దినం చివరిలో మూడు తీర్పులు వెలువడును.

1. "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" (మత్త 7: 21-23) అని క్రీస్తు సువార్తకు లోబడని వారితో చెప్పును.
2. "మిమ్మును ఎరుగను (మత్త 25:12). ఒకసారి సిద్ధపడి ఆరిపోయిన దివిటీలు పట్టుకొనిన వారికివ్వబడిన తీర్పు.
3. "నీ యజమానుని సంతోషములో పాలు పొందుము'' (మత్త 25:21). నమ్మకమైన మంచి దాసులు వినునట్టి ఆనందదాయకమైన మాటలు.


## నీవు సిద్ధముగ నున్నావా?

నా స్నేహితుడా నీవు ఎలా ఉండాలని కోరుకుంటున్నావు? తీర్పులో దేవునిని కలుసుకొనుటకు సిద్ధపడియున్నావా లేదా? ఏదో దినాన సిద్ధపడాలని అనుకొను చున్నావా? దేవునిని కలుసుకొనుటకు ఇప్పుడే సిద్ధపడి ఉన్నావా? దేవుడు నిన్ను ప్రేమించి తన అద్వితీయ కుమారుడు నీ కొరకు చనిపోవునట్లు ఆయనను పంపెను (యోహాను 3:16). ఆయన రక్షణ మార్గాన్ని యిచ్చెను. విశ్వసించి పాపముల విషయమై మారుమనస్సు పొంది (లూకా 13:3) క్రీస్తు

ప్రభువని ఒప్పుకొని (రోమా 10:10) బాప్తీస్మములో పాపక్షమాపణ కొరకు ఆయనతో కూడా పాతి పెట్టబడవలెను (అ.కా. 2:38, రోమా 6:3-4). విధేయుడ వైతే దేవుడు నిన్ను సంఘముతో చేర్చును (అ.కా. 2:47). ఆయన పనిలో నమ్మకమైన జీవితాన్ని నీవు జీవించినట్లయితే గొప్ప సంతోషముతో తీర్పు దినాన ప్రభువును కలిసికొనగలవు.

సృష్టికర్తను కలిసికొనుటకు జీవితంలో సిద్ధపడి ఉండుటయే నీ యొక్క గొప్ప బాధ్యత. ఈ దినం దూరంగా లేదనునది ఆశ్చర్యం కలిగించే సత్యం. రహదారిపై నీ ప్రయాణంలో తరువాత మలుపు వద్ద మరణాన్ని ఎదుర్కొన బోతున్నావు. “రాత్రి చాలా గడచి పగలు సమీపముగా నున్నది”. (రోమా 13:12). అక్కడ దేవునితో కలిసి ఉంటావు. రాబోయే గొప్పదినానికి నిన్ను సిద్ధపరచడానికి క్రీస్తు సంఘాలు ఎదురుచూస్తున్నాయి.

-మేక్ లేటన్



# కుటుంబ విలువలు ప్రాముఖ్యమా?

## (Are Family Values Important?)

Hardeman Nichols




కుటుంబ విలువలను గూర్చి అందరు, చివరకు రాజకీయ వేత్తలు కూడ నేడు మాట్లాడు చున్నారు. ఈ సంగతులు రాజకీయాలలోనికి రాకూడదని కొందరంటారు. ఈ అంశమును గూర్చి చాల వాడిగా వేడిగా చర్చించుకోవచ్చు.

అనేకులు కుటుంబ విలువలను గూర్చి ప్రాముఖ్యముగా ఆందోళన చెందుచున్నారనుట నిర్వివాదాంశము. అందరు ఈ విషయంలో ఆసక్తి కలిగియుండాలి. రోజులు మారాయి. గనుక కుటుంబ విలువలు మారాలనే వారు లేక పోలేదు. అయితే అట్టి వారు కోరే మార్పులను బట్టి సమాజము యొక్క నైతిక స్థాయి పతనమవుతుంది.

మానవులందరు దేవుని స్వరూపమున చేయబడినవారే. "యెహోవాయే దేవుడని తెలిసి కొనుడి. ఆయనే మనలను పుట్టించెను; మనము ఆయన వారము. మనము ఆయన ప్రజలము. ఆయన మేపు గొర్రెలము" (కీర్త 100:3). మనం దేవుని బిడ్డలము గనుక, మన జీవితాలకు నియమాల నేర్పరచే హక్కు ఆయనకే యున్నది.


దేవుడు ఏర్పాటు చేసిన మూడు మన స్థలలో మొదటిది కుటుంబము. కుటుంబ విలువల మార్పు కోరుచున్న తననాటి మత గురువులతో యేసు ఇట్లు వాదించారు; 16 పరిసయ్యులు ఆయనను శోధింపవలెనని ఆయన యొద్దకు వచ్చి - ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడుగగా - ఆయన సృజించిన వాడు ఆది నుండి వారిని పురుషునిగాని స్త్రీని గాను సృజించెననియు, ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరు గాక ఏక శరీరముగా ఉన్నారు. గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచ కూడదని చెప్పెను" (మత్త 19:3-7). దేవుని కుమారుడిచ్చిన సూత్రమే ప్రతి కుటుంబ సూత్రమై యుండాలి.

బైబిలు ప్రకారము దేవుడొక పురుషునికి ఒకే స్త్రీని సృష్టించి వారు జీవితాంతము వర ఏకమై యుండాలని నిర్ణయించెను. ఈ సుత్రాన్ని బట్టి బహుభార్యలను/భర్తలను కలిగి యుండుట నిషేధించబడింది. అట్లే స్వలింగ సంపర్కము కూడ నిషేధించబడింది. ఏ చిన్న కారణానికైనా పరిత్యాగ పద్ధతిని కూడ యేసు నిషేధించారు. "వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడె వ్యభిచారము చేయుచున్నాడనియు, విడనాడబడిన దానిని పెండ్లి చేసుకొను వాడు వ్యభిచారము చేయుచున్నాడని" ఆయన చెప్పెను (మత్తయి 19:9).


విడనాడబడిన వారిని అనాథలను ఇబ్బంది పెట్టే వారిని దేవుడు గమనిస్తారు. బైబిలు ఇట్లు చెప్పుచున్నది. ''తన పరిశుద్ధాలయమందు దేవుడు తండ్రి లేని వారికి తండ్రియు విధవరాండ్రకు న్యాయ కర్తయేనై యున్నాడు. దేవుడు ఏకాంగులను సంసారులుగా చేయువాడు. ఆయన బంధింప బడిన వారిని విడిపించి వారిని వర్ధిల్ల జేయువాడు" (కీర్తన 68:5,6). మరల దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది. "పేదలకును తలి దండ్రులు లేని వారికిని న్యాయము తీర్చుడి. శ్రమ గల వారికిని దీనులకును న్యాయము తీర్చుడి. దరిద్రులను నిరుపేదలను విడిపించుడి. భక్తిహీనుల చేతిలో నుండి వారిని తప్పించుడి" (కీర్తన 82:3-4).

కుటుంబ విలువలు, విలువైనవి. వాటిని క్షణమాత్రముండు వినోదములకు, భౌతిక ఆనందము కొరకు అమ్మివేయరాదు. కుటుంబ విలువలు నీకు విలువైనవా?

- హార్డిమన్ నికల్స్



# దేవుని కనుగొనాలి
## (We Should Seek after God)



ఈ రోజుల్లో ఏదైనా పట్టణములలో గమనిస్తే ప్రజలు దేనికో దానికి తడవులాడుచున్నట్లు కనబడుచున్నది. వారు దేని కొరకు తడవులాడుచున్నారో వారికే తెలియదు. అయితే మానవుడు ఈ లోకంలో జన్మించి, జీవించి తన జీవిత ధ్యేయాన్ని తెలిసికోలేక పోవడం దురదృష్టకరం.

జ్ఞానియైన సొలొమోను తన జీవిత ధ్యేయానికి జవాబును కనుగొనాలని ప్రయత్నించాడు. అతడిట్లన్నాడు. ఆకాశము క్రింద మనుష్యులు ఏమి చేసి మేలు అనుభవింతురో చూడవలెనని తలంచి... గొప్ప పనులు చేయబూను కొంటిని, నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్షతోటలు నాటించుకొంటిని, సకల విధములైన ఫల వృక్షములు నాటించుకొంటిని, చెరువులు త్రవ్వించుకొంటిని. అందరికంటే ఎక్కువగా పసుల మందలును, గొర్రెల మందలను సంపాదించుకొంటిని... గాని నేను నిదానించి వివేచింపగా అవన్నియు వ్యర్థమైనవిగాను, గాలికి ప్రయాసపడినట్టుగాను అగుపడెను" అని సొలోమెను చెప్పెను (ప్రసంగి 2:1-11).

మరల అతడిట్లన్నాడు: "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే. దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడచు చుండవలెను. మానవ కోటికి ఇదియే విధి" (ప్రసంగి 12:13).

దేవుడు మానవుని ఒక సంకల్పము చొప్పున, ఒక ప్రయోజనము కొరకు సృజించెను. "God had a plan and purpose for man's life here on Earth". అందువల ననే ఆయన మానవుని తన స్వరూపమందు తన పోలిక చొప్పున చేసెను.

సొలొమోను రాజు చేసిన పరిశోధన లో, ఇహ సంభంధమైన సంగతులలో మానవుని జీవిత ధ్యేయం నెరవేరదని గ్రహించాడు. ఈ లోక ధన సంపత్తిని సమకూర్చు కొనుట వలన అది అతని జీవమునకు మూలము కాదని గ్రహించాడు. "ఒక మనుష్యుడు లోకమునంతయు సంపాదించు కొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్య గలడు?" అని అందుకే యేసు ప్రభువు బోధించారు (మత్తయి 16:26). మనం ఎంత ధనాన్ని, పలుకుబడిని ఈ లోకంలో సంపాదించినా, మన జీవితంలో దేవుడు లేకపోతే అదంతా వ్యర్థమే.

అపొ. పౌలు ఏథెన్సు పట్టణస్థులకు నిజదేవుని గూర్చి బోధిస్తూ ఆయనే జగత్తును అందలి సమస్తమును చేసాడని చెప్పాడు. "మరియు యావద్భూమి మీద కాపుర ముండుటకు ఆయన యొకని నుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి వారు ఒక వేళ దేవుని తడవులాడి కనుగొందురేమోయని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను" అని చెప్పాడు (అపొ. కా. 17:26-27). మానవుని జీవిత ధ్యేయం యిదే... అతడు దేవుని కనుగొనాలి. ఆయనను వెదకాలి.

మానవుడు సహజంగా భక్తిపరుడే. ఆయా పట్టణాలలోను పల్లెలలోను మనకు కనబడుచున్న గుళ్ళు, గోపురాలు, ధ్వజస్థంభాలు, ఆలయాలు, మందిరాలు వగయిరా అన్నీ మానవ సహజ తపనను వ్యక్త పరచు చున్నవి. ఏథెన్సు పుర ప్రజలు కూడా వారికి తెలిసినన్ని దేవుండ్లకు బలిపీఠములను నిర్మించిన తరువాత, ఇంకా తెలియబడని దేవునికని కూడా ఒక బలి పీఠమును కట్టారు. మానవుడు భక్తి పరుడే అయినను అతడు నిజదేవుని యందు భయభక్తులు కలిగి యుండుట అత్యవసరం.

"నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు

ధన్యులు, వారు తృప్తి పరచబడుదురు" అని యేసుప్రభువు బోధించారు (మత్తయి 5:6). మానవునికున్న ఆధ్యాత్మిక ఆకలి దప్పికల వలన అతడు దేవుని వెదకాలి. వెదుకుతాడు. మానవుడు ఈ ఆకలి దప్పికలతో సృజింప బడ్డాడు. అతనికి నిజదేవుని గూర్చి బోధింప బడకపోతే, తానే ఒక దేవుణ్ణి సృజించు కొంటాడు. తన సృష్టాన్నే సృష్టికర్తలా ఆరాధిస్తాడు!! యిది విపరీతం.

మానవునికున్న అంతరాత్మను బట్టి మానవుడు దేవుని గూర్చిన తృష్ణను కలిగి యుంటాడు. ఈ సృష్టిలోయున్న జీవరాసులన్నిటి వలె గాక మానవుడొక్కడు మాత్రమే అంతరాత్మను, లేక మనస్సాక్షిని కలిగి యున్నాడు. అది అతన్ని మంచి చేయుటకే ప్రోత్సహమిస్తాది. అపో. పౌలు ఇట్లు చెప్పాడు. "ధర్మశాస్త్రము లేని అన్య జనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మశాస్త్రము లేని వారైనను తమకు తామే ధర్మశాస్త్రమై నట్టున్నారు. అట్టి వారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చు చుండగను వారి తలంపులు ఒకదాని మీద ఒకటి తప్పువేూపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను ధర్మశాస్త్ర సారము తమ హృదయములందు వ్రాయబడినట్టు చూపుచున్నారు" (రోమా 2:14-15). మానవుని తత్వాన్ని బట్టి, అతని అంతరాత్మను బట్టి అతడు దేవుని వెదకు వాడై యున్నాడు.

దేవుడు తప్పిపోయినందున మనం దేవుని వెదకడం కాదు, మానవుడే తప్పి పోయినందున అతడు దేవుని వెదకాలి. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాదు. మానవునికి కనబడ కుండా దేవుడు ఎక్కడో దాక్కోవడం లేదు. సరిగదా మానవుని దోషములు మానవునికీ దేవునికీ అడ్డముగా వచ్చాయి. అతని పాపములు ఆయన ముఖాన్ని మనకు మరుగు పర్చాయని బైబిలు బోధించుచున్నది (యెష 59:1-2).

దేవుని శాసనాన్ని మానవుడు ఉల్లంఘించుట తోడనే అతనికి శిక్ష విధించ బడింది. దేవుని సన్నిధి అతనికి బహిష్కరించ బడింది. దేవుడు తన స్వరూపమందు, తన పోలిక చొప్పున చేసి అతన్ని ఆయన శాసనా నికి బద్ధునిగా చేసారు. గాని మానవుడు దాన్ని ఉల్లంఘించాడు. దేవుడు మానవుని పాపిగా చేయలేదు. పాపము చేయునట్లు అతనిని ప్రోత్సహించలేదు కూడ. మానవుణ్ణి దేవుడు ఆదిలో పరిపూర్ణునిగా చేసారు. అతనికి మంచి చెడుల ఎంపిక శక్తినిచ్చి చేసారు. అతడు తన స్వేచ్ఛాను సారంగా మంచినిగాని,

చెడును గాని ఎంచుకోవచ్చు. దేన్ని ఎంచు కొనినా దాని ప్రతిఫలం అతడు అనుభవిస్తా డని అతనికి తెలియజేయబడింది. దురదృష్ట వశాత్తు మానవుడు పాపాన్ని ఎంచుకొన్నాడు. అందువలన "నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యధార్థ వంతుడవుగా ఉంటివి"యని దేవుని వాక్యం చెబుతున్నది (యెహెజ్కే 28:15).

మానవుడు పాపమును ఎంచుకొంటే కలిగే పర్యవసానం అతనికి వివరించబడింది. "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును నీవు తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని (దేవుడు) నరునికాజ్ఞాపించెను" (ఆది. కా. 2:17). ఇక్కడ దేవుడు చెప్పిన చావు ఆత్మీయమైనది. ఆదాము హవ్వలు పాపము చేసిన నాటి నుండీ దేవుని నుండి ఎడబాసిరి. "పాపము చేయువాడే మరణము నొందునని", పాపము వలన వచ్చు జీతము మరణమని అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు నందు నిత్య జీవమని బైబిలు బోధించుచున్నది (యెహెజ్కే 18:20; రోమా 6:23). పాపము చేసినవారు అపరాధముల చేతను పాపముల చేతను చచ్చిన వారని అపో. పౌలు ఉపదేశించాడు (ఎఫెసీ 2:1,5).

పాపము వలన దేవుని నుండి మానవుడు వేరు చేయబడ్డాడు. పాపము వలన దేవునికీ మానవునికీ ఎడబాటు సంభవించింది. యిదే ఆత్మీయ మరణం. పాపము చేయువాడు నిరీక్షణ లేనివాడును, లోకమందు దేవుడు లేనివాడైయుండి క్రీస్తుకు దూరస్థుడై యుంటాడు (ఎఫెసీ 2:12). యిదెట్లు సంభవించినది? యెషయా ఇట్లు చెప్పుచున్నాడు. "రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచ కాలేదు, విన నేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను. గనుక ఆయన ఆలకింప కున్నాడు" (యెషయా 59:1-2). మన పాపముల వలన ఈ ఎడబాటు సంభవించి నది. మనమే ఆయన నుండి తొలగి పోయాము. గాని ఆయన కాదు. మనం ఆయన నుండి తొలగిపోయాము గనుక మనము ఆయనను తడవులాడి కనుగొనాలి. We should seek after God.

అయితే విశ్వాసము ద్వారానే మనం ఆయనను వెదకాలి. "ఏలయనగా విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము, దేవుని యొద్దకు వచ్చువాడు

ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). దేవుని యందు విశ్వాస ముంచువాడు ఆయన ఫలము దయచేయు దేవుడని కూడ నమ్మాలి. యిది సజీవుడైన దేవుని యందున్న విశ్వాసాన్ని, ఆయన ఒకని స్వకీయ దేవుడని తెలియ జేయు విశ్వాసాన్ని సూచించుచున్నది. ఏలయనగా తన్ను వెదకు వారికి ఫలము దయ చేయువాడాయన.

దేవుని వెదకేటప్పుడు మనం యేసుక్రీస్తు నందు కూడ విశ్వాసముంచాలి. మనం తండ్రియైన దేవుని యొద్దకు చేరుకొనే మార్గం ఆయన ఒక్కడే. "నేనే సత్యమును, మార్గమును, జీవమును. నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడని" యేసు ప్రభువు చెప్పారు. (యోహాను 14:6). గనుక యేసుక్రీస్తు ద్వారా మనం దేవుని వెదకాలి.

విధేయత చూపు విశ్వాసము ద్వారా మనం దేవుని వెదకాలి. దేవుని కనుగొనా లంటే విశ్వాసము ఒక్కటే చాలదు. విధేయత కూడ కావాలి. "నేను చెప్పు మాటల ప్రకారము చేయక మీరు ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?" అని యేసు ప్రభువు ప్రశ్నించుచున్నారు. (లూకా 6:46). ఆయన తనకు విధేయులైన వారందరికీ నిత్య రక్షణకు కారకుడాయెనని హెబ్రీ 5:10 లో వ్రాయబడియున్నది. క్రీస్తు నందున్న ఏ ఆశీర్వాదమైనా, విధేయత లేకుండ విశ్వాసి పొందలేడు.

"మీరు నన్ను ప్రేమించిన యెడల, నా ఆజ్ఞలను గైకొందురని" యేసు ప్రభువు చెప్పెను (యెూహాను 14:15). మన విశ్వాసానికున్న అసలైన పరీక్ష అదే. ఆయన తన శిష్యులకిట్లు ఆజ్ఞాపించారు. "మీరు సర్వ లోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్త బోధించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును, నమ్మని వానికి శిక్ష విధింప బడును" (మార్కు 16:15-16). పాపియైన మానవుడు యేసు ప్రభువు సువార్తను విని విశ్వసించాలి. పాపముల విషయమై మారు మనస్సు పొందాలి. యేసే దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనాలి. పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి. ఇవి ఆయన యిచ్చు ప్రాధమిక ఆజ్ఞలు. "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుము" (అపో. కా. 22:16). నీవట్లు చేయగలవా? ఆయన నీకు దూరముగా లేడు. నీవాయనను మనసార వెదకితే ఈనాడే నీవాయనను కనుగొనగలవు!!

# దేవుని మనమేల సేవింపవలెను?

## (Why do we serve the Lord?)

"సమస్త దేశములారా, యెహోవాకు ఉత్సాహ ధ్వని చేయుడి. సంతోషముతో యెహోవాను సేవించుడి"యని భక్తుడైన దావీదు కీర్తనల గ్రంథములో హెచ్చరించాడు. (కీర్త 100:1). "ఆయన మీ కొరకు ఎన్ని గొప్ప కార్యములు చేసెనో అది మీరు తలంచుకొని మీరు యెహోవా యందు భయభక్తులు కలిగి నిష్కపటులై పూర్ణ హృదయముతో ఆయనను సేవించుట అవశ్యము" అని ప్రవక్తయైన సమూయేలు హెచ్చరించాడు (1. సమూ 12:24).

దేవుని మరచిన లోకంలో నేడు మనం జీవించుచున్నాము. దేవుని గూర్చి సువార్తికులు జనులను హెచ్చరించుచు యుంటే, దేవుడున్నాడా? ఆయునను మనమెందుకు సేవించాలి? ఆయనను సేవిస్తే నాకేమి లభిస్తాది? అనే ప్రజలు నేడు పెక్కుమంది యున్నారు. "మీ రెవరిని సేవింప కోరుకొనినను, నేనును నా యింటి వారును యెహోవాను సేవించెదమని" ఇశ్రాయేలీయుల నాయకుడగు యెహోషువా చెప్పాడు (యెహోషువ 24:15).

మనం దేవుని ఎందుకు సేవించాలో తెలిసికొనుట మంచిది.

దేవుడు స్వార్థపరుడై నందున ఆయన మన ఆరాధనను కోరుట లేదు. మనం ఆయనను సేవించుట వలన ఆయన ఘనత మహిమలు పెరిగిపోవు. మనం ఆయనను సేవింపక పోతే ఆయన మహిమ ఏమాత్రము తగ్గిపోదు. ఈ లోకము పుట్టక ముందు నుండీ ఆయన మహిమాన్వితుడై యున్నాడు. "ప్రభువా తర తరముల నుండి మాకు నివాస స్థలము నీవే. పర్వతములు పుట్టక మునుపు భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" అని అందుకే మోషే ప్రార్థించాడు (కీర్త 90:1-2). మానవులు దైవారాధన చేయకపోతే ఆయన మహిమ ఏమియు తరిగిపోదు. ఆయన ఇశ్రాయేలీయులతో ఇట్లన్నారు: "ఇశ్రేయేలూ, ఆలకింపుము, నేను దేవుడను, నీ దేవుడను, నేను నీ మీద సాక్ష్యము పలికెదను. నీ బలుల విషయమై నేను నిన్ను గద్దించుట లేదు. నీ దహన బలులు నిత్యము నా యెదుట కనబడుచున్నవి. నీ యింట నుండి కోడెనైనను నీ మందలో నుండి పొట్టేళ్ళనైనను నేను తీసికొనను. అడవి మృగములన్నియు, వేయి కొండల మీది పశువులన్నియు నావే గదా. కొండలలోని పక్షులన్నిటిని నేనెరుగుదును. పొలములలోని పశ్వాదులు నా వశమై

యున్నవి. లోకమును దాని పరిపూర్ణతయు నావే. నేను ఆకలిగొనినను నీతో చెప్పను. వృషభముల మాంసమును నేను తిందునా? పొట్టేళ్ళ రక్తము త్రాగుదునా? దేవునికి స్తుతి యాగము చేయుము. మహోన్నతునికి నీ మ్రొక్కుబడులు చెల్లించుము. ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొర పెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమ పరచెదవు" (కీర్తన 50:8-15). దేవుడు మహిమాన్వితుడు. సమీపంపరాని తేజస్సు గలవాడు. మన ఆరాధన వలన ఆయన ఘనతలో యేమీ మార్పుండదు. సరిగదా ఆయన పరిశుద్ధుడు గనుక ఘనుడు. మనం పాపులము గనుక ఘన హీనులం. అందు వలన ఆయనను సేవింప బాధ్యులం.

దేవుడు ఆత్మయైయున్నాడు గనుక మనం ఆయనను సేవించాలి. ఆయన సర్వాంతర్యామి, పరిశుద్ధుడు, కరుణా మయుడు, యదార్థవంతుడు. ఆయన ప్రేమమూర్తి. అందువలన ఆయన ఆరాధనీయుడు. పూజార్హుడు. ఆయనే కీర్తనీయుడైన యెహోవా (కీర్త 18:3). "నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు. నేను తప్ప ఏ దేవుడును లేడు... నేను వెలుగును (యెషయా 45: 5-7). మరల "నేను, నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేడు. ప్రకటించిన వాడను నేనే. రక్షించిన వాడను నేనే"యని ఆయన సెలవిచ్చి యున్నారు. ఆయన ఒక్కడే నిజ దేవుడు గనుక ఆరాధనీయుడు. "పరిశుద్ధదూతల సభలో ఆయన మిక్కిలి భీకరుడు. తన చుట్టునున్న వారందరి కంటే భయంకరుడు" (కీర్తన 89:7). దేవుని యొక్క ఇట్టి తత్వాన్ని బట్టి మనం ఆయనను సేవించాలి.

దేవుడు మన సృష్టికర్త. గనుక మనం ఆయనను కొనియాడాలి. "సమస్త దేశములారా, యెహోవాకు ఉత్సాహ ధ్వని చేయుడి. సంతోషముతో యెహోవాను సేవించుడి. ఉత్సాహ గానము చేయుచు ఆయన సన్నిధికి రండి. యెహోవాయే దేవుడని తెలిసికొనుడి. ఆయనే మనలను పుట్టించెను. మనము ఆయన వారము. మనము ఆయన ప్రజలము, ఆయన మేపెడు గొర్రెలము. కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి. ఆయనను స్తుతించుడి. ఆయన నామమును ఘనపరుచుడి. యెహోవా దయాళుడు, ఆయన కృప నిత్యముండును. ఆయన సత్యము తరతరములుండును" (కీర్తన 100:1-5).

దేవుడు ప్రేమాస్వరూపి. అందువలన మానవుడు తన అంతరంగమున నున్న సమస్తముతో దేవుని స్తుతించాలి. ఆయన మన దోషములను క్షమించువాడు. మన సంకటములను కుదుర్చు వాడు. సమాధిలో నుండి మన ప్రాణమును విమోచించువాడు. కరుణా కటాక్షములను మనకు ప్రసాదించు వాడు. మేలుతో మన హృదయాన్ని తృప్తి పరచువాడు. యెహోవా దయాదాక్షిణ్యపరుడు,

కృపా సమృద్ధి గలవాడు, దీర్ఘశాంతుడు. అందు వలన యెహోవా సైన్యములారా, ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా, మీరందరు ఆయనను సన్నుతించుడి (కీర్తన 103: 1-22).

దేవుడు మనలను సృజించినప్పుడు ఆయన ఆత్మీయ స్వరూపాన్నిచ్చి చేసారు. ఆయనకు భౌతిక రూపురేఖలు లేవు. "కావున మీరు ఎవనితో దేవుని పోల్చుదురు? ఏ రూపమును ఆయనకు సాటి చేయగలరు?" అని ప్రవక్తయైన యెషయా ప్రశ్నించాడు (యెషయా 40:18). అందుకే "ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడగు సృష్టికర్తయైన యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు... భూమిని కలుగజేసిన వాడను నేనే. దాని మీదనున్న నరులను నేనే సృజించితిని. నా చేతులు ఆకాశములను విశాల పరచెను. వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞ యిచ్చితిని" (యెషయా 45:11-12). మనం ఆయనచే సృజింపబడిన వారము. దేవుడు మన సృష్టికర్త గనుక ఆయనను మనం సేవించాలి.

తరువాత, మానవుని పాపపు స్థితిని గమనించి తన పాప విమోచన కర్తయగు దేవుని సేవించాలి. మంచి చెడుగుల విచక్షణ జ్ఞానం గల వారందరూ పాపులే. అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. (రోమా 3:23). సరిగదా "మనము పాపములేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్ణీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయువార మగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు" (1 యోహాను 1:8-10).

మానవులు జన్మతః పాపులు కాదు. మంచి చెడుల విచక్షణ జ్ఞానం కలిగిన మానవుడు మంచి నెరిగియు చెడు నెంచుకొనుట వలన పాపియగును. పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 8:34). దేవుని ఆజ్ఞను అతిక్రమించుట పాపము. మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయని వానికి పాపము కలుగును. సకల దుర్ణీతియు పాపము. మరియు విశ్వాసమూలము కానిదేదో అది పాపము.

అందువలన "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించు కొందురో అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?"యని అపో.పౌలు ప్రశ్నించుచున్నాడు (రోమా 6:16). అతడు మరల ఇట్లనుచున్నాడు.

"మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింప బడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడిన వారై పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము" (రోమా 6:17-18). పరిశుద్ధుడైన దేవుడు మాత్రమే మనలను పాపము నుండి విమోచించగలడు. ఆయన మాత్రమే రక్షించగలడు. గనుక ప్రతి మానవుడు నిజ దేవుని రక్షకుడైన క్రీస్తు ద్వారా సేవించాలి.

మానవులు నిత్యజీవ నిరీక్షణ కొరకు దేవుని సేవించాలి. చావు అనిన భయపడు వాడు మానవుడు, అతడు నిత్యము జీవించాలనే కోరిక గలవాడు. యేసు క్రీస్తు ఆ నిత్య జీవాన్ని మనకు ప్రసాదించగలడు. "పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము'' (రోమా6:23). మానవులను మరణ భయము నుండి విడిపించి నిత్య జీవ నిరీక్షణ నిచ్చుటకే యేసు ప్రభువు ఈ లోకానికి వచ్చారు. ఆయన చనిపోయి, సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేపబడి యున్నాడు. ''ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడి యున్నాడు. మనుషుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానము కలిగెను'' (1 కొరింధీ 15:20-21).

మృత్యుంజయుడై తిరిగి లేచిన యేసు క్రీస్తు మాటలను మనము వినిన యెడల ఆయన నిత్య జీవాన్ని మనకిచ్చును. "నా మాట విని నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచు వాడు నిత్య జీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నాడని మీతోనిశ్చయముగా చెప్పుచున్నా నని" యేసుప్రభువు చెప్పారు. (యోహాను 5:24). "నన్ను నిరాకరించి నా మాటలు అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చునని" కూడ ఆయన చెప్పారు (యోహాను 12:48).

ఆయన యేమి చెప్పారు? ''నేను ఆయననని (అనగా దేవుని కుమారుడనని) మీరు విశ్వసింపని యెడల మీ పాపములో నే మరణింతురని" చెప్పారు (యోహాను 8:24). "మీరు మారు మనస్సు నొందని యెడల మీరందరు అలాగే నశింతురని" ఆయన చెప్పారు (లూకా 13:5). మరియు సువార్తను "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని" ఆయన చెప్పారు (మార్కు 16:16). గనుక మిత్రుడా యేసు ప్రభువు నందు విశ్వాసముంచు, పాపముల విషయమై మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందు (అపో.కా. 2:38). రక్షింపబడి ప్రభువైన నీ దేవుని సేవించుట కారంభించు.

# క్రీస్తులో అభ్యంతర పడుట

- *David Pharr*

యేసు ప్రభువు వంటి వ్యక్తుల వల్ల అభ్యంతర పడ్డావా? ఆయన వలన అభ్యంతర పడి ఆయనను తెలిసికొనుట అసాధ్యమని పించవచ్చు. అయినప్పటికి ప్రాచీన యూదులు ఆయనను అభ్యంతరకరమైన వానిగా కనుగొన్నారు - అంత మాత్రమే కాదు ఆయనను శిలువవేసారు. ఆయన అభ్యంతర కరమైన ఊాయిగా ఉంటారని యెషయా ప్రవచించాడు. గాని యేసు ప్రభువు చెబు తున్నారు, "నా విషయమై అభ్యంతర పడని వాడు ధన్యుడు", అని (మత్తయి 11:6)

మనుష్యులను అభ్యంతర పరచిన యేసు ప్రభువులోని ఒక విషయమేమంటే- భూ సంబంధమైన వాటికంటే ఆత్మీయమైన వాటిపై ఆయన ఎక్కువ ఒత్తిడి ఇచ్చారు. భూమి మీద ధనము కూర్చుకొనుటకంటే పరలోకమందు ధనము కూర్చుకొనుడని ఆయన అర్థించారు. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" అని ఆయన అడిగారు (మత్తయి 16:24).

భౌతికమైన నష్టం సంభవిస్తుందనే భయంతో అనేక మంది అభ్యంతర పడ్డారు. లోకము, ఆత్మీయు సౌభాగ్యం కంటే అశాస్వతమైన సౌభాగ్యానికి ఉన్నతస్థానం ఇచ్చింది. ధనికుడైన యౌవన అధికారి వలె చాల మంది తమ ధనమును విడిచిపెట్టు కొనుట కంటే ముందు తమ రక్షకుని నుండి తిరిగి పోతున్నారు (మార్కు 10:21).

మన ప్రభువు ప్రజలను అభ్యంతర పరచిన మరొక మార్గమేదనగా-పేరున్న మతాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆయన వారి సాంప్రదాయాలను ఖండించారు. "వేషధారులారా- ఈ ప్రజలు తన పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశ ములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు అని యెషయా మిమ్మును గూర్చి ప్రవచించిన మాట సరియే" (మత్తయి 15:7-9) అని వారిపైన మోపారు.

ఒక బోధకుడు "క్రీస్తును మాత్రము ప్రకటించి ఇతరుల మతముల జోలికి పోకుండ విడిచి పెట్టేయాలి'' అని సామాన్యంగా భావింపబడేది. గాని యేసు ప్రభువు ఇతరుల మతాలను అలా విడిచి


పెట్టేయలేదు. ఆయన వారి తప్పుడు సిద్ధాంతాలను కొట్టివేసి వారి సాంప్రదాయాలను ఖండించారు. ప్రత్యేకించి ఆయన వారి ''మతాధికారులను'' తిరస్కరించారు. మతముపై ఆయన మాటలకు వారు అభ్యంతర పడ్డారు. అదే మాటలు ఈ దినం కూడా అనేక మందిని అభ్యంతర పరుస్తున్నవి.

బోధకునికి అభ్యంతరకరంగా ఉన్న మరొక మార్గమేమంటే – తక్కువ, సామాన్యమైన వారిని పురికొల్పడం, ఆయన జీవితంలో ఆడంబరము లేకపోవడమనేది స్పష్టం. ఆయన యూదులకు ఆటంకముగా గ్రీకులకు వెఱ్ఱితనముగా ఉన్నారు. ''దేవుని జ్ఞానానుసారముగా లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగ కుండినందున, సువార్త ప్రకటనయను వెఱ్ఱితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను" (1 కొరింధి 1:21). మనుష్యుల యొక్క అట్టి జ్ఞానము స్వయం పొగడ్త దీనుడు, సాత్వికుడునైన యేసు ప్రభువును అంగీకరించుటకు కష్టముగా పరిగణించారు.

గనుక అన్నిటికంటే శిలువ చాలా అభ్యంతరకరమైనదిగా ఉంది. గలతి 5:11లో పౌలు "శిలువ విషయమైన అభ్యంతరము"ను గురించి మాట్లాడుతున్నారు. కల్వరి సంఘటన జీవితం యొక్క గర్వం వద్ద కొడుతుంది. విషయం లేదా ఆయన మరణించ వలసి ఉంటే అది అవమానకరమైన క్రూరమైన శిలువ మరణం అనేది మనుష్యులు మింగుట కష్టం. శిలువను గూర్చి పాడవచ్చు గాని చాల తక్కువ మంది మాత్రమే దాని అర్థమునకు లోబడుతున్నారు. "నేను క్రీస్తుతో కూడా శిలువ వేయబడి ఉన్నాను" అని చెప్పుటకు వారి జీవితాలు పూర్తిగా అప్పగించుకొని జీవించుటకు ఎక్కువమంది సిద్ధముగా లేరు.

శతాబ్దాలుగా మానవ స్వభావం మారింది. యేసు ప్రభువు యొక్క జీవితము, బోధలు ప్రతి తరం వారిని అభ్యంతర పరిచాయి. ఇప్పటికి కూడా ఆయన లౌకికమైన వాటికంటే ఆత్మీయమైన వాటికి ఇచ్చిన ఒత్తిడి వింటున్నపుడు లేదా ఆయన పేరున్న మతాల అభిప్రాయులను వ్యతిరేకించినపుడు, లేదా దీనులు, సౌమ్యులు అయిన వారిని హెచ్చిస్తున్నపుడు తిరుగబడిన సమూహాలే ఉన్నవి గాని "నా విషయమై అభ్యంతర పడని వాడు ధన్యుడు" అనిన ఆయన వాగ్దానమును జ్ఞాపకముంచుకో.

*– దేవిడ్ ఫార్*



# ఆయన జీవించును
## HE LIVES!

*- Jimmy Jividen*

శిలువ వేయబడిన మూడు దినముల తరువాత మరెన్నటికిని మరణించకుండ యేసు ప్రభువు తిరిగి లేచారు. పునరుద్ధానములో మరణమును, సాతానును జయించి మానవుని మరణ భయము నుండి విడిపించారు. ఆయన పునరుత్థాన విజయమును ఉత్తేజితులైన రచయితలు ఈ విధంగా వర్ణించారు:

ఆయన చెరను చెరగా పట్టుకొని పోయెను... (ఎఫెసీ 4:8)

మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు ఆయన వద్ద ఉన్నవి (ప్రకటన 1:18).


ఆయన దేవుని కుమారుడని ప్రభావముతో ప్రకటించబడెను. (రోమా 1:7)

మరణము ఇక మీదట మనలను దాస్యములో ఉంచలేదు. యేసు ప్రభువు మరణ అగాధము యొక్క చీకటిని ఆయన అధ్భుతమైన పునుత్థానము ద్వారా చెల్లా చెదరు చేసారు. సాతానును జయించుట ద్వారా ఆయన ఇప్పుడు రాజులకు రాజుగా ప్రభులకు ప్రభుగా పాలిస్తున్నారు. ఆయన లేచి యున్నారు.

దేవుడు తన కుమారుని పంపెను. వారు ఆయనను యేసు అన్నారు. ప్రేమించుటకు, స్వస్థపరచుటకు, క్షమించుటకు ఆయన వచ్చారు. నా క్షమాపణ కొనుటకు ఆయన జీవించి మరణించారు. నా రక్షకుడు జీవించెనని ఋజువు చేయుటకు ఒక ఖాళీ సమాధి అక్కడ ఉంది. ఆయన జీవించారు గనుక నేను రేపటిని ఎదుర్కొన గలను, ఆయన జీవించారు గనుక భయములన్నీ పోయినవి, ఎందుకంటే ఆయన భవిష్యత్తును పట్టుకొన్నారని నాకు తెలుసు, జీవితము జీవించదగినది ఎందుకంటే ఆయన జీవించుచున్నారు.

జ్ఞాపకంలో; ఎక్కవ ఆయన మన పాపములను భరించి మనం జీవించు లాగున ఆయన ప్రాణాన్నిచ్చారో ఆ శిలువపై మరణించే యేసు ప్రభువును రక్షకునిగా చూస్తాము. కాని వాస్తవానికి, ఆయన దేవుని సింహాసనముపై ప్రభువుగా జీవించుచున్న యేసు, మన ఘన విజయము, విజయవంతుడైన రాజులకు రాజు! మనము జీవించుచున్న ప్రభుని సేవిస్తాము.

*- జిమ్మీ జివిడెన్*



# దేవునితో మన సంబంధం

- Kenneth Bray

దేవుని గురించి ఒకనికి తప్పు అభిప్రాయం కలిగి జీవించడం చాలా దుఃఖ కరం. ఇది అవిశ్వాసానికి, శత్రుత్వానికి, విరుద్ధ భావానికి దారి తీస్తుంది. మరొక ప్రక్క దేవునిని గురించి సరియైన అవగాహన కలిగి ఉండడం వలన ఒకడు గొప్ప దీవెనలను అనుభవించగలడు. ఇది ఆయనతో ఆయన ప్రపంచంలో ఒక సంతోషకరమైన ఐక్యమవంతమైన సంబంధానికి దారి తీస్తుంది. గనుక దేవునితో సరియైన సంబంధం కలిగి ఉండులాగున దేవునిని గురించిన మూడు ముఖ్య విషయాలను మనం అర్థం చేసుకోవడం చాల ప్రాముఖ్య మైన విషయం.

## దేవుని ఉనికి విశ్వాసాన్ని కలిగిస్తుంది

ఒకడు దేవునిని గురించి మొదటిగా తెలిసికొన వలసిన విషయం ఏమంటే ఆయన ఉన్నాడు అని. ఆయన ఉనికిని గురించి అవసరమైన సమాచారము మనకిచ్చుటకు దేవుడు సుందరమైన క్రమమైన ప్రపంచాన్ని సృజించారు. అది దాని స్వంత ఉనికిలో ఆయన నిజత్వమును ప్రచుర పరచుచున్నది. (కీర్తనలు 19:1). ఇంకా ఏమిటంటే సామాన్య జ్ఞానం కలిగిన ఎవరైనప్పటికి ఆయన ఉన్నారు అని నిర్ణయానికి రాగలిగేలా ఆయన మాటయిన బైబిలునందు దేవుడు స్పష్టంగా వర్ణింపబడ్డాడు.

దేవుని ఉనికిని గురించిన ఇట్టి నమ్మకము, అంగీకారము, ధైర్యముతో కూడిన నిశ్చయమే విశ్వాసము అనబడుతుంది. దేవుని నిజత్వములో ఇట్టి నమ్మకము లేకుండా ఆయనను సంతోష పెట్టలేము (హెబ్రీ 11:6). అందువలన మన విశ్వాసము స్థిరపరచ బడాలి, బలపరచబడాలి, ఉపయోగించ బడాలి మరియు తృప్తి పరచబడాలి. ఈ విశ్వాసముపైన అన్ని సద్గుణాలు ఆధారపడి ఉన్నవి (2 పేతురు 1:5-7). దేవుని అధికారము విధేయతను కలిగిస్తుంది.

ఒకడు దేవుని ఉనికిని గురించి నేర్చుకొంటున్నపుడు వెంటనే అతడు దేవుని శక్తి లేదా అధికారము వల్ల ముగ్ధుడవుతాడు. దేవుడు విశ్వము యొక్క సృష్టికర్త, మానవ విషయాలను క్రమపరచువాడు జీవించిన వారందరికి తీర్పు తీర్చు న్యాయాధిపతి (అపొ. కా. 17:22-31).

ఎవరైన యదార్థంగా, నమ్మకంగా ఆలోచించిన వ్యక్తి దేవుని గొప్పతనమును

గ్రహించినట్లయితే అపుడు అతని ప్రతిచర్య ఏమంటే ఆయన చిత్తమునకు అధికారమునకు లోబడి విధేయత చూపడం. ఎందుకంటే మన స్వంత మంచి కొరకు దేవుడు రెండు విషయాల తో కూడిన జీవన ప్రణాళికను బహిర్గతం చేసారు. మొదటిది, ఆయనతో సరియైన సంబంధం పొందుటకు మనము ఏమి చేయాలి అనేది. రెండవది అట్టి ఐక్యపరమైన సంబంధమును కొనసాగించుటకు మనము ఏమి చేయాలి.

ఇది అంతాకూడా బయలు పరచబడిన ఆయన చిత్తమునకు మనము చూపు విధేయతతో మిళితమైంది.

ఈ రక్షణను గురించి యేసు ప్రభువు చెప్పారు. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోక మందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయు వాడే ప్రవేశించును" (మత్తయి 17:21)

## దేవుని స్వభావము ప్రేమను పుట్టించును

దేవుని స్వభావాన్ని గూర్చి చాల కుదింపబడిన వర్ణన ఈ ప్రియమైన వచనంలో కనబడుతుంది. "దేవుడు ప్రేమయైయున్నాడు" (1యోహాను 4:8). దేవుని మరొకవైపు కాఠిన్యము కలదనేది దుష్టులను శిక్షించుననేది నిజము (రోము 11:22). అయినప్పటికి ఆయన స్వభావము స్పష్టముగా చూపు ప్రేమ, కనికరము, దయ మనం మనసునందుంచుకొనవలెను.

దేవుడు మొదట మనలను ప్రేమించినందువల్ల ఆయనను మనము బదులుగా తప్పని సరిగా ప్రేమించాలి (1 యోహాను 4:19).

రోజంతా ఆయనను గురించి తలస్తూ మన పథకాలలోకి ఆయనను తీసుకుంటూ, ఆయనను సంతోషంతో సేవిస్తూ మన కష్టాలలో మనలను ఓదార్చు ముంగింపు:

విశ్వాసము, విధేయత, ప్రేమ కలగలపి క్రైస్తవ జీవితపు పునాది. ఎపుడయితే ఈ మూడు లక్షణాలు ఉంటాయో దాని ఫలితం ఒక బలమైన ఆత్మీయ జీవితం. ఈ లక్షణాలన్నీ మనం దేవునిని సరియైన రీతిలో అర్థం చేసికోవడం వలన పుడతాయి. ఇట్టి అవగాహన తనను తాను బయలు పరచుకొనిన ఆయన సృష్టి ద్వారా, ఆయన వాక్యము ద్వారా మనము పొందుతాము.

- కెన్నెత్ బ్రే



# దైవకటాక్షము సంగతి ఏమిటి?

- J.A. Thoronton

ఒక నియమం ప్రకారము మన అందరము కూడా వివిధ రకాలుగా దైవానుగ్రహం వల్ల కలిగిన పనులు కనిపెట్టుటం కష్టం. నా జీవిత ఆరంబంలో ఈ క్రింది విషయాలను గురించి ఆలోచించాను.

1920 ఆగష్టు 12వ తేదీన నేను మిసిసిపిలోని వాల్‌నట్‌లో విద్యుచ్ఛక్తి గాని, నీటి సదుపాయం గాని లేని ఇంటిలో, కనీసం ఒక డజను కారులు కూడా లేని పట్టణంలో జన్మించాను. నేను పరిపూర్ణం కాకుండానే 2నెలలు ముందు జన్మించినందువల్ల కేవలం 2 పౌండ్ల బరువే ఉన్నాను. వైద్యుడు నా వైపు ఒక చూపు చూసి "జీవించడానికి చాల చిన్నగా ఉన్నాడు" అని చెప్పి నా తండ్రి మా అమ్మను కనిపెట్టుకొని ఉండుట కోసం పెట్టుకొనిన నల్లజాతి స్త్రీకి నన్ను ఇచ్చారు.

ఆయన గనుక నేను బ్రతుకుటకు సాయపడితే నా నుండి ఒక బోధకుని తయారు చేయుటకు తన శక్తినంతటిని ఉపయోగిస్తానని దేవుని దగ్గర ప్రమాణం చేసానని నా తల్లి చెప్పింది. అది ఆగష్టు నెల అయినప్పటికి తల్లికి సహాయకురాలుగా ఉన్న ఆమె మంట చేసేది ఆమె వేడికి దగ్గరగా రాత్రంతా పగలంతా నన్ను ఉంచేది అది నా వేడి పెట్టె అని తలస్తాను – నేను ప్రమాదం నుండి బయట పడేంత వరకు ఆమె నా పట్ల కొన్ని దినాలు జాగ్రత్త కొనసాగించింది. నా ప్రాణాన్ని కాపాడడానికి ఇది ఖచ్చితంగా దైవానుగ్రహ సాధనమే. నాలాంటి వారికి ఏమి చేయాలో తెలిసిన ఒక ఆమెను నా తండ్రి కనుగొనినందుకు నేను కృతజ్ఞుడను.

అంత చిన్న 'ప్రాణి' అట్టి అనాగరిక పరిస్థితులలో బ్రతకడం ఎంత వరకు సాధ్యం? గత 80 సం॥లుగా నా తల్లి చేసిన ప్రమాణం గుర్తెరిగి జీవించాను. 22,000 కంటే ఎక్కువ సార్లు నేను బోధించాను. దేవుని కటాక్షము నాతో ఉంది. ఆయన నా పట్ల చాల మంచిగా ఉన్నారు. నా 80వ సం॥లో నేను 167 సార్లు బోధించాను. దేవుడు నన్ను బలముతోను, పని చేయుటకు అవకాశాలతోను ఆశీర్వదించినందుకు నేను దేవునికి చాల కృతజ్ఞుడను. సంవత్సరాలన్నిటిలో సవాళ్ళన్నిటిలో ఆయన నాతో కూడా ఉన్నారు.

క్రైస్తవులుగా దేవుడు మనతో ఉన్నాడు అని ఏవిధంగా ధృఢం చేసికోగలం? మనం తెలిసికోగలం ఎందుకనగా అదే ఆయన పదేపదే తన మాటలలో చెబుతున్నారు! తన ప్రజలను విడువనని యేసు ప్రభువు వాగ్ధానం చేసారు: "నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను"

(మత్తయి 28:20) "క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతి వాడును దేవునిని అంగీకరింపనివాడు". (2 యోహాను 9). దేవుని వాగ్ధాన మేమంటే "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అని ఆయనే చెప్పెను గనుక. ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగల వారమై యున్నాము" (హెబ్రీ 13:6). "ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" (రోమా 8:31).

దైవానుగ్రహము యొక్క ప్రత్యేకమైన పనిని ప్రతీసారి మనం గుర్తించలేము. గాని ఎస్తేరుతో మొర్దుకై చెప్పిన ఈ మాటలు మనం తప్పనిసరిగా గుర్తించుకోవాలి. "నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు విచ్చతివేమో" (ఎస్తేరు 4:14). ఆయనను ప్రేమించి విధేయత చూపే వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగునట్లు దేవుడు వారితో ఉంటానని ఖచ్చితంగా వాగ్ధానం చేసారు (రోమా 8:28). ఆయన ఉద్దేశాలుగా మలచబడిన సాధనాలు సామాన్య మాధ్యమాలే – ప్రజలు, సంఘటనలు, ప్రభుత్వాలు, జీవితంతో సంబంధం కలిగి ఉన్న భాగాలన్నీ – ఇదే దేవుని కటాక్షము. నేను ఆధారపడి ఉన్నట్టే నీవు కూడా దైవానుగ్రహముపై నీవును ఆధారపడాలని నా ఆశ.

*– జె.ఎ. తోరన్‌టన్*

**" ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. నీతి మంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింప వచ్చును. అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము." (రోమా 5:6-9).**

# నిజమైన వైజ్ఞానిక శాస్త్రమా?

Betty Burton Choate

## అది తెలిసిన ఒక మార్గమును వెంబడించును

ప్రతీ సంఘటన ఏదో ఒక కారణం వల్ల సంభవిస్తుందని ఉన్నది. ప్రతిది ఏదో ఒక విధంగా ఉనికిలోకి తేబడిందని వైజ్ఞానిక శాస్త్రము యొక్క సిద్ధాంతము. థెర్మోడైనమిక్ యొక్క రెండవ సిద్ధాంతము – ఇపుడు ఉనికిలో ఉన్నవన్ని ఒకపుడు ప్రారంభం కలిగినవేనని స్పష్టం చేస్తుంది. భౌతిక వస్తువుల అధ్యయనం ఏమి చెబుతుందంటే రూపకర్త లేకుండా ఏ రూపము లేదు అని. ఈ మానవ శరీరంలోని ప్రతి క్లిష్టమైన కణము చాలా తెలివితో కూడినవి.

'తెలివి' ని 'శక్తి'ని శాస్త్రవేత్తలు దేవుడు అని గుర్తించినా లేకున్నాగాని ఏదో ఒకటి లేదా ఎవరో ఒకరు ఏవో విధానం ద్వారా ఉన్న వాటిన్నటి వెనుక కారణమై యున్నారు. అని ఎక్కువమంది అంగీకరిస్తారు.

బైబిలులోని నమోదులను (రికార్డులను) నమ్మేవారు ఆ సృష్టికర్తను 'దేవుడు' అంటారు. ఆదికాండంలో చెప్పబడిన సృష్టిని గురించిన ఆయన వర్ణనను అంగీకరిస్తారు. కలుగును గాక అని పలికినపుడు అన్ని పరిపక్వ స్థితిలో కలిగాయి.


1. అభివృద్ధి చెంది భూమిని నిండించగల పెద్దవారయిన మనుష్యులు.
2. పరిపక్వమయిన మొక్కలు, జంతు ప్రపంచం, "తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గలవి" కలిగాయి.
3. 'వెలుగు' మొదటి దినము నుండి భూమిని చేరుతుంది. నాల్గవ దినము నుండి సూర్య, చంద్ర, నక్షత్రములనుండి వచ్చే వెలుగు జీవమును పుట్టించే దాని వెచ్చదనముతో భూమిని నింపింది. అంటే విశ్వమంతా కూడా పరిపక్వ స్థితిలో సృజింపబడింది. (తాము సంవత్సరాలుగా అంతరిక్షంలో).

ఆరవ దినము పనిముగింపుతో సృష్టిలోని అసంఖ్యాక భాగాలన్నీ ఒకరికొకరు సహకరించుకుంటూ ఒకరిపై ఒకరు ఆధారపడుతు పరిపక్వ స్థితిలో అక్కడ ఉన్నారు. గాలి నీరు లేకుండా జీవం ఉండలేదు. వెలుతురు పరాగ సంపర్కం లేకుండ మొక్కలు పెరగవు వృక్షజీవం లేకుండా జంతు, మానవ జీవాలు లేవు. 6 రోజులు సృష్టికొరకు వ్యవధి చాల సరియైనది. క్రమముగా సృజించుటకు సరిపడిన వ్యవధి. ప్రాముఖ్యమైనవి ఇంకా సృజింపబడనందు వల్ల సృజింపబడినదేది కూడా ఇబ్బంది పడేటంత ఎక్కువ వ్యవధి కాదు.

భూమి, అంతరిక్షం, మన సూర్యుడు, నక్షత్రాలు, విశ్వమంతటిని గూర్చి కూడా విజ్ఞానశాస్త్రం మనకు అనేక విషయాలు తెలియజేసింది. సామాన్యమైనదే అయినా గాని కనుచూపు పరిశీలనే భూమియే విశ్వమంతటికి కేంద్రము అనే అభిప్రాయానికి మనలను నడుపుతుంది. – బెట్టీ ఛోట్

# ఏదో క్రొత్త!

Stan Mitzel



"కృత్తిక నక్షత్రములను నీవు బంధింప గలవా? మృగశీర్షకు కట్లను విప్పగలవా? వాటి వాటి కాలములలో నక్షత్రరాసులను వచ్చునట్లు చేయగలవా? ఆకాశ మండలవు కట్టడాలను నీవెరుగుదువా? దానికి భూమి మీద గల ప్రభుత్వమును నీవు స్థాపింప గలవా?" (యోబు 38:31-33).

ఇటీవల "అమెరికా అంతరిక్ష సంఘం" కొన్ని ఆందోళనకరమైన పరిశోధనలు కనుగొన్నారు. (టైమ్ మ్యాగజైన్ జనవరి 22, 2001, పేజీ 51).

మొదటిది: ఒక జత గ్రహాలు ప్రక్కనున్న సౌర కుటుంబంలోని సూర్యుని చుట్టూ ఖచ్చితమైన నియమం ప్రకారం తిరుగుతున్నవి. కేలిఫోర్నియా విశ్వ విద్యాలయంకి చెందిన జెఫెరీమార్సి, బర్కిలి అను వారు "ఎవరు అట్టి ఏర్పాటును ఎపుడు చూడలేదు" అంటున్నారు.

రెండవ పరిశోధన సౌర కుటుంబం లోని ఒక గ్రహము. సెర్‌పెన్స్ అనునది జెపిటర్ కంటే 17 రెట్లు పెద్దది! ఇంత పెద్ద గ్రహము గ్రహసంచార మార్గంలో ఎలా

మిగిలి ఉందో ఖగోళ శాస్త్రజ్ఞులకు తెలియదు. ఒక శాస్త్రజ్ఞుని వ్యాఖ్యానము "ఇంత పెద్ద గ్రహము చూడడం కొంత భయానకము" అని.


భయాన్ని కలిగించేది ఏమిటంటే ఖగోళ శాస్త్రజ్ఞులు గ్రహాలను గురించి ఎలా తెలిసి కొంటున్నారు? ఇతర సౌర కుటుంబాలు మన వాటిలాగే ఉంటవి అని వారు అనుకొని ఉండవచ్చు. వారు ఎంతో కాలం అనుకొంటు ఉండలేరు. "కనుగొనిన ప్రతి క్రొత్తది ముందు దానికంటే వింతగ ఉంటుంది". ప్రిన్స్టన్ స్కాట్ ట్రిమైన్ అంటున్నారు కనీసం ఒక జోస్యం అయినా సరియైనదిగా జరగలేదు"అని. ఆయన వివరిస్తున్నారు నీ విశ్లేషణ పద్ధతులు పతనం అవ్వడం ప్రారంభిస్తే, అపుడు నీవు ఏదో ఆశ్చర్యకరమైన విషయం కనుగొంటా వన్నమాట.

వంద సంవత్సరాలుగా చారిత్రకంగా దైవమునకు కేటాయింపబడిన స్థానమును విజ్ఞాన శాస్త్రము తీసుకుంది. విజ్ఞాన శాస్త్రం సర్వంతర్యామి అయిపోయింది. అది అని చూచేది, అన్నిట జ్ఞానం గలది, అన్ని సమస్యలు పరిష్కరిస్తుంది. విజ్ఞానశాస్త్రం చెబుతుంది పరిచయము అనేది నిష్ట యొక్క మతంగా మారింది అని. విజ్ఞాన శాస్త్రాన్ని ప్రశ్నించే వారెవరైన

శాస్త్రవేత్తలు వాస్తవానికి వారికి ఎక్కువేమి తెలియదు అని నాకనిపిస్తుంది. అది పరలోకమును గూర్చే గాని, మానవ శరీరమును గూర్చేగాని, ఆది మానవుని గురించిన వారి పరీక్షలే గాని ఏదైనా గాని శాస్త్రజ్ఞులు వారి పరిశోధనల వల్ల ఆశ్చర్య పడుతూనే ఉంటారు. శాస్త్రవేత్తలు తగ్గింపును ప్రకటించడం మంచిది. వారు ఒక పొడవైన కాగితం మార్గాన్ని అనుసరిస్తున్నారు. వారు ఎక్కడకు వెళ్ళాలో తెలియదు సృష్టికర్త యొక్క తలంపులను గ్రహించుటలో మాత్రమే ఉన్నారు. ప్రతి కొన్ని సంవత్సరాలకు ప్రతీది మరల అంచనా వేస్తున్నామంటారు.

చాల కాలం క్రితం సృష్టికర్త యోబును విశ్వం యొక్క స్వభావాన్ని గురించి వాకబు చేసాడు. వాస్తవానికి మానవులు ఆ సంభాషణ తరువాత ఏమి నేర్చుకోలేదు.

– స్టాన్ మిట్జన్



# నీ కను పాప

## "The apple of Thine Eye"

*Maxie B. Boren*


'కనుపాప' లేదా అలాంటి పదము బైబిలు సంబంధించినది లేఖనాలలో 5 పర్యాయాలు కనిపించును. (ద్వితి 32:10; కీర్త 17:8, విలాప 2:18, జకర్యా 2:8; సామెతలు 7:2) సామెతలు 7:2లో చెప్పబడిన "నా ఆజ్ఞలను నీవు మనస్సున ఉంచుకొనిన యెడల నీ కనుపాప వలె నా ఉపదేశమును కాపాడిన యెడల నీవు బ్రతుకుదువు". అను వాక్యములో తరువాత వచనం మనం తీసుకున్నాము.

సందర్భం(సామెతలు 6:20 ప్రారంభం 7 అధ్యాయం అంతా) ఒక తెలివైన బాధ్యత గల తండ్రి తన కుమారుని వ్యభిచారము అనే పాపము నుండి చివరకు కలుగు మరణము నుండి అతనిని దూరంగా ఉంచుటకు చేయు ప్రయత్నంలో ఇస్తున్న సలహా (7:27).

సామెతలు 7:2 నుండి మనకు మనమే ఒక సహేతుకమైన అన్వయింపు మనకే చేసుకుంటే బాగుంటుందని నేననుకుంటు న్నాను. దేవుడే మనతో మాట్లాడుతున్నట్టు తలంచుదాం. మన పరలోకపు తండ్రి మనం నరకంలోకి పోవులాగున వ్యభిచారం చేయకూడదని (శారీరకంగా, ఆత్మీయంగా) మనము చావక బ్రతుకునట్లు ఆయన ఆజ్ఞలను అనుసరించులాగున గద్దించారు. ఆయన ఆజ్ఞలను గొప్ప గౌరవంతో మన కనుపాపవలె అనుసరించాలని ఆయన ఆ విధంగా మనలను బ్రతిమలాడుతున్నాను.

ఎవరైతే నమ్మకంగా అన్ని విషయాలలో తండ్రికి విధేయులవుటకు ప్రయత్నిస్తారో, ఎప్పుడూ ఆయన వాక్యమును "కనుపాప"వలె చూసుకుంటారో వారే ఈ రోజుల్లో దేవుని తెలివైన బిడ్డ. మనము కూడా కీర్తనా కారుడుతో "నేను నీ వాక్యము ననుసరించు నట్లు, దుష్టమార్గములన్నిటిలో నుండి నా పాదములు తొలగించుకొనుచున్నాను... నీ వాక్యములు నా జిహ్వాకు ఎంతో మధురములు, అవి నా నోటికి తేనె కంటే తీపిగానున్నవి... నీ వాక్యము నా పాదములకు దీపము త్రోవకు వెలుగై యున్నది." (కీర్త 119:101, 103,105).

– మేక్సీ బోరెన్



# దేవుని వాక్యము

**దేవుని వాక్యము సంక్షిప్తంగా:**

ఈ పుస్తకము
దేవుని మనసును
మానవుని స్థితిని
రక్షణ మార్గాన్నీ
పాపుల అంతాన్నీ
మరియు విశ్వాసుల ఆనందాన్ని
బహిర్గతం చేస్తుంది.

దాని సిద్ధాంతాలు పవిత్రమైనవి
దాని నియమాలు పవిత్రమైనవి
దాని చరిత్రలు నిజమైనవి
దాని నిర్ణయాలు మార్పు లేనివి

జ్ఞానం కలిగి ఉండుటకు దానిని చదువు,
క్షేమంగా ఉండుటకు దానిని నమ్ము
మరియు పవిత్రంగా ఉండుటకు దానిని అనుసరించు

అది
నిన్ను నడుపుటకు వెలుగు కలిగి ఉంది
నిన్ను పోషించుటకు ఆహారం కలిగి ఉంది
నిన్ను ఉత్సాహ పరచుటకు ఆదరణ కలిగి ఉంది.


అది
ప్రయాణికుని పటము,
యాత్రికుని దండము,
నావికుని దిక్సూచి,
సైనికుని ఖడ్గము,
మరియు క్రైస్తవుని శీలము
ఇక్కడ
పరదైసు తిరిగి తేబడింది
పరలోకం తెరువబడింది
నరక ద్వారాలు బంధింపబడ్డాయి
అది తప్పనిసరిగా
జ్ఞాపకాన్ని నింపాలి
హృదయాన్ని ఏలాలి
పాదములను నడపాలి
దానిని
నెమ్మదిగా తరుచుగా,
ప్రార్థనా పూర్వకంగా చదువు
అది
ధన గని మహిమ పరదైసు
ఉత్సాహ నది
అది
నీ జీవితంలో ఈయబడింది
న్యాయ విమర్శలో విప్పబడుతుంది
నిత్యము జ్ఞాపక ముంచుకోబడుతుంది
అది
అత్యున్నత బాధ్యతను కోరుతుంది
గొప్ప కష్టానికి బహుమతినిస్తుంది
దాని పరిశుద్ధ అంశాలు తిరస్కరించిన
వారందరిని ఖండిస్తుంది

# జీవించుటకవసరమైన సిద్ధాంతం

- David Deffenbaugh

## సత్యము యొక్క సహచరి

మీరు "సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32,33) అని యేసు ప్రభువు పదేపదే సత్యమును గురించి చెప్పిన వాక్యము దాని ప్రాముఖ్యతను కోల్పోకూడదు.



దేవుడు తన శిష్యులను "సత్యమందు ప్రతిష్ట చేయాలి అని, నీ వాక్యమే సత్యము" అని ఇంకా యేసు ప్రభువు (యోహాను 17:17) తన శిష్యుల కోసం ప్రార్థన చేసారు. "మనుష్యులందరు రక్షింపబడి సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము కలిగి ఉండాల"ని తనంతట తానే (1 తిమోతి 2:4) వివరించిన దేవుడు చెబుతుంటే సత్యము ఎంత ప్రాముఖ్యమైందో తెలిసికొనుటకు అది సరిపోదా? సత్యము యొక్క స్థాయి ప్రాధాన్యతను వర్ణనతో తెలియజేయులాగున మాటల కొరకు చేసిన వెతుకులాట వ్యర్థమైపోయింది.

బైబిలు చెబుతుంది సత్యమంత ప్రాముఖ్యమైందే సత్యమునకు ఒక సహచరి ఉంది అని, "దయను సత్యమును ఎన్నడును నిన్ను విడిచి పోనియ్యకుము, వాటిని కంఠభూషణముగా ధరించుకొనుము. నీ హృదయమను పలక మీద వాటిని వ్రాసి కొనుము. అప్పుడు దేవుని దృష్టియందును మానవుల దృష్టియందును నీవు దయనొంది మంచి వాడవనిపించుకొందువు'' (సామెతలు3:3,4).

దయ ఎల్లప్పుడు సత్యమును వెంబడించాలి. ఈ మాట దాని వేరు వేరు పనులలో తన నిబంధన ప్రజలైన ఇశ్రాయేలు యెడల దేవుని సంబంధమును తెలియజేయుటకు ఉపయోగించిన అదే మాట ఇది. ఆ విధంగా ఇది తరచు ''కృప కనికరములు''గా అనువదించబడింది. (నిర్గమ 20:6;34:6, కీర్తనలు 136).


పాత నిబంధన గ్రంథంలోని ఈ వ్యాఖ్య ఆధారంగా క్రొత్తనిబంధనలోని హెచ్చరికను

జ్ఞాపకం చేసికొంటున్నాము. “ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తు వలె ఉండుటకు మనమన్నీ విషయములలో ఎదగుదము” (ఎఫెసి 4:15).

ఆయన కృప కనికరముల వలన దేవుని గొప్పవరమైన ఆయన వాక్యము యొక్క సత్యము మనకు అందించబడినపుడు అదే దేవుడు దానికి నిరంతర సహచరిగా ఉండుటకు తలంచడం ఎంత సిగ్గుకరమైన విషాదం.

“దయ” రాజీని కోరదు, అది స్థిరత్వాన్ని విడిచిపెట్టదు, ఒప్పుదల లేని సహనమును కోరదు, ఇవన్నీ కూడా సత్యముతో కలిసి పనిచేయలేనివి. దయకు పరిగణ అవసరం లేదు, స్వచ్ఛత అక్కరలేదు. క్లుప్తంగా చెప్పాలంటే ‘యేసును కలిగి ఉండడమే’ దయ, అదే ప్రసిద్ధమయిన “బంగారు నియమము” (మత్తయి 17:21). సహచరి లేని సత్యము దేవుని చిత్తమును వక్రీకరించడం. సహచరి లేని సత్యము సమర్థించదగినది కాదు. సత్యము ఎంత తీవ్రంగా అన్వేషింపబడి, అర్థం చేసికోబడి, సమర్థించబడి, హెచ్చింప బడిందో అదే విధంగా దయతో దాని సహచర్యము ఉండాలి.

– డేవిడ్ డెఫెన్‌బాగ్



## Children of the king

Though a child of royal birth
Here I have no throne,
As a pilgrim on the earth
I must travel on.
When I lay these garments down
And cross o'er the sea
God will have a robe and crown
Waiting there for me.

I've no scepter here to bear
As nobility,
Just a coat of dust to wear
Till from earth I'm free.
At the end of death and sin
I will live again
With the blest in Heaven in
God's eternal reign.

Here I've not that title grand
Men of earth bestow
But unto my Father's land
With Him I will go.
There the royal blood will bring
Sanctified acclaim
Where the children of the King
Wear the royal name.


O what rapture that will be
When I see His face
In eternal jubilee
In that Holy place.
Songs of praise my soul will sing
Of His majesty
With the children of the King
For eternity.

*- Harry Presley*

# క్రీస్తు సువార్త

## (The Gospel of Christ)

*-Hans J. Dederscheck*




దేవుని యొక్క మంచి వార్త సువార్త. క్రీస్తు ప్రభువు మన పాపముల కొరకు చనిపోయి, పాతిపెట్టబడి, ఆయన మూడవ దినాన తిరిగి లేచారనేది (1 కొరింధి 15: 3,4) మూల సందేశం.

పాపులను స్వతంత్రులనుగా చేయుటకు, లోకమును ఆయనతో సమాధాన పరచుటకు నమ్మకస్థులైన విశ్వాసులను నిత్యజీవమందుంచుటకు దేవుని వాక్యము, రక్షణ సువార్త దేవుని శక్తిని, క్రీస్తు ప్రభువు యొక్క సత్యమును కలిగి ఉన్నవి. పౌలుకు అది చాల ప్రాముఖ్యమైన సందేశము. ఆతని రచనలన్నిటిలో ఆతడు సువార్తను గూర్చే మాట్లాడాడు. మానవులందరికి ఒక సంతోషకరమైన, ఆనందకరమైన నీతివంతమైన పరలోక తండ్రి నుండి వచ్చిన సందేశము సువార్త. పాపులు నీటి ద్వారా ఆత్మ ద్వార క్రొత్తగా జన్మించినపుడు

(యోహాను 3:5) సువార్త వారికి క్రొత్త జీవితం ఇస్తుంది.

రోమా 1:16లో "శక్తి"ని గూర్చి చెప్పబడింది. ఒక వ్యక్తి యొక్క జీవితమును మార్చుటకు దేవుని వాక్యము సువార్త శక్తి వంతమైంది. అది నీ రక్షణను, భద్రతను తెచ్చి జీవిత మార్గమును చూపిస్తుంది. దేవుడు మనతో ఉండగా మనకు విరోధి ఎవడు! ప్రజలను సువార్త నిత్య జీవములోనికి నడిపిస్తుంది. దేవుడు మానవుని హృదయాన్ని (మనస్తత్వం, లోకం పట్ల అభిప్రాయం, జీవన విధానం) మార్చి క్రొత్త జీవితాన్ని ఇస్తారు. శక్తి అంతా కూడా ఆయనలో ఉన్నది. క్రీస్తు దేవుని యొక్క శక్తియు దేవుని యొక్క జ్ఞానము నైయున్నారు (1కొరింధి 1:24).

క్రీస్తు ప్రభువు మహిమ గల సువార్త యొక్క ప్రకాశము నిరాశ గల జీవితంలో, కష్టకాలంలో, శ్రమలలో బలమును, సంతోషములను ఇస్తూ ప్రకాశించును. క్రీస్తు ప్రభువు యొక్క సువార్త అంత శక్తివంతమైనది. (2 కొరింధి 4:3,4). "సత్య సంబంధియైన ప్రతివాడును నా మాట వినును" (యోహాను 18:37). క్రీస్తు వాక్యము మానవుని పాపము నుండి భయము నుండి స్వతంత్రులనుగా చేయును. (యోహాను 8:32)

యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షా విధియులేదు - శరీరమునను సరింపక ఆత్మననుసరించి నడుచుకొను వారికి" (రోమా 8:1-3).

క్రీస్తు ప్రభువు బోధలు నిస్పృహ గల జీవితాలకు క్రొత్త జీవితం ఇస్తాయి. దేవుడు కృపలో ధనవంతుడు. సువార్త ద్వారా మనము ఈ కృపను ఎరుగగలము (ఎఫెసి 2:4-6). క్రీస్తు దేవుని కృపయు నీతియునై యున్నాడు. దేవుని కుమారునియందు విశ్వాసము మన జీవితమును మారుస్తుంది. (2 పేతరు 1:3-11). ఇంత గొప్ప రక్షణను మానవులు నిర్లక్ష్యం చేయకూడదు. (హెబ్రీ 2:1-10) "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను నెరవేరుస్తారు" (యోహాను 14:15) అని యేసు ప్రభువు చెప్పారు. విశ్వాసము, మారు మనస్సు, బాప్తిస్మము అనునవి క్రీస్తునందలి నూతన జీవితము యొక్క ఆరంభము. (హెబ్రీ 11:1,6; రోమా 6; అపొ॥ కా॥ 2:38; 8:37) క్రీస్తు సువార్త రక్షణ వరకు దేవుని శక్తి; అది దేవుని సత్యము, పాపి దేవునితో సమాధాన పడుటకు క్రీస్తు మార్గము, అది నీతి ఎందుకనగా సువార్త మానవులందరిని క్రీస్తువైపుకు నడుపుతుంది. విధేయతకు దాని బహుమానము నిత్య జీవము.


- హేన్స్ జె డెడర్స్కెక్



# ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయుట

## (Calling On the Name of the Lord)

Basil Overton



"ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయుట" అను బైబిలు మాటల యొక్క అర్థము అనేకులకు తెలియదు. క్రీస్తు సంఘస్థులు ఈ మాటల యొక్క భావాన్ని యితరులకు తెలియజేయునట్లు వీటిని గ్రహించాలి. సువార్త ప్రకటింపబడాలని మనం చెబితే చాలదు. మనమే యితరులకు బోధించుట ద్వారా సువార్త చాటించాలి.

లేఖనములలో ఇట్లున్నది: "యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి, తనకు ప్రార్థనచేయు వారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు. ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:12,13). రక్షింపబడాలంటే ప్రజలు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయాలనుటలో సందేహము లేదు. ప్రశ్నయేమంటే, ఒకడు ప్రభువు నామమును బట్టి ఎట్లు ప్రార్థన చేయును? రోమా 10వ

అధ్యాయములో అపో.పౌలు ఈ దిగువ ప్రశ్నలను తరువాత వచనములో అడిగాడు: "వారు విశ్వసంపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?". ఈ ప్రశ్నల జవాబు విదితమే. ఒకడు సువార్తను మొదటి విని విశ్వసింపని యెడల ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయలేడు.

16వ వచనములో "అయినను అందరు సువార్తకు లోబడలేదు. ప్రభువా, మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? అని యెషయా చెప్పుచున్నాడు గదా?" అని యున్నది. ప్రభువా నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడునని పౌలు చెప్పాడు. అట్లయినను అందరు సువార్తకు లోబడలేదని తరువాత అతడు చెప్పాడు. ఇంకోమాటలో వారందరు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయలేదన్నమాట. గనుక ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయడం, సువార్తకు లోబడడం రెండూ ఒకటే.

ప్రభువా, ప్రభువా అని పిలిచినంత మాత్రాన ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయడం కాదని మనకు తెలును. ఏలయనగా, "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" అని యేసుచెప్పెను (మత్త 7:21). దేవుని చిత్తమును జరిగించుటను గూర్చి యేసు పలుమారులు చెప్పెను. తన చిత్తమును గాక దేవుని చిత్తమును జరిగించుటకు ఆయన పరలోకమునుండి దిగివచ్చెను (యోహాను 6:38). అందువలన అందరు దేవుని చిత్తము జరిగించుటకు ఆయన చేయగలిగినదంతా చేయుట యుక్తమే. దేవుని చిత్తమును జరిగించాలంటే, ప్రభువా, ప్రభువా అని చెబితే మాత్రమే చాలదని ఆయన విపులీకరించెను.

## ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయుట - బాప్తిస్మము

ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయుట, తండ్రియొక్క చిత్తము జరిగించుట ఒక్కటే. "అయినను వారందరు సువార్తకు లోబడలేదని" పౌలు చెప్పాడు. ప్రభువా మేము ప్రకటించిన సువార్తను ఎవడునమ్మెను? అని యెషయా చెప్పినప్పుడు వారందరు సువార్తకు లోబడరని అతడు చెప్పాడు. ఇక్కడ విశ్వసించుట, లోబడుట యను పదములు వాడబడెను. యివి బైబిలులో తరుచు వాడబడిన మాటలు. రోమాలో యున్న ఈ సహోదరులు వారికి అప్పగింపబడిన ఉపదేశ క్రమమునకు లోబడి పాపమునుండి విమోచింపబడిరి (రోమా 6:17,18). వారు క్రీస్తు యేసు యొక్క మరణములోనికి

బాప్తిస్మము పొందిరి (రోమా 6:3,4). అందువలన రక్షింపబడు నిమిత్తము ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయుటలో వారు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. “నీవు లేచి ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని” పౌలుకు కూడ చెప్పబడెను (అపో.కా. 22:16).


“అప్పుడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయు వారందరును రక్షణ పొందుదురు” అని క్రైస్తవ యుగమును గూర్చి యోవేలు పలికిన మాటలను పేతురు వక్కాణించాడు (అపో.కా. 2:21). “పేతురు- మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి”యని వారికి చెప్పాడు. రక్షింపబడాలంటే ప్రతివాడు యేసుక్రీస్తు నామమునకు, లేక ఆయన అధికారమునకు విన్నవించుకోవాలి.

అపో.కా. 2:38లో పేతురు యిచ్చిన జవాబును తిరస్కరించువాడు ప్రభువు నామమున ప్రార్థన చేయలేడు, ఏలయనగా అతడు ప్రభువు నామమును తిరస్కరించు చున్నాడు. క్రైస్తవుడు కానివాడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయాలంటే, అతడు ప్రభువు మీద, ఆయన అధికారము మీద ఆధారపడాలి. ఆయన చిత్తమునకు లోబడుచు తన పాపముల నుండి వైదొలగాలి, యేసు ప్రభువని ఒప్పుకోవాలి, ప్రభువు రక్తము దరికి చేరునట్లు బాప్తిస్మము పొందాలి (రోమా 6:3,4).

క్రైస్తవులు కూడ ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయాలి. సంఘములో నున్నవారు “ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థించువారని” పౌలు చెప్పాడు (1 కొరింథీ 1:2). అంటే క్రైస్తవులు క్రీస్తు నామముపై, ఆయన అధికారముపై ఆధారపడి యుండాలని యర్థము. కొలస్సయలోని క్రైస్తవులు మాటచేతగాని, క్రియచేతగాని యేమిచేసినను సమస్తమును క్రీస్తు పేరట చేయాలని పౌలు వారికి చెప్పాడు (కొలస్స 3:17). క్రైస్తవులవలె మనమేమి చేసినను సర్వాధికారియైన క్రీస్తు మాట చొప్పున చేయాలి. లేనియెడల అది క్రీస్తు పేరట చేయబడినది కాదు.

క్రైస్తవులు క్రీస్తువైపు చూచుచు, నడిపింపుకొరకు సంపూర్తిగ ఆయనపై ఆధారపడాలి. వారు ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి (2 కొరింథీ 10:5). తద్వారా వారు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయు వారవుదురు.

– బేసిల్ ఓవర్టన్



# సమతుల్య ఆహారము
## (A Balanced Diet)

మానవుడు భౌతికముగను ఆత్మీయముగాను జీవించాలంటే ఆహారము, నీరు చాలా అవుసరము. ఆత్మీయ ఆహారము భౌతిక సంబధమైనది కాదు. యేసు



జీవాహారముగను, జీవజలముగను గుర్తించబడెను (యోహాను 6:35; 4:14). ఆయన ద్వారా రక్షింపబడుటకు మరియు పోషింపబడుటకు పరలోక నిరీక్షణను కలిగి యుండుట ద్వారా మనము జీవనాధారము కల్గియుందుము.

ఆత్మీయముగా దేవుని వాక్యము ద్వారా పోషింపబడవలసిన అవసరత యున్నది. క్రీస్తు ఈ విధముగా చెప్పెను: "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతీ మాటవలనను జీవించును" (మత్త 4:14). ఆయన కొండమీద ప్రసంగములో ఈ విధముగా చెప్పెను: "నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు. వారు తృప్తిపరచబడుదురు" (మత్తయి 5:6).

దేవుని వాక్య పఠనములో మరియు ప్రసంగములు వినుటలో మనకు సమతుల్య ఆహారము కావాలి. సత్యము యొక్క ఏదో ఒక భాగముపై ఆధారపడి కొంతకాలమున్న ఎడల, ఆ సమయములో ఇతర సత్యములను విడిచి పెట్టుటవలన మన ఆలోచన వక్రమార్గములో ఉండును. అది మనలను ఎదగనీయక మరుగుజ్జువానిగా చేసి, దేవునియొక్క చిత్తమును గూర్చిన ఉద్దేశములో ఒకే వైపున ఉండుటకు కారణమగును. మన ఆహారములో సమతుల్యత లేక పోయినట్లయిన అది మూఢభక్తికి, ప్రమాదమునకు, ఉదాసీనతకు మరియు ఇంకను అనేక ఆత్మీయ రోగములకు కారణమగును.

## బలమునిచ్చు ఆత్మీయాహారం

భౌతికముగా ఆరోగ్యముగా, బలముగా జీవించుటకు మనకు సమతుల ఆహారము ప్రతిరోజు అవసరము అని మనకు తెలియును. మనకు ఇష్టమైన ఆహార పదార్థములను మాత్రమే తినుట మంచిదికాదు. చిన్నపిల్లలకు, యౌవనస్థులకు వారి జీవితములో కొంతకాలము వరకు మాత్రమే పాలకు సంబంధించిన ఆహారము అవసరము కాని ఆరోగ్యముగా పెరుగుటకు బలవర్ధకమైన ఆహారము మరియు మాంసాహారము కూడా అవసరము. అదే సూత్రము ఆత్మీయ ఎదుగుదలకు కూడా వర్తించును. అందుచే పేతురు ఈ విధముగా చెప్పెను: "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను ఆపేక్షించుడి" (1 పేతురు 2:2). హెబ్రీ గ్రంథకర్త మనము వాక్యమనే బలమైన ఆహారముతో బలవంతులు కావలెనని చెప్పుచున్నాడు. ఎదుగుదల లేకుండా ఆత్మీయముగా చనిపోవువారి నుద్దేశించి ఈ విధముగా చెప్పుచున్నాడు. "కాలమును బట్టి చూచితే మీకు బోధకులుగా ఉండవలసిన వారైయుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరలా బోధింప వలసివచ్చెను. మీరు పాలు త్రాగవలసిన వారేగాని బలమైన ఆహారము తినగలవారు కారు. మరియు పాలుత్రాగు ప్రతీవాడును శిశువువేగనుక నీతివాక్య విషయములో అనుభవము లేనివాడై యున్నాడు. వయస్సు వచ్చినవారు అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కల్గియున్నారు. కనుక బలమైన ఆహారము వారికే తగును (హెబ్రీ 5:12-14).

మనము తేలికపాటి ఆహారముతో పాటు ఎక్కువ తీపి పదార్థములు తినుటవల్ల అనేక సమస్యలు కల్గును. కాని కాయగూరలు, తగినంత మాంసాహారము, విటమినులు కలిగి ఇంట్లో సరిగావండిన ఆహారము అన్నివిధముల శ్రేయస్కరము.

## బలమైన జీవిత పునాది

ఆత్మీయముగా కూడా మనము సువార్తను విని అర్థము చేసికొని యుండవచ్చు, దానిని నమ్మవచ్చు, రక్షింపబడుటకు దానిని అంగీకరించవచ్చు కాని అంతకంటే పరిపక్వత చెందక పోయినట్లయిన మనము చిక్కులలో పడుదుము. క్రైస్తవ జీవితమును మంచి బలమైన పునాదిపై కట్టవలెను. దేవుని వాక్యము, సంఘ ఆరాధనను గూర్చిన జ్ఞానమును కలిగియుండుటయే కాక

విశ్వాసమును గూర్చి, ప్రార్థన ఏలాగు పనిచేయునో మరియు క్రైస్తవ జీవితమునకు అన్వయింపబడు అనేక విషయములను గూర్చిన అవగాహన కల్గియుండవలెను.

పేతురు ఈ విధముగా చెప్పుచున్నాడు: "కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిర పరచబడి యున్నను వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను" (2 పేతురు 1:2). మరియు ఆయన ఈలాగు చెప్పుచున్నాడు : "ప్రియులారా ఈ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను. పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను ప్రభువైన రక్షకుడు అపోస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి నిర్మలమైన మీ మనస్సును రేపుచున్నాను" (2 పేతురు 3:1,2).

నోవహు జలప్రళయము, బానిసత్వము నుండి ఇశ్రాయేలీయులు విడిపింపబడిన విధానము, సోదొమ గొమొర్రాల నాశనము మరియు ఇతర పాత నిబంధన కథలను గూర్చి ఎన్నిసార్లు చదివియున్నారు? యేసుక్రీస్తు జీవితము మరియు మరణ, సమాధి, పునరుత్థానములను గూర్చి తెలియజేయుటకు నలుగురు రచయితలను ప్రభువు ఎన్నుకొన్నారు. వారిలో పౌలు, పేతురు మరియు యోహాను అనేక గొప్ప సత్యములను గూర్చి అనేక పర్యాయములు వ్రాసియున్నారు. ఇట్లు తిరిగి చెప్పుటవలన మనము దేవుని గూర్చిన సత్యములను జ్ఞాపకముంచుకొనుటకు మరియు బలపడుటకు సహాయము చేయును.

## బైబిలు పఠనం అవుసరం

మన స్వంత బైబిలు పఠనము ద్వారాను లేక ప్రసంగముల ద్వారాను దేవుని రాజ్యాధికారమును గూర్చి మరియు పరలోక సౌందర్యమును గూర్చి, నరకయాతనను గూర్చి మరియు దేవుని అంగీకరించుటకు తోడ్పడు అనేక సత్యములను గూర్చి మరియు క్రైస్తవ జీవితములో మరింత ఎదుగుటకు తోడ్పడు పాఠములను వినవలసిన అవసరత యున్నది. అంతేకాక దేవుని సువార్తను, లేఖనానుసారమైన బాప్తీస్మమును గూర్చి, ఒకే సంఘమును గూర్చి, ఆరాధనలో దేవుడు కోరిన సంగీత విధానము మరియు అనేక మౌళిక సూత్రాలను గూర్చి చదువ వలసి యున్నది మరియు వినవలసి యున్నది.

మనము మాత్రమేకాక వేరువేరు ఆత్మీయస్థాయిలో ఉన్నవారికి, వేరేవేరే ఆత్మీయ అవసరతలున్న వారికి కూడా దేవుని వాక్యము బోధింపబడవలెనను విషయములను మనము మరచి పోకూడదు.

మన సమావేశములలో చిన్నపిల్లలుంటారు, యౌవనస్థులు మరియు క్రొత్తగా క్రైస్తవులైనవారు ఉంటారు. చూడడాన్కి వచ్చిన వారుంటారు. మరియు దేవుని వాక్యమును విస్తృతమైన పరిధిలో వినుటకు వచ్చు వృద్ధులు కూడా ఉంటారు. దేవుడు ఏది చేయుమని కోరుచున్నాడో ఏది చేయవద్దని కోరుచున్నాడో మొదలగు విషయములను సులభముగా మరచి పోవు స్వభావము గల మానవునికి ఈ బోధలను మరలా మరలా బోధించాలి. సరియగు విధానములో మనము పనిచేసి నట్లయితే సంఘమునకు హాజరగువారు సత్యముచే బోధింప బడుదురు మరియు సత్యమందు ఎదుగుదురు. ఇతరులకు దేవుని వాక్యమును బోధించుటకు సంసిద్ధులవుతారు. మరియు సంఘము బలముగా ఎదుగును.

ఆలాగున జరుగక పోయినచో సంఘసభ్యులు కానివారు వచ్చునపుడు ఏమియు బోధింపబడక యుందురు. చిన్న పిల్లలు దేవుని వాక్యమును ఎరుగకయే పెద్దవారగుదురు. క్రొత్తగా వచ్చినవారు తాము ఇంతకుముందు నేర్చుకొనిన సత్యములను కూడా మరచిపోవుదురు. తియ్యని మాటలవలన మరియు చక్కనైన బోధలవలన వారు బలహీనమగుదురు మరియు సంఘము బలహీనముగా యుండును.

నా సోదరులారా! బైబిలు పఠనము ద్వారా మరియు సువార్తను బోధించుట ద్వారా తిరిగి మనము పూర్వస్థితికి తప్పనిసరిగా రావలెను. ఒకే సంఘమును గూర్చిన జ్ఞానము – దేవుని వాక్యమును గూర్చిన జ్ఞానము కలిగియుండవలెను. ఆ జ్ఞానము మన ఆత్మలను పోషించును మరియు దేవుడు మనకప్పగించిన పనిని సరిగా నిర్వర్తించునట్లు చేయును. అపోస్తలుడైన పౌలు ఈ విధముగా ప్రోత్సహించుచున్నాడు : "తుదకు మన ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి" (ఎఫెసీ 6:10).



# దేవునికి విధేయత చూపుట

## (Obedience to God)

Orwell Curtis



విధేయత అనుమాట అధికారులకు లోబడి యుండటను సూచించుచున్నది. క్రైస్తవ్యములో యేసు ప్రభువుకు సర్వాధికారమున్నది (మత్తయి 28:18-20). క్రీస్తుకు లోబడుట అంటే ఆయన యిచ్చిన ఆజ్ఞలకు నియమములకు పూర్తిగా లోబడి యుండుటయని అర్థము. యివి క్రొత్తనిబంధనలో కన్పబడతాయి (హెబ్రీ 9:15).

విధేయతకు త్యాగం అవసరం.


దేవునికి లోబడియుండుటకు యేసుప్రభువు కొన్నాళ్ళు పరలోకం విడిచి భూమి మీదకు రావలసి వచ్చింది. పరలోక పిలుపునకు లోబడుటలో మన ప్రభువు హింసింపబడ్డారు, హేళన చేయబడ్డారు, అవమానం భరించారు. ఆయన మరణము పొందునంతగా విధేయత చూపించారు (ఫిలి 2:8). మనకు రక్షణను తెచ్చుటకు యేసు దేవునికి లోబడినందున, రక్షింపబడడానికి మనం క్రీస్తుకు సంపూర్తిగ లోబడుటకు అవుసరం. సర్వాధికారము కలిగియున్న క్రీస్తు తనకు విధేయులైన వారికి మాత్రమే నిత్యరక్షణకు కారకుడు (హెబ్రీ 5:10).

దేవునికి లోబడుటలో అపో. పౌలు కూడా త్యాగం చేసాడు. అతడు తన పూర్వమతాన్ని విడిచిపెట్టాడు. అయితే మనం చేసే త్యాగానికంటే, పొందే ఆశీర్వాదములే హెచ్చయినవి (2 తిమో 4:6-8). పౌలు యొక్క మతము దేవునికి అంగీకార యోగ్యమైనది కాదని అతడు ఎప్పుడు గ్రహించాడో, వెంటనే అతడు దాన్ని త్యజించి దేవునికి పూర్తిగా లోబడ్డాడు. మనము కూడా దేవునికి ఆమోదము కాని సంఘాల్లో, మతాలలో యుంటే వాటిని వెంటనే విసర్జించి ఆయనకు లోబడాలి (మత్త 15:9).

దేవునికి బలులు అర్పించుటకంటే విదేయత చూపుట శ్రేష్టము. రాజైనపౌలు ఈ ప్రాముఖ్య సూత్రాన్ని గ్రహించలేనందువలన అతడు ఇశ్రాయేలుపై తన రాజరికాన్ని కోల్పోయాడు. ప్రవక్తయైన సమూయేలు అతనికి ఇట్లు చెప్పాడు : "తాను సెలవిచ్చిన మాటను ఒకడు గైకొనుటకు వలన యెహోవా సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటె మాట వినుట శ్రేష్టము" (I సమూయేలు 15:22). విధేయతకు బదులుగా బలులు, బహుమానములు పనికి రావని సౌలు త్వరలో నేర్చుకొన్నాడు.

విధేయత ఒక విశ్వాసక్రియ (హెబ్రీ 11:8). మనం మానవుల కంటే దేవునికి విధేయత చూపాలి (అపొ.కా. 5:29). సత్యమునకు విధేయులవుటవలన మన ఆత్మలు పవిత్ర పరచబడును (1 పేతురు 1:22). విధేయతకు ప్రేమ, వినయం, అణకువ అవుసరం. దేవుని చిత్తాన్ని తెలిసికొనుటకు మనం లేఖనములను పరిశోధించి, ఆయన చిత్తానికి అందరము లోబడుదుముగాక.

– ఆర్వెల్ కర్టిస్



# ఆత్మీయంగా పెరుగుట
## (Growing Spiritually)

*- Don Williams*



ఒక శిశువు బరువులోను, పొడవులోను, జ్ఞానంలోను దినదినం పెరుగుచున్నట్లే క్రైస్తవుడు ఆత్మీయంగా పెరగాలి, బలము పొందాలి. "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆ పాలను ఆపేక్షించుడి" యని పేతురు హెచ్చరించాడు (1 పేతురు 2:2). శిశువు పెరుగుటకు ముందు పాలను, ఆ తరువాత స్వల్ప ఆహారమును ఎట్లు భుజించునో అట్లే ఆత్మీయాభివృద్ధి కొరకు క్రైస్తవులు దేవుని వాక్యమును దినదినము జీర్ణించుకోవాలి.

క్రైస్తవులు దిన దినము ఆత్మీయముగా పెరుగుటకు నిశ్చయించుకోవాలి. పౌలు ఇట్లు వ్రాసాడు : "శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును, సమాధానమునై యున్నది" (రోమా 8:6). కొందరు ప్రజలు ఎంతకాలము జీవించినను క్రీస్తులో యున్న శాంతిని కనుగొనలేరు. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా సమాధానము కలిగియుందము" (రోమా 5:1) మనకు సమృద్ధియైన జీవము నిచ్చుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను (యోహాను 10:10). ఆ జీవమును ఆయన లేఖనములలో మాత్రమే మనము కనుగొనగలము. ఆయన వాక్యాన్ని పఠించకపోతే ఆయన యిచ్చు జీవాన్ని సమాధానమును ఎట్లు కలిగియుండగలము?

క్రైస్తవులలో పెక్కుమంది స్వల్పవాక్య జ్ఞానముతో సంతృప్తి జెందుతారు. వారి జ్ఞానము సంకుచితం గనుక దినదినము బలహీనులౌతారు. ఆహారము లేకుండా ఒకడు ఎక్కువ దినాలు ఎట్లు బ్రతుకలేడో, అట్లే దేవుని బిడ్డయైనవాడు వాక్యాహారము లేకపోతే బలహీనుడవుతాడు. వాక్యాన్ని పఠించకపోయినా, ఆరాధనలకు

గైరుహాజరయినా అట్టి క్రైస్తవుడు ఆత్మీయ రుగ్మతను కలిగినవాడవుతాడు. దేవుని వాక్యము పాపము చేయకుండా మనకు సహాయ పడతాది. "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" (కీర్తన 119:11). దివారాత్రులు సంతోషముతో గడుపుటకు అది మనకు మంచి ఆలోచనల ననుగ్రహించును (కీర్త 1:1,2). మన జీవితాన్ని మంచి సంగతులతో అది నింపును. "నీతికొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు వారు తృప్తి పరచబడుదురు" (మత్తయి 5:6).



కల్తీ పదార్థములను తినుటవలన మన శరీరాలకు కలుగు హానిని మనం ఎరుగుదుము. ఏతల్లి అయినా తన బిడ్డకు కల్తీ ఆహారాన్నిస్తే ఆమె చాలా నిర్లక్ష్యం గల స్త్రీ అని పిలువబడును. అయితే మన సమయాన్నంతా టి.వి. చూడుటకు, సినిమాలకు, అశ్లీల మేగజైనులకు, పత్రికలకు మనం వెచ్చించితే శారీరకంగాను, ఆత్మీయంగాను మనం నిర్లక్ష్యం గలవారమే, ఆత్మీయంగా మనకు బలమునిచ్చు దేవుని వాక్యాన్ని మనం నెమరువేయాలి, జీర్ణించుకోవాలి. మనం దినదినం వాక్యాన్ని చదువుచు, దాన్ని బట్టి జీవించుచు మన బిడ్డలను కూడ దైవమార్గములో నడించుదుముగాక.

- డాన్ విలియమ్స్.




# సంఘము ఘనత పొందునట్లు చేయునదేది?

## (What makes the Church great?)

*- Alan Highers*

1. ఒక సంఘము ఘనత పొందవలెననిన, అది దేవుని వాక్యమునకు బహు నమ్మకముగా యుండవలెను. క్రీస్తుయొక్క మరణము, సమాధి, పునరుత్థానము తరువాత మొదటి పెంతెకోస్తు దినమున యెరూషలేములో సంఘము స్థాపింపబడినపుడు, వారు అపొస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి (అ.కా. 2:42). అపొస్తలుడైన యోహాను ఈవిధముగ చెప్పుచున్నాడు: క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు (2 యోహాను :9). ఆసంఘము యెంతో పెద్దదైనప్పటికీని, లేదా యెక్కువ మంది ధనికులైనవారు ఆ సంఘ సభ్యులుగా యుండినప్పటికి, లేదా యెక్కువ దాతృత్వముతో అనేక ధర్మకార్యము చేయుచున్నప్పటికిని దేవుని వాక్యము యెడల పూర్తియైన, స్పష్టమైన నమ్మకత్వమును కలిగియుండనిచో ఆ సంఘము ఘనత కెక్కదు.

2. సంఘము ఘనపరచ బడవలెననిన అది విశ్వాసమును ప్రదర్శించుట మాత్రమేగాక ఫలించేదిగా కూడ యుండవలెను. సత్యము యెడల




నమ్మకత్వమును కలిగి యుండుటకు ఆసక్తి కలిగి యుండవలెను. ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియలయందు ఆసక్తిగల ప్రజలనుగా తన కోసరము పవిత్రపరచకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను (తీతు 2:14). అపొస్తలుడైన పౌలు గలతీయులోని సంఘమును ఈ విధముగా హెచ్చరించుచున్నాడు : మనము మేలు చేయుట యందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము (గలతీ 6:9). రాజైన సొలోమోను ఈ విధంగా చెప్పుచున్నాడు : చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనినైనను నీశక్తి లోపము లేకుండా చేయుము (ప్రసంగి 9:10). మనము సత్యమును ఉపదేశించుట, బోధించుట మాత్రమే గాక యదార్థమైన జీవితమును జీవించువారమై యుండవలెను. యోహాను గాయునకు ఈ విధముగా వ్రాయుచున్నాడు: నా పిల్లలు సత్యముననుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు (3 యోహాను :4). తీతుకు పౌలు యిట్లు వ్రాయుచున్నాడు: అధిపతులకును, అధికారులకును లోబడివిధేయులుగా యుండవలెననియు, ప్రతి సత్కార్యము చేయుటకు సిద్ధపడి యుండవలెననియు, మనుష్యులందరి యెడల సంపూర్ణమైన సాత్వీకము కనుబరచుచు, ఎవనిని దూషింపక జగడమాడని వారును, శాంతులునై యుండవలెననియు వారికి జ్ఞాపకము చేయుము (తీతు 3:1).

3. ఒక సంఘము ఘనతకెక్కవలెననిన అది సత్యము విషయములో నమ్మకత్వమును కలిగి యుండుట మాత్రమే గాక దాతృత్వమును కలిగి యిచ్చుటలో కూడ ఆసక్తిగలదై యుండవలెను. మాసిదోనియ సంఘములను గూర్చి పౌలు యిట్లు చెప్పుచున్నాడు: మొదట ప్రభువునకును, దేవుని చిత్తమువలన మాకును తమ్మును తామే అప్పగించుకొనిరి (2 కొరింధి 8:5). కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును; సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయునని పౌలు చెప్పుచున్నాడు. మనము యిచ్చిన దానిని బట్టియే పొందుదుము. కొద్దిగా యిచ్చిన కొంచెముగా పొందుదుము, అధికముగ యిచ్చిన అధికముగ పొందుదుము. ఈ స్వల్ప విషయమును నేర్చుకొనుట కష్టతరము. ఇచ్చుటనుగూర్చి మన ప్రభువైన యేసు యిట్లు చెప్పుచున్నారు : ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును, అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను (లూకా 6:38).

4. సంఘముయొక్క గొప్పతనము ఆ సంఘ సభ్యుల మనస్సులను బట్టికూడ యుండును. ఫిలిప్పయిలోని సంఘ సభ్యుల యెడల పౌలునకు ప్రత్యేకమైన అనురాగము

గలదు. అందునుగూర్చి "మీ అందరి నిమిత్తము నేను చేయు ప్రతి ప్రార్థనలో యెల్లప్పుడును సంతోషముతో ప్రార్థన చేయుచు, నేను మిమ్ములను జ్ఞాపకము చేసి కొనునప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" అని ఫిలిప్పి 1:6లో చెప్పుచున్నాడు. కొన్ని సంఘములు ఆత్మీయతను, ఏకత్వమును కలిగి యుండుటకు అభ్యాసము చేయుటద్వారా ఒక ప్రత్యేకతను సంతరించుకొనును. వేరే రాష్ట్రములో నివసించుచున్న ఒక వ్యక్తి, తాను ఒక సంఘమునకు వెళ్ళినప్పుడు అచ్చటి వారియొక్క ఆత్మీయత, వారి ఆనందమును గూర్చి చెప్పుచూ, మరెన్నో సంఘములను తాను దర్శించినప్పటికిని అట్టి ఆత్మీయతను మరెక్కడ చూడలేదని చెప్పెను. మనమందరము కూడ ఏకాత్మను కలిగి యుండుటకు అభ్యాసము చేయవలెను. విశ్వసించిన వారందరు ఏక హృదయమును, ఏకాత్మయు గలవారై యుండిరి (అ.కా. 4:32).

– ఏలన్ హైయర్.




**Carroll Sites**

Why is there such a diversity of teaching concerning baptism and the salvation of the soul? Is it necessary for the alien sinner to be baptized? When people are taught the Gospel and they accept Christ as God's Son and their redeemer, at what point are they saved? Examine each of the following statements carefully and see if you have difficulty understanding them:

1. "He that believeth and is baptized shall be promoted to a better job."
2. "He that believeth and is baptized shall be given a new automobile."
3. "He that believeth and is baptized shall be given a month's vacation."
4. "He that believeth and is baptized shall be given a free trip abroad."
5. "He that believeth and is baptized shall be paid a thousand dollars."
6. "He that believeth and is baptized shall be saved" (Mark 16:16).

If we take the first five, we can all understand that they promise a certain reward to the ones who believe and are baptized. It is easy to see that the reward cannot be claimed until both conditions - faith and baptism - have been met.

Now how about number six? Is it any different? Do you understand the statements - all of them? I thought so. Now the big question is, can you accept it? May God grant you the wisdom to obey His will!


**Carroll Sites preaches for the Lord's church in Higden, Arkansas, U.S.A.**

# ఆదిమ సంఘము యొక్క పెరుగుదల

## (Growth of the Early Church)

*- Alan E. Highers*

పెంతెకొస్తునాడు క్రీస్తు సంఘము ఆరంభమాయెను (అపొ.కా.2). క్రీస్తే పునరుత్థానుడైన ప్రభువుని పేతురు ప్రసంగించెను. "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను'' అని అతడు ఇశ్రాయేలీయులకు ప్రబోధించెను (అపొ. కా. 2:36). ఆ ప్రజలుతమ హృదయములో నొచ్చుకొని "సహోదరులారా? మేమేమి చేతుము" అని అడుగగా "పేతురు - మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:37-38). ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2:41). తరువాత ఇంచుమించు ఐదువేలమంది పురుషులు చేర్చబడిరి (అపొ.కా. 4:4). మరికొంత కాలానికి పురుషులను స్త్రీలును అనేకులు మరి యెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి (అపొ.కా. 5:14). మరియు శిష్యుల సంఖ్య విస్తరించుచుండెను (6:7). శిష్యులు చెదరిపోక ముందు యోరూషలేములో వారు యించుమించు 25 వేల మంది యుండిరి.



యెరూషలేములోని ఆదిమ సంఘము త్వరితగతిని ఎట్లు అభివృద్ధిజెందెనో మనం తెలిసికొనుట మంచిది. అపొస్తలుల కార్యములోని మొదటి కొన్ని అధ్యాయములనుండి దాని అభివృద్ధి యొక్క లక్షణములను తెలిసికొందము.

## ఆదిమ సంఘము ఎట్లు అభివృద్ధి జెందెను?

1. పట్టుదల : "వారు ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). వారు ఏకాగ్రత, పట్టుదల కలిగి యుండిరి. నేడు అనేక మంది సభ్యులు కొంతకాలము కనబడి మరికొంత కాలం మాయమైపోవుట వలన సంఘము అభివృద్ధి జెందుటలేదు. కొందరు కొంతకాలము మట్టుకు ఆసక్తి కలిగియుంటారు, అటు తరువాత ఆ యాసక్తిని కోల్పోతారు. నేడు సంఘాల్లో పట్టుదల కలిగిన వారవసరం.

2. నమ్మకత్వము : వారు అపొస్తలుల బోధయందు ఎడతెగక యుండిరి. వారు అపొస్తలుల బోధయందు నమ్మకముగా నిలిచియుండిరి. పౌలు తిమోతిని ఇట్లు హెచ్చరించాడు : "నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగి యుండుము; వీటిలో నిలకడగా యుండుము; నీవీలాగు చేసి నిన్నును, నీ బోధ వినువారిని రక్షించుకొందువు" (1 తిమో 4:16). ఆదిమ సంఘము సత్యానికి విలువ నిచ్చెను. అపొస్తలుల బోధయందు నిలకడగా యుండుట వలన వారు అభివృద్ధి జెందిరి. ఆదిమ సంఘము సత్యమును బోధించినందున వారి శిష్యుల సంఖ్య విస్తరించెను.

3. ఏకత్వము : "విశ్వసించిన వారందరు ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి" (అపొ.కా. 4:32). శిష్యులందరు ఒకే విషయముపై ఏకత్వము కలిగియుండిరి. ఒక స్థానిక సంఘం సభ్యులందరు ఏకాత్మయు, ఏక హృదయము గలవారై యుండిరని చెప్పుకొనుటకంటె గొప్ప ఘనత ఇంకేమున్నది? నేడు అనేక చోట్ల విభజనలు వితర్కములు కనబడుచున్నవి. అవి శరీర కార్యములు వలన కలుగుచున్నవి. అవి అసూయ, ద్వేషము, కోపము మొదలగునవి. వీటిని మనం విసర్జించి అందరు ఏకభావము, ఏక తాత్పర్యము కలిగియుండుటకు ప్రయత్నించాలి (1 కొరింథి 1:10).

4. దాతృత్వము : ఆదిమ శిష్యులు ఒకరియెడల ఒకరు దాతృత్వము కలిగి యుండిరి. "ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు సమిష్టిగా ఉండెను" (అపొ.కా. 4:32). తరువాత వారికి సమయము దొరికిన కొలది వారందరికీ మేలు చేయుచుండిరి (గలతీ 6:10; 2 కొరింథి 9:13).

5. క్రమశిక్షణ : అననీయ సప్పీరాలు తాము పొలమును అమ్మగా పొందిన ధనమునుగూర్చి అబద్ధములాడగా పరిశుద్ధాత్మ దేవుని ఉగ్రతవలన మరణించిరి (అపొ.కా. 5:1-10). "సంఘమంతటికిని ఈ సంగతులు వినిన వారి కందరికిని మిగుల భయము కలిగెను" (అపొ.కా. 5:11). అందువలన క్రీస్తు సంఘమంటే అందరికి భయం అని మనమనుకొన వచ్చును గాని, "పురుషులను స్త్రీలును అనేకులు మరియెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి"యని చెప్పబడినది (అపొ.కా. 5:14). దేవునియొక్క ప్రణాళిక శ్రేష్టమైనదని మనం మరతుము. క్రమశిక్షణ హెచ్చరిక ద్వారాను, అవసరమయితే సహవాస బహిష్కరణ ద్వారాను ఇప్పుడు అమలు పరచబడుచున్నది (2 థెస్స 3:6). ఆదిమ సంఘములో బోధింపబడిన రీతిగ క్రమ శిక్షణను అమలు పరచడానికి తరుచుమనం గొప్పగా సంశయిస్తాము. అయితే సంఘము అభివృద్ధి జెందాలంటే క్రమశిక్షణ అత్యవసరము.

6. దినదినము బోధ : "మరియు వారేక మనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు, ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోను, నిష్కపటముతోను ఆహారము పుచ్చుకొను చుండిరి" (అపొ.కా. 2:46). ఆదిమ శిష్యులు ప్రతిదినము దేవుని కొరకు జీవించిరి. "వారు ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించు చుండిరి" (అపొ.కా. 5:42).

7. ప్రతిష్టత : అపొస్తలులను సమాజ మందిరము యెదుటకు తీసికొని వెళ్ళిన తరువాత వారు యేసు నామమును ప్రకటించ రాదని హెచ్చరింపబడిరి. వారిని కొట్టి విడుదల చేసిరి. వారు విడుదల పొంది, "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ నుండి వెళ్లిపోయిరని" చెప్పబడినది (అపొ.కా. 5:41). వారు ఎంతవరకు ప్రతిష్టించుకొన్నారో గదా! తరువాత పేతురు ఇట్లు హెచ్చరించాడు: "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధననుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ నామమును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1 పేతురు 4:16). ఆదిమ శిష్యులు యిట్టి మనస్తత్వమును కలిగియుండిరి. గనుకనే సంఘము అభివృద్ధి జెందినది.


నీవు ఆరాధన చేయుచున్న సంఘము అభివృద్ధి జెందుచున్నదా? దేవుడు తన వాక్యములో ఒక మాదిరిని మనకిచ్చి యున్నాడు. ఆ మాదిరి ననుసరించుటకు మనం తీవ్రముగా ప్రయత్నించాలి.

– ఎలన్ హయర్స్

# రక్షింపబడుటకు సంఘ సభ్యత్వము అవుసరమా?

## (Is Church Membership Essential for Salvation?)

Perry B.Cotham



రక్షింపబడాలంటే సంఘ సభ్యుడవనక్కర్లేదు; సంఘము ఎవరిని రక్షించదు; ఒకడు ఏ సంఘ సభ్యుడు కాకుండగానే క్రైస్తవుడుగా యుండవచ్చును అనే మాటలను మనం తరుచు వినుచుంటాము. నైతికంగా సత్ప్రవర్తన కలిగియుంటే క్రైస్తవుడై యుండుటతో సమానమని అనేకులు భావింతురు. మనం లేఖనమును పరిశోధించు ఈ సంగతులు సత్యమో కాదో తెలిసికోవాలి. రక్షణను గూర్చి, సంఘ సభ్యత్వమునుగూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో గమనించుము:

### ప్రభువు ఎక్కడ రక్షించుచున్నారు?

ప్రభువు రక్షించునని బైబిలు చెప్పుచున్నది. అయితే ఎక్కడ? సంఘములోనా లేక దాని వెలుపలా? దేవుని షరతులకు లోబడని వారు ఎల్లప్పుడు బయటనే యుందురు. నోవహు కాలములో జలప్రళయము నుండి ప్రజలకు రక్షణను దేవుడు ప్రకటించారు. అయితే జల ప్రళయమునకు ముందు ఎవరైతే ఆ ఓడలో ప్రవేశిస్తారో వారికే రక్షణ అనుగ్రహింపబడినది. "ఆ ఓడలో కొందరు అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణ పొందిరి"యని పేతురు చెప్పాడు (1 పేతురు 3:20). రక్షణ ఆ ఓడలో యున్నది. ఓడకు ఇరు వెలుపలా యున్న వారందరు నశించిరి.

జల ప్రళయమునుండి రక్షణను దేవుడు ఓడలో యుంచెను గనుక నేడు రక్షణను ఆయన ఎక్కడ ఉంచారు? అనే ప్రశ్న మనకు సహజంగా వస్తాది. రక్షణ క్రీస్తులో యున్నది. అపొ.పౌలు ఇట్లనుచున్నాడు: "అందుచేత ఏర్పరచబడినవారు నిత్య మహిమలోకూడ

క్రీస్తు యేసునందలి రక్షణ పొందవలెనని నేను వారికొరకు సమస్తము ఓర్చుకొనుచున్నాను" (2 తిమో 2:10). "మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షన పొందలేము" అని పేతురు ప్రకటించాడు (అపొ.కా. 4:12). రక్షణ క్రీస్తులోనేగాని మరెక్కడను లేదు. "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" (యోహాను 14:6).

ఆత్మీయాశీర్వాదము లన్నియు క్రీస్తునందే యున్నవి (ఎఫెసీ 1:3). విమోచన క్రీస్తునందున్నది. "క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుదురు" (రోమా 3:24). క్షమాపణ క్రీస్తులో యున్నది. "ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాక్షమాపణ కలుగుచున్నది" (కొలస్స 1:14; ఎఫెసీ 1:7). క్షమాపణ క్రీస్తులో యున్నది గనుక ఒకని పాపములు క్షమించబడాలంటే అతడు క్రీస్తులో యుండాలి.

క్రీస్తులో యున్నవాడు నూతన సృష్టి. "ఎవడైనను క్రీస్తునందున్న యెడల అతడు నూతన సృష్టి" (2 కొరింథి 5:17). క్రీస్తుకు వెలుపల యెవడును నూతన సృష్టి కాలేదు. ఆత్మీయ జీవితము క్రీస్తులోయున్నది. "దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడే" (1 యోహాను 5:11, 12). ఆత్మీయ జీవము దొరుకుచోటుకు వెలుపల ఉండి ఏ మానవుడు ఆత్మీయ జీవాన్ని అనుభవించలేడు. ఒకని పాపములు క్షమింపబడినప్పుడు అతడు దేవునితో సమాధానపడును. యూదుడు అన్యజనుడు కూడ ఒకే శరీరములో సమాధాన పరచబడ్డారని పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీ 2:16). గనుక ఒకడు క్షమించబడాలంటే అతడా శరీరములో యుండాలి. ఆయన శరీరము (సంఘము)లో యుండుట అనగా క్రీస్తులో యుండటయే.

## క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుటయే

బైబిలులో కనబడు 'ఒకే శరీరమే' సంఘమై యున్నది. "మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22,23). "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు" (కొలస్స 1:18). ఆ శరీరమందు ప్రజలు

సమాధానపరచుబడుదురు (ఎఫెసీ 2:16). శరీరమే సంఘము. గనుక ప్రజలు ఆ ఒకే సంఘమందు రక్షించబడుదురు.

మరల క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడని పౌలు ప్రకటించుచున్నాడు. "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగునపురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీ 5:23). మనుష్యుడు రక్షింపబడాలంటే క్రీస్తు దేనికి రక్షకుడై యున్నాడో దానిలో అతడుండాలి. సంఘము క్రీస్తుయొక్క శరీరమైయున్నందునను, క్రీస్తు ఆ శరీరమునకు రక్షకుడై యున్నందునను, రక్షింపబడిన వాడెవడును ఆ సంఘ సభ్యుడు కాకుండలేడు.

మన ప్రభువు యొక్క సంఘము రక్షకుడు కాదు; గాని అది రక్షింపబడిన వారితో సమకూర్చబడినది. గత పాపములు నుండి రక్షింపబడిన వారందరు సంఘములో యుందురు. మరియు "రక్షణ పొందినవారిని ప్రభువు అనుదినము సంఘముతో చేర్చుచుండెను" అని బైబిలు బోధించుచున్నది (అపొ.కా. 2:47). వారు రక్షింపబడుచుండగా సంఘముతో చేర్చబడిరి, చేర్చబడుచుండగా రక్షింపబడిరి.

ఇప్పుడు ఇంకొక సంగతిని గమనించు: రక్షింపబడుట యనగా క్రీస్తులో యుండుట. ఏలయనగా రక్షణ క్రీస్తులో యున్నది. రక్షింపబడుటయనగా సంఘములో యుండుటతో సమానము. ఏలయనగా రక్షింపబడిన వారిని ప్రభువు సంఘముతో చేర్చును. గనుక క్రీస్తులోయుండుట అనగా ఆయన సంఘములో యుండుటతో సమానము. రక్షింపబడాలంటే ఒకడు క్రీస్తులో యుండట అవుసరము, ఆయన సంఘములో యుండుట అవుసరము. క్రొత్త నిబంధన సంఘమునకు వెలుపలయున్న వారెవరు రక్షింపబడినవారు కారు. ఏలయనగా రక్షింపబడినవారందరినీ ప్రభువు తన సంఘముతో చేర్చును. క్రీస్తు సంఘమునకు వెలుపల ఎవడైనను రక్షింపబడగల్గితే వాడు క్రీస్తులో లేకుండగనే రక్షింపబడును! అట్టిది అసంభవము. గనుక క్రీస్తుకు వెలుపల యున్నవారు, ఆయన శరీరమునకు వెలుపల యున్నవారు నశించిన స్థితిలో యున్నవారు. ఏలయనగా పాపములనుండి రక్షింపడుటకు ఒకడు ఏమి చేయాలో, క్రీస్తు సంఘ సభ్యులగుటకును అదే చేయాలి.

సంఘముయొక్క బైబిలు నిర్వచనమును ప్రజలు గ్రహించునప్పుడు దాని సభ్యత్వము అవుసరతను కూడ వారు గ్రహింతురు. రక్షింపబడిన వారందరు క్రీస్తు సంఘమై యున్నారు. క్రీస్తువారికి శిరస్సై యున్నాడు. వివిధ ప్రాంతములలోయున్న స్థానిక సంఘములు క్రీస్తు సంఘములై యున్నవి (రోమా 16:16). క్రీస్తు సంఘమును క్రీస్తు స్థాపించియున్నాడు

(మత్తయి 10:18). అదొక మతశాఖ కాదు. క్రొత్త నిబంధన సంఘము ఎన్నడు ఒక మతశాఖ కాదు. అయితే ప్రజలు అపార్థము చేసికొని క్రీస్తు సంఘములో గాని, మరొక సంఘములో గాని యుండి రక్షణ పొందవచ్చునుకొంటారు.

## ఏ డినామినేషన్‌లోను లేకుండా క్రైస్తవుడుగా యుండవచ్చును

క్రైస్తవ్యము డినామినేషన్లకు సంబంధించినది కాదు. క్రొత్త నిబంధనలో చెప్పబడిన క్రైస్తవుడెవడు ఏ రకమైన డినామినేషన్‌లోను ఎన్నడు లేడు. ఇప్పుడు కూడ అలాగే యుండాలి. అందరు బైబిలునే వెంబడిస్తే అలాగే ఈనాడుకూడ యుంటాది. రక్షింపబడాలంటే ఒకడు ఏ డినామినేషన్‌లోను ఉండనవుసరం లేదు. గాని క్రీస్తు సంఘములో యుండాలి. క్రొత్త నిబంధనను మాత్రమే ప్రజలు వెంబడిస్తే వారు క్రైస్తవులే అవుతారు, క్రీస్తు సంఘ సభ్యులే అవుతారు. గనుక ప్రతి వ్యక్తి సువార్తకు లోబడి, ప్రభువుచే రక్షింపబడి, ఆయనచే సంఘములో చేర్చబడాలి.

## ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందును

బాప్తిస్మముద్వారా ఒకడు క్రీస్తులోనికి తేబడునని బైబిలు వక్కాణించుచున్నది. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:27; రోమా 6:3). ఒకడు క్రీస్తులోనైనా ఉంటాడు లేదా ఆయనకు వెలుపల అయినా యుంటాడు. బాప్తిస్మము పొందనివాడు క్రీస్తుకు వెలుపల యుంటాడు గనుక క్రీస్తులోయున్న ఏ ఒక్క ఆశీర్వాదమునకు అర్హుడు కాడు. ఒకడు విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తును ఒప్పుకొని బాప్తిస్మము పొందుట ద్వారా రక్షింపబడతాడు, సంఘముతో చేర్చబడతాడు (అపొ.కా. 8:35-39; 2:38; 47; మార్కు 16:16).

## ముగింపు

రక్షింపబడుటకు ఒకడు క్రీస్తు సంఘ సభ్యుడు కావలెనా? అవును! సంఘమునకు వెలుపల రక్షింపబడితే క్రీస్తుకు వెలుపల రక్షింపబడినట్లే. అయితే క్రీస్తులోనే రక్షణ యున్నది గనుక (అపొ.కా. 4:12), ఒకడు క్రీస్తు సంఘసభ్యుడు కాకుండా రక్షింపబడనేరడు. రక్షింపబడినవారే క్రీస్తు సంఘము: క్రీస్తు సంఘమే రక్షింపబడినవారు. ఒకడు క్రీస్తు కృపద్వారా రక్షింపబడిన తరువాత అతడు విశ్వసనీయంగా క్రీస్తులోయుండి విధేయత చూపుచు అంతమువరకు జీవించితే నిత్యరక్షణలోనికి, పరలోకములోనికి ప్రవేశించును (ప్రక 2:10; 14:13; 22:14).

– పెర్రి కోతమ్.

# మారుమనస్సు - దీని ప్రాముఖ్యత

## (Repentance - It's Importance)

*- Bufford C. Holf*

ప్రతి మానవుడు మారుమనస్సు పొందుటకు ఆసక్తి చూపవలెనని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు. "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచిచూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ. కా. 17:30). ప్రతీచోట ప్రతి మానవుడు మారుమనస్సు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి మారుమనస్సు పొందవలెను. ఎందుకనగా "అందరు పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు" (రోమా 3:23). బాప్తిస్మమిచ్చు యోహాను "పరలోక రాజ్యము సమీపించి యున్నది, మారుమనస్సు పొందుడని" యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను (మత్తయి 3:2). "కాలము సంపూర్ణమై యున్నది; దేవుని రాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని" యేసుక్రీస్తు ప్రకటించెను (మార్కు 1:14-15). యేసు పంపిన 12 మంది అపొస్తలులు మనుష్యులు మారుమనస్సు పొందవలెనని ప్రకటించిరి. (మార్కు 6:12). యేసు తన అపొస్తలులకు ఇట్లు ఆజ్ఞాపించెను: "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి; క్రీస్తు శ్రమపడి మూడవదినమున మృతులలోనుండి లేచుననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సు పాపక్షమాపణయు ప్రకటించ బడుననియు వ్రాయబడియున్నది అని ఆయన వారితో చెప్పెను" (లూకా 24:46-47).

### అపొస్తలుల బోధ

పెంతెకొస్తను పండుగ దినమున పరిశుద్ధాత్మ చేత నడిపింపబడుచున్న పేతురు యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును గూర్చి బోధించుచు అనేకులను ఒప్పించుచు మీ పాపముల నిమిత్తమై యేసు సిలువ వేయబడెనని వారికి రూఢిగా చెప్పెను. "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా; మేమేమి చేతుమని అడుగగా; పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అని చెప్పెను (అపొ. కా. 2:37-38). శృంగారమను దేవాలయమువద్ద పేతురు ఇట్లనెను : "క్రీస్తు యేసును ఆయన

పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి" (అపో.కా. 3:20). ప్రతి మనుష్యుడు మారుమనస్సు పొందవలెనని పౌలు చెప్పెను. మారు మనస్సు పొందనిచో తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడని, మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడని అతడు చెప్పెను (అపో.కా. 17:30-31). "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లుగా ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడుకాదు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘ శాంతము గలవాడై యున్నాడు" (II పేతురు 3:9). మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు (లూకా 13:3). ఈ లేఖనభాగములను పరిశీలించినట్లయితే ఆయా సందర్భములలో దేవుడు మారుమనస్సునకు ఇచ్చిన ప్రాముఖ్యత గమనించగలము. ప్రతి మనుష్యుడు ప్రతిచోట మారుమనస్సు పొందవలెననియు, మారుమనస్సు పొందకుండా ఒక మనుష్యుడు పాపక్షమాపణ సంపాదించుకోలేడనియు యేసుక్రీస్తు తన అపొస్తలులకు ఆజ్ఞాపించెను. ప్రజలు విధేయత చూపడానికి ఇది కఠినమైన ఆజ్ఞయై యున్నది. మనదేశములో అనేకులు దేవుని కుమారుడైన యేసునందు విశ్వాసముంచెదరు కాని తమ పాపముల నిమిత్తము మారుమనస్సు పొందువారు కొద్దిమంది మాత్రమే. ఒక వ్యక్తి దేవుడు ఏమి ఆజ్ఞాపించుచున్నాడో తెలిసికొని దానిని గైకొనడానికి తన హృదయములో నిశ్చయించికొన్నట్లయితే మారుమనస్సు పొందుట చాలాతేలికైన విషయము. అట్టివాడు మారుమనస్సు పొందుటయే కాదు బాప్తిస్మమును మరి ఏ యితర ఆజ్ఞనైనను సుళువుగా పాటించగలడు.

## మారుమనస్సును గూర్చిన నిర్వచనములు

యేసుక్రీస్తు మరియు ఆత్మావేశపూరితులైన అపొస్తలులు మారుమనస్సు యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఎట్లు నిర్వచించిరో పరిశుద్ధ లేఖనముల నుండి చూతము. ఒక మనుష్యుడు ఏ మనుష్యుడైనను, ఎవరైననూ మారుమనస్సు తప్పక పొందవలెనని దేవుడు ఆజ్ఞాపించెను. మారుమనస్సు పొందుట మానవకోటి విధియై యున్నది. ఇది చిన్న విషయము కాదు. విచారపడుట మారుమనస్సు కాదు. ఇది సార్వజనికమై యున్నదని దైవ లేఖనములను బట్టి గ్రహించగలము. ముప్పది వెండి నాణెములకు యేసుప్రభువును అమ్మిన

తరువాత ఇస్కరియోతుయూదా దుఃఖపడెనుకాని మారుమనస్సు పొందలేదు. దుఃఖమునకు మారుమనస్సునకు సంబంధము కలదు. పెంతెకోస్తు దినమున జరిగిన కొన్ని సంఘటనలను గమనించెదము. 1) మీరు దుష్టులచేత ఆయనను సిలువ వేయించి చంపితిరని పేతురు బోధించెను. 2) మీ పాపముల నిమిత్తము ఆయన దోషి ఆయెను. 3) వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని (పొడువబడి) సహోదరులారా, రక్షణ పొందుటకు మేమేమి చేతుమని అడిగిరి. 4) పేతురు పశ్చాత్తాపము పొందుట మారుమనస్సు పొందుటయే అని మాత్రమే చెప్పలేదు. కాని అతడిట్లు చెప్పెను. "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు" (అపొ.కా. 2:38). "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును. ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగ జేయును" (II కొరింథి 7:10).

## మారుమనస్సు ఉదాహరణలు

మత్తయి సువార్త 21వ అధ్యాయము 28-29 వచనములలో యేసుక్రీస్తు మారుమనస్సును గూర్చి ఇట్లు వివరించెను: "ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటివాని యొద్దకు వచ్చి కుమారుడా, నేడు పోయి ద్రాక్షతోటలో పనిచేయుమని చెప్పగా వాడు పోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను. ఇక్కడ మనము ఆలోచించినట్లయితే పెద్ద కుమారుడు తనంతట తానే మనస్సు మార్చుకొనెను. యేసు రెండవవాని యొద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగా వాడు అయ్యా, పోదుననెను గాని పోలేదు". వానియొక్క సోమరితనము మారుమనస్సు పొందని పరిస్థితి రెండవ వానియందు చూడగలము.

"నీనెవె వారు యోనా ప్రకటన విని మారుమనస్సు పొందిరి గనుక విమర్శ సమయమును నీనెవెవారు ఈ తరమువారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేయుదురు. ఇదిగో యోనాకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు" (మత్తయి 12:41) అని యేసు చెప్పుటలోగల ఉద్దేశ మేమనగా యోనా ప్రకటన వినిన నీనెవె ప్రజలు మారుమనస్సు పొందిరి. "నీనెవెవారు తమ చెడునడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై వారికి చేయుదునని తాను మాటిచ్చిన కీడును చేయక మానెను (యోనా 3:10). దుష్ట మార్గమునుండి తిరుగుటయే నిజమైన మారుమనస్సు అని యేసు చెప్పెను. "భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను.

దుష్టులు తమ తలంపులను మానవలెను. వారు యెహోవావైపు తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును" (యెషయా 55:7).

మారుమనస్సు మనుష్యుని మనస్సును మార్చును. దైవ చిత్తానుసారమైన దుఃఖము మారుమనస్సు కలుగజేయును. అది నూతన జీవితముగా మార్చును. నీనెవె ప్రజలు తమ క్రియలను తాము పరిశీలించుకొని దేవునికి అనుకూలముగా తమ జీవితములను మార్చుకొనుట ద్వారా మంచిపనులను చేసిరి. వారి పశ్చాత్తాపమును దేవుడు మారుమనస్సు అనెను. మత్త 21:28-29లోని మొదటి కుమారుడు తన తండ్రి చిత్తమునకు అనుకూలముగా తన జీవితమును నిర్ణయమును, మనస్సును మార్చుకొనెను. ఇది నిజమైన మారుమనస్సు. చెడును విడిచి మంచిని పాటించెను. కనుక నీవు తడవు చేయుట ఎందుకు? మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తులో ప్రవేశించి రక్షింపబడుము.

- బఫోర్డ్ సి. హోల్ట్.

"దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా? నీ కాఠిన్యమును, మార్పు పొందని నీ హృదయమును అనుసరించి, ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలు పరచబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చు కొనుచున్నావు. ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును. సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ, శ్రమయు వేదనయు కలుగును. సత్ క్రియ చేయు ప్రతివానికి, మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ, మహిమయు ఘనతయు సమాధానమును కలుగును." (రోమా 2:4-11)

# The Lord is my...

Provider - I am satisfied.
Teacher - I am instructed.
Shelter - I am covered.
Rock - I am secure.
Victory - I am triumphant.
Shepherd - I am cared for.
Captain - I am protected.
Encourager - I am built up.
Salvation - I am delivered.
Healer - I am whole.
Rest - I am comforted.
Guide - I am directed.
Confidence - I am assured.
Maker - I am loved.
Father - I am accepted.
Deliverer - I am free.

- Best to You

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel.
Speaker: **Joshua Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

---

All of these Programmes are sponsored by

**Churches of Christ**

# Tomorrow



"Tomorrow," he promised his conscience,
"Tomorrow I mean to believe;
Tomorrow I'll think as I ought to,
Tomorrow my Saviour receive.
Tomorrow I'll conquer the habits
That hold one from heaven away."
But ever his conscience repeated one word,
And only one word: "Today."

Tomorrow, tomorrow, tomorrow -
Thus day after day it went on;
Tomorrow, tomorrow, tomorrow -
Till youth like a vision was gone;
Till age and his passions had written
The message of fate on his brow
And forth from the shadows came Death
With the pitiless syllable, "Now!"

"What will you do with Jesus?"
The call comes low and clear;
The Solemn words are sounding
Now in your listening ear.
Immortal life's in the question
And joy through eternity.
Then what will you do with Jesus?
What will your answer be?